www.jagritiweekly.com
సంపుటి : 75 సంచిక : 39 పుటలు : 52

# జాగృతి

కలి 5125 - శ్రీ శోభకృత్ ఆషాఢ అమావాస్య
17-23 జూలై 2023
వెల : ₹20/-



## ఉలికిపడిన ఉదారవాదం


## మండుతున్న మణిపురం

జాగృతి చందాను చెల్లించడానికి పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను మీ మొబైల్‌తో స్కాన్ చేయండి. లేదా http://payit.cc/S18970 అని బ్రౌజర్‌లో టైప్ చేయండి.

75 ఏళ్లుగా వెలువడుతున్న జాతీయ తెలుగు వారపత్రిక


బూరుగుల శ్యామ్‌సుందర్ గౌడ్
మహంకాళి సికింద్రాబాద్ జిల్లా
బిజేపీ అధ్యక్షులు
జె. రామకృష్ణ
సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్ మెంబర్
ఎస్.రాజు
బిజేపీ దళిత మోర్చా మహంకాళి
సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షులు
తెలంగాణ రాష్ట్ర ప్రజలకు,
బీజేపీ నాయకులకు, కార్యకర్తలకు
బోనాల పండుగ
శుభాకాంక్షలు
శ్రీమతి బి.రజని
ఎమ్.ఏ. (పొలిటికల్ సైన్స్) ఎం.బి.ఏ. (హెచ్.ఆర్.)
బీజేపీ కంటెస్టడ్ ఎంఎల్ఏ, బీజేపీ జాతీయ ఎస్సీ మోర్చా కార్యవర్గ మాజీ సభ్యురాలు
బీజేపీ మహంకాళీ సికింద్రాబాద్ జిల్లా ఎస్.సి. మోర్చా ఉపాధ్యక్షురాలు, కంటోన్మెంట్ అసెంబ్లీ,
వార్డ్ 5, ప్లాట్ నెం.18, రవి కాలనీ, రోడ్ నెం.4, మహేంద్ర హిల్స్, సికింద్రాబాద్-500026

ఆసక్తి కలిగించే విశ్లేషణలు.. జాగృతపరిచే కథనాలు..
చైతన్యం నింపే వాస్తవాలు.. స్ఫూర్తిని నింపే రచనలతో
ఇపుడు జాగృతి వారపత్రిక మరింత కొత్తగా మీ ముందుకు వస్తున్నది.




రండి..
జాతీయభావాల వేదిక
జాగృతి చందాదారులుగా
చేరుదాం.. చేర్పిద్దాం!

ఒక సంవత్సర చందా
రూ.850/-

విడి ప్రతి
రూ.20/-

ఐదు సంవత్సరాల చందా
రూ.4000/-

జాగృతి చందాను ఆన్‌లైన్‌లో మీ మొబైల్ నుంచి చెల్లించడానికి
ఇక్కడ ఉన్న క్యు.ఆర్. కోడ్‌లను
గూగుల్ సెర్చ్‌బార్‌లో ఉండే గూగుల్ లెన్స్‌తో స్కాన్ చేయండి.
లేదా క్రిందనున్న లింక్‌లను ఉపయోగించండి.

ఒక సంవత్సర చందా రూ.850/-
http://payit.cc/S18970

**Jagriti Bank A/c details :**
Jagriti Prakashan Trust,
A/c No.920010061405325,
Axis Bank, Kothapet Branch, Hyderabad.
IFSC : UTIB0002157, PAN : AAATJ3829L

ఐదు సంవత్సరాల చందా రూ.4000/-
http://payit.cc/S18973

3-4-228/4/1, Kachiguda, Hyderabad-500027.
Ph : 040-27561453, 9959997013. email : jagritiweeklysub@gmail.com

Printed & Published by **Nagol Sreenivas Reddy** on behalf of **Jagriti Prakashan Trust** and printed at Kala Jyothi Process Ltd, CFC 1&2, Raviryala, Maheswaram, Rangareddy - 501 359. And published at Jagriti Bhavan, 3-4-228/4/1, Lingampalli, Kachiguda, Hyderabad - 500 027.

**Editor : Dr. Goparaju Narayana Rao.**

**సర్క్యులేషన్ వివరాలు, ఫిర్యాదులు, వ్యాపార ప్రకటనల వివరాల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య) సంప్రదించండి.**

జి. తుకారాం సర్క్యులేషన్ మేనేజర్ 040-27561453/9959997013

# జాగృతి చందా – సూచనలు

**5 సం॥ల చందా రూ.4000, సంవత్సర చందా రూ.850, విడి ప్రతి రూ.20**

- అడ్రసులో పేరు, ఇంటి నెం., గ్రామం, మండలం, జిల్లా, పిన్‌కోడ్, మొబైల్ నెం. సమగ్రంగా ఉండాలి. లేకుంటే కంప్యూటర్ ఆమోదించదు.
- తాత్కాలిక రసీదు చేరిన 15 రోజుల తర్వాత చందా నెం., ప్రారంభ తేది వివరాలు మీకు ఎస్.ఎం.ఎస్. చేస్తాం. ఆ వెంటనే సంచిక కూడా అందుతుంది. మీరు చందా నెం. నోట్ చేసుకోవాలి.
- పత్రిక అందకపోతే వెంటనే సంప్రదించగలరు. చిరునామా మారితే కార్యాలయానికి విధిగా తెలపండి.

**చందా కట్టించే వారికి సూచనలు :**

- చందాలు వసూలు చేసి పంపేవారు తమ పూర్తిపేరు, సెల్ నెం. రాయాలి.
- రశీదుపై చందాదారుని పూర్తి చిరునామా, పిన్‌కోడ్, సెల్ నెం., ఈమెయిల్ ఉండాలి. వివరాలు jagritiweeklysub@gmail.comకు మెయిల్ చేయాలి.
- ఆన్‌లైన్/చెక్ ద్వారా కూడా చెల్లించవచ్చు. డబ్బు పంపాక 040-27561453/ 9959997013 నంబర్లకు తెలియజేయాలి.
- మరిన్ని వివరాలకు చందాపుస్తకంలో మొదటి రసీదు వెనుక చూడగలరు.

**చందా పంపవలసిన చిరునామా :**

- 3-4-228/4/1, కాచిగూడ, హైదరాబాద్-500 027.

**జాగృతి బ్యాంకు ఖాతా వివరాలు :**

- **A/c Name & No. Jagriti Prakashan Trust, 92001006140532\5, Axis Bank, Kothapet Branch. IFSC : UTIB0002157, PAN : AAATJ3829L**
- చెక్కు, డిడిపై **Jagriti Prakashan Trust** అని ఆంగ్లంలో రాయాలి.

**సంపాదక మండలితో సంప్రదింపుల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య)**

| | |
|---|---|
| కె. దుర్గారెడ్డి | అసోసియేట్ ఎడిటర్ |
| సబ్ ఎడిటర్ | 9959991304 |

డిజైనర్ : సిహెచ్. కుమార్

ఉమ్మడి పౌరస్మృతి గురించి చర్చలు వెల్లువెత్తకపోయినా, ఆరోగ్యకరమైన రీతిలో సుసంపన్నంగా జరుగుతున్నాయి. మంచి సమాచారం ప్రపంచం దృష్టికి వస్తున్నది. అంతరంగాలు ఆవిష్కృతమవుతున్నాయి. ఒక పెనుమార్పు తీసుకు రావడానికి వచ్చిన అవకాశాన్ని వినియోగించుకోవాలన్న తపన వ్యక్తమవుతున్నది. సమాజం, చట్ట వ్యవస్థ ఆధునికం కావడానికి ఇదొక మార్గమన్న నమ్మకం కుదురుతున్నది. ఈ చట్టం మహిళలకు ఎక్కువ మేలు చేస్తుంది. ఏదో ఒక కాలంలో ప్రతి మతం స్త్రీని చిన్నచూపు చూసిన మాట వాస్తవం. కొన్ని మతాలు ఇప్పటికీ మహిళను పిల్లలను కనే యంత్రంగాను, భోగవస్తువుగాను పరిగణిస్తున్నాయి. మతం ఆధారంగా నిర్మితమయ్యే పర్సనల్ లా చీకట్ల నుంచి ఉమ్మడి పౌరస్మృతి వెలుగులోకి రావాలని అన్ని వర్గాలకు కోరిక ఉంది. అది సహజం. అదే వ్యక్తమవుతున్నది.

కానీ ఇందుకు ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన అవకాశాన్ని మరొకసారి భగ్నం చేయాలని చూస్తున్న శక్తులు ఎప్పటిలాగే పొంచి చూస్తున్నాయి. ముస్లిం పర్సనల్ లా బోర్డ్ ఇందులో ముందు ఉన్నది. ఇది ముస్లింల మీద పరిమిత ప్రభావం కలిగిన పిడికెడంత సంస్థ మాత్రమే. ఉమ్మడి పౌరస్మృతిని వ్యతిరేకించాలని పార్లమెంట్ సభ్యులకు ఈ బోర్డ్ పిలుపునిచ్చింది. ఇలాంటి పిలుపులలోని హేతువు ఎంతో తేల్చడానికి చర్చలు ఉపకరిస్తాయి. ఈ నేపథ్యంలో వచ్చినదే న్యూస్ 18 మెగా యూసీసీ పోల్. సరైన సమయంలో, సరైన పంథాలో వచ్చిన సర్వే. ఆ ప్రముఖ న్యూస్ చానల్ చేయించిన ఈ సర్వే కొందరు నాయకులకు కనువిప్పు కలిగించే విధంగా ఉంది. ఉమ్మడి పౌరస్మృతి లేదా యూసీసీ పరిధిలోకి వచ్చే 25 రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాలను ఎన్నుకుని దాదాపు 800 మంది విలేకరులు 8.035 మంది ముస్లిం మహిళలను నేరుగా కలుసుకుని అభిప్రాయాలను సేకరించారు. వాటన్నిటి సారాంశమే ఈ సర్వే. జూలై 4-8 తేదీల మధ్య జరిపిన ఈ సర్వేలో ఏడు ప్రశ్నలు ఉన్నాయి. అవి-విడాకులు, వివాహం వంటి వ్యక్తిగత అంశాలకు దేశ పౌరులందరికీ ఒకే

**శాలివాహన 1945 శ్రీ శోభకృత్ ఆషాఢ అమావాస్య**



*లోపలి పేజీలలో...*




ముఖపత్ర కథనం
**ఉలికిపడిన ఉదారవాదం**
6లో

జాతీయం
**మండుతున్న మణిపురం**
9లో






ధారావాహిక నవల
**మహా సంకల్పం**
- చంద్రశేఖర ఆజాద్
20లో

# జాగృతి

## సంపాదకీయం

చట్టం మంచిదేనా? ముస్లిం పురుషులు నలుగురు భార్యలను కలిగి ఉండడం అనివార్యమా? విడాకులు పొందిన మహిళ ఎలాంటి ఆంక్షలు లేకుండా పునర్ వివాహం చేసుకునే వెసులుబాటు ఉండాలా? దత్తత చట్టం అందరికీ ఒకే విధంగా ఉంటే మంచిదేనా? ఆస్తిహక్కుకు ఒకే చట్టం అమలు చేయవచ్చా? వివాహ వయసు 21 సంవత్సరాలుగా ఉంటే మంచిదేనా? వంటి ప్రశ్నలు అడిగారు. అయితే ఈ సర్వే ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం తీసుకురాదలచిన యూసీసీ కోసమని ప్రత్యేకంగా వెల్లడించలేదు. కానీ ప్రశ్నలన్నీ అందుకు సంబంధించినవేనని వెంటనే అర్థమవుతుంది.

## జిన్నా వాదనకు ప్రాణ ప్రతిష్ట

ఈ సర్వే ప్రకారం వివాహం, విడాకులు, వారసత్వ హక్కుకు సంబంధించి దేశ పౌరులందరికీ ఒకే చట్టం ఉండడం అవసరమని 67 శాతం ముస్లిం మహిళలు అభిప్రాయపడుతున్నారు. వివాహ అర్హత వయసు 21 ఏళ్లుగా ఉండాలని 78.7 శాతం ముస్లిం మహిళలు కోరుకుంటున్నారు. ఈ సర్వేలో పాల్గొన్నవారిలో గృహిణులు, విడాకులు తీసుకున్నవారు, వితంతువులు, సున్నీలు, షియాలు కూడా ఉన్నారు. అలాగే పోస్ట్ గ్రాడ్యుయేట్ల నుంచి ప్రాథమిక విద్యకు మాత్రమే నోచుకున్నవారు కూడా ఉన్నారు. ఈ మార్పును, ఫలితాలను ఇస్లామిక్ పండితుడు జీనత్ షౌకత్ అలీ స్వాగతించారు.

అరేబియా దేశాల నుంచి (ఎక్కువమంది వయోవృద్ధులు) హైదరాబాద్ వచ్చి, పాత నగరానికి చెందిన కొందరు మైనర్ బాలికలను పెళ్లి పేరుతో ఎత్తుకు వెళ్లడం అందరికీ తెలుసు. డబ్బు తీసుకుని బాలికల తల్లిదండ్రులు ఈ అకృత్యాలకు సహకరిస్తున్న సంగతీ నిజం. ఇదంతా షరియా ముసుగులో సాగుతున్న ఒక పీడన. ఇలాంటివి నివారించడమే యూసీసీ ధ్యేయం. కానీ ఉమ్మడి పౌరస్మృతిని వ్యతిరేకిస్తామని సాక్షాత్తు తెలంగాణ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖరరావు జూలై 10న ప్రకటించడం హాస్యాస్పదం. ఇది యథాతథవాదులకు కొమ్ము కాయడమే. ముస్లింలందరికీ ప్రాతినిధ్యం వహిస్తుందో లేదో కూడా తెలియని ముస్లిం పర్సనల్ లా బోర్డు విన్నవించినంతనే ఆయన ఈ నిర్ణయం తీసుకోవడం వింతగా ఉంది. ఈ తేనెతుట్టెను కదపవలసిన అవసరం ఏమిటి అంటూ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చిదంబరం ఒక మాట అన్నా, యూసీసీ ముసాయిదా వచ్చిన తరువాత వైఖరిని వెల్లడిస్తామని తాజాగా ఆ పార్టీ ఎంపీ శశిథరూర్ చెప్పడం సబబుగానే ఉంది. అంటే బుజ్జగింపు ధోరణులకు తాత కాంగ్రెస్‌కు కేసీఆర్ దగ్గులు నేర్పించే ప్రయత్నం చేశారు. ముసాయిదా అయినా బయటకు రాకుండానే తాము యూసీసీకి వ్యతిరేకమని ప్రకటించిన ముస్లిం పర్సనల్ లా బోర్డుకు కేసీఆర్ వత్తాసు పలికారు.

ఉమ్మడి పౌరస్మృతి విషయంలో నాటి జిన్నా వాదనను నేడు కొందరు నాయకులు తలకెత్తుకున్నట్టే ఉంది. ఇందుకు కాంగ్రెస్ సందేహించినా కేసీఆర్ సందేహించలేదు. అదే చిత్రం. డాక్టర్ అంబేద్కర్, డాక్టర్ రాజేంద్రప్రసాద్, జవాహర్‌లాల్ నెహ్రూ, కేఎం మున్షీ వంటి వారంతా ఉమ్మడి పౌరస్మృతి వాంఛనీయమని వాదించినవారే. రాజ్యాంగం, సుప్రీంకోర్టు పలుసార్లు యూసీసీ అవసరాన్ని నొక్కి చెప్పాయి. ముస్లిం పర్సనల్ లా శిలాశాసనం కాదని పాకిస్తాన్, ఈజిప్ట్ వంటి దేశాల అనుభవాలు చెబుతున్నాయి. తాజాగా హద్దిత్ (ముస్లిం న్యాయసూత్రాలు) పునర్ నిర్మాణానికి సౌదీ అరేబియా యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్ ఒక సంఘాన్ని నియమించారు. ఈ వాస్తవాలు, అనుభవాలు ఉండగా ఈ దేశ ముస్లిం పెద్దలకు, బుజ్జగింపు జాడ్యంతో బాధపడుతున్న హిందూ రాజకీయ నేతలకు ఇదేం బుద్ధి? ★

17 జూలై 2023, సోమవారం

అసతో మా సద్గమయ తమసో మా జ్యోతిర్గమయ మృత్యోర్మా అమృతంగమయ – బృహదారణ్యకోపనిషత్




40లో

కథ

**సహనావవతు**

– పురిఘళ్ల శ్రీనివాసరావు రాజేశ్వరి





| | | |
|---|---|---|
| కంటి రెప్పే కాటేస్తే....!! (మహిళ) | – | 12 |
| పథకాలపై ప్రేమ – ఖజానాపై లేని కరుణ (తెలంగాణ) | – | 14 |
| ప్రాజెక్టుల హామీలు 'నీటి'మూటలేనా...? (వేదిక) | – | 16 |
| రష్యా–ఉక్రెయిన్ యుద్ధం ఆగేదెన్నడు.. (అంతర్జాతీయం) | – | 24 |
| గోర్టా... నైజాంలో ఓ జలియన్‌వాలా బాగ్ (అమృతోత్సవాలు) | – | 30 |
| స్త్రీలకు సమాన హక్కే ధ్యేయం (ఉమ్మడి పౌరస్మృతి) | – | 36 |
| నిత్యనూతన 'మనోహర' గవాస్కర్! (క్రీడ) | – | 43 |
| వినోద ప్రధానంగా 'సామజవరగమన' (సినిమా) | – | 50 |

ఫ్రాన్స్ పేరు తలచగానే ఫ్రెంచ్ విప్లవం గుర్తుకు వస్తుంది. స్వేచ్ఛ, సమత్వం, సౌభ్రాత్రం అన్న ఆ విప్లవ నినాదాలు గుర్తుకు వస్తాయి. కొద్దిరోజుల క్రితం ఫ్రాన్స్‌ను కకావికలం చేసి, ప్రపంచాన్ని అటు చూడక తప్పని పరిస్థితి కల్పించిన 'తిరుగుబాటు' ఘట్టంలో రెండు కోణాలు చూస్తున్నవారే ఎక్కువ. ఆ విధ్వంసమంతా ఫ్రెంచ్ సమాజానికి ఉన్న ముస్లిం వ్యతిరేకతకు సమాధానమన్న కోణం ఒకటి. మరొకటి వివక్షకు గురవుతున్న మైనారిటీల ఆత్మగౌరవ నినాద ఫలితమన్న కోణం. ఇదంతా గత వలసాధిపత్య ధోరణుల, పాలనల అవశేషమే. బ్రిటన్, ఫ్రాన్స్ సహా చాలా దేశాలు గతంలో వలస దేశాల పట్ల చూపిన వైఖరికి ప్రతిఫలమూ కావచ్చు. యూరప్‌లో చాలా దేశాలు ఎదుర్కొంటున్న ప్రస్తుత పరిస్థితి ఆ చరిత్ర ఫలశ్రుతి లేదా ప్రతిధ్వని మాత్రమే. ఫ్రాన్స్‌లో నేడు స్వేచ్ఛ, సమత్వం, సౌభ్రాత్రం – ప్రశ్నార్థకమే అయ్యాయి. వాటికి అర్థాలు మారిపోయాయి. ఆ మూడు ఇవ్వవలసిన వాళ్లకీ, తీసుకోవాలని అనుకుంటున్న వాళ్లకీ ఒక ఘర్షణను మాత్రమే మిగిల్చాయి. ఇప్పుడు ప్రపంచం చేయవలసినది అటు వివక్షనూ, ఇటు హక్కుల రక్షణ పేరుతో పెట్రేగిపోతున్న మతోన్మాదాన్నీ రెండింటినీ గమనించాలి.



# ఉలికిపడిన ఉదా

ట్రాఫిక్ ఉల్లంఘన నేపథ్యంలో హెచ్చరికలను ఖాతరు చేయని నెహెల్ మెర్‌జౌక్ అనే 17 సంవత్సరాల బాలుడిని జూన్ 27న పోలీసు కాల్చి చంపిన (హతుడి తల్లిదండ్రులు అల్జీరియా – మొరక్కన్ జాతివారు) తర్వాత అల్లర్లతో అట్టుడికిన ఫ్రాన్స్‌లో క్రమంగా పరిస్థితులు చక్కబడుతున్నప్పటికీ, ఉద్రిక్తంగానే ఉన్నాయి. ఇప్పుడిప్పుడే ఈఫిల్ టవర్‌ను సందర్శించేవారి సంఖ్య పెరుగుతోంది. వచ్చే ఏడాది ఫ్రాన్స్‌లో జరిగే ఒలింపిక్స్ క్రీడలకు కౌంట్‌డౌన్‌గా ఇక్కడ ఒక గడియారాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికీ దేశంలో అల్లర్లు జరిగిన ప్రాంతాల్లో 45 వేల మంది పోలీసుల మోహరింపు కొనసాగుతున్నదని దేశ ఆంతరంగిక భద్రతా శాఖ మంత్రి గెరాల్డ్ దార్మెనిన్ చెప్పడం దేశంలో ఇంకా సాధారణ స్థితి నెలకొనలేదనడానికి నిదర్శనం. ఒకప్పుడు ఫ్రాన్స్ కాలనీలుగా ఉన్న దేశాల నుంచి వచ్చి స్థిరపడిన ప్రజలు నివసిస్తున్న ప్రాంతాల్లో ఈ మోహరింపు కొనసాగుతోంది. ఇక్కడ నివసించేవారిలో అత్యధికులు అల్పాదాయ వర్గాల ప్రజలే. పారిస్ శివారులోని నాన్‌టెర్రె వద్ద నెహెల్‌పై కాల్పుల సంఘటన చోటుచేసుకున్న తర్వాత వారం రోజుల పాటు దేశంలోని 241 పట్టణాల్లో ఈ అల్లరిమూకలు విధ్వంసం సృష్టించాయి. విపక్ష కన్సర్వేటివ్ రిపబ్లికన్ పార్టీకి చెందిన ప్యారిస్ నగర మేయర్ విన్సెంట్ జియోన్‌బర్న్ ఇంటిలోకి అర్ధరాత్రి మండుతున్న కారు నేరుగా దూసుకురావడం, ఇల్లు దగ్ధం కావడం విధ్వంసకాండకు పరాకాష్ట. అప్పుడు ఆయన టౌన్‌హాలులో అల్లర్లను అరికట్టడానికి అధికారులతో మంతనాల్లో ఉండగా జరిగిన ఈ సంఘటనలో ఆయన భార్య, పిల్లలు గాయాలపాలయ్యారు. ఈ అల్లర్ల కారణంగా 23 ఏళ్ల తర్వాత మొట్టమొదటిసారి ఫ్రాన్స్ అధ్యక్షుడు, జులై 9 నుంచి జరపాల్సిన జర్మనీ పర్యటన వాయిదా పడింది.

వేగంగా అల్లర్లు వ్యాపించడానికి, సోషల్ మీడియా కూడా యథాశక్తి తన పాత్ర పోషించింది. ముఖ్యంగా యువకులు స్నాప్‌చాట్ వంటి యాప్‌ల ద్వారా హింసాకాండకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు పంచుకోవడంతో విధ్వంసం మరింత వేగంగా విస్తరించింది. ఈ సోషల్ మీడియా ప్రభావంతో ఫ్రాన్స్‌లో అల్లర్లు స్విట్జర్లాండ్‌లో ప్రతిధ్వనించడం గమనార్హం. స్విస్‌కు చెందిన లావ్‌సన్నె నగరంలో వందకు పైగా ఆందోళనకారులు జులై 1వ తేదీ రాత్రి విధ్వంసానికి పాల్పడ్డారు. అల్లర్లకు పాల్పడినవారిలో ఎక్కువమంది టీనేజర్లేనని అక్కడి పోలీసులు తెలపడం, ఈ వయసువారిపై సోషల్ మీడియా ప్రభావం ఎంతగా ఉన్నదీ తెలియజేస్తోంది. స్విట్జర్లాండ్ పశ్చిమ ప్రాంతానికి చెందిన లావ్‌సన్నె నగరంలో ఎక్కువమంది ఫ్రెంచ్ భాష మాట్లాడేవారే. ఇంత విధ్వంసం కొన్ని రోజులలోనే దేశాలు దాటి పోవడం అనుమానాలకు తావిస్తున్నది.



జమలాపురపు విఠల్‌రావు
సీనియర్ జర్నలిస్ట్

### కాల్పులు ఎట్లా జరిగాయి?

నెహెల్ కాల్చివేత సంఘటనకు సంబంధించి విడుదలైన వీడియో ఫుటేజ్‌లో, కారు కిటికీ వద్ద



# రవాదం

ఉన్న ఇద్దరు పోలీసు ఆఫీసర్లలో ఒకరు డ్రైవర్‌పై పిస్టల్‌ను గురిపెట్టి ఉండటం కనిపించింది. డ్రైవర్ సీట్లో ఉన్న యువకుడు కారును ముందుకు దూకించగానే పోలీసు ఆఫీసర్ కాల్పులు జరిపాడు. ప్రస్తుతం ఈ ఆఫీసర్‌పై 'వాలంటరీ హోమీసైడ్' చార్జ్‌ను మోపారు. నిజానికి ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడినవారిపై ఫ్రెంచ్ పోలీసులు కాల్పులకు పాల్పడటం కొత్తేమీ కాదు. గత ఏడాది ఇటువంటి కాల్పుల్లో 13మంది తీవ్రంగా గాయపడగా, ఈ ఏడాది ఇప్పటివరకు ముగ్గురు గాయాలపాలయ్యారు. తాజా విధ్వంసకాండ నేపథ్యంలో అనుమానితులపై దూరం నుంచే కెమేరాలు, మైక్రోఫోన్, జీపీఎస్ పరికరాలను ఉపయోగించి నిఘా కొనసాగించేందుకు ఫ్రాన్స్ ప్రభుత్వం పోలీసులకు అధికారాలను కల్పించింది. దీనికి సంబంధించిన బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టినప్పుడు లెఫ్ట్, రైట్ వింగ్ పార్టీ ప్రతినిధుల నుంచి తీవ్ర ప్రతిఘటన ఎదురైనప్పటికీ, ఎట్టకేలకు ఆమోదం పొందింది.

## అల్లర్లలో విధ్వంసకాండ

ఆందోళనలు, అల్లర్లు ఫ్రాన్స్‌లో సహజమే అయినప్పటికీ, ఇటీవలి కాలంలో ఇవి మరింత హింసాత్మకంగా మారడం, సమాజంలోని వైరుధ్యాలను బట్ట బయలు చేస్తున్నాయి. పింఛనుకు సంబంధించిన అల్లర్లు, కొవిడ్ మహమ్మారికి ముందు ఎల్లో వెస్ట్ (ఇంధన ధరల పెంపునకు వ్యతిరేక ఉద్యమం) ఉద్యమంలో పెద్దఎత్తున ఆస్తుల విధ్వంసం జరిగింది. నిజం చెప్పాలంటే ఇటీవలి అల్లర్లు 2005లో జరిగిన వాటికి కొనసాగింపనే చెప్పాలి. అప్పట్లో 21 రోజుల పాటు నిరంతరాయంగా జరిగిన అల్లర్లు, లూటీలు, దోపిడీలు దేశాన్ని కుదిపేశాయి. ఈ అల్లర్లలో పాల్గొన్న 'బ్యాన్‌లూయిస్' (ఫ్రాన్స్‌లో పెద్దసంఖ్యలో నిరుపేదలున్న బహుజాతి ప్రజలు)లు అప్పట్లో ప్రపంచ వ్యాప్తంగా మీడియాలో ప్రముఖ స్థానం ఆక్రమించారు. ఈ అల్లర్లకు ప్రధాన కారణం ఫ్రాన్స్‌లో సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న సామాజిక, ఆర్థిక, రాజకీయ సమస్యలు. వీటికితోడు పశ్చిమేతర దేశాల నుంచి వలస వచ్చిన వారిపై పోలీసుల దాష్టీకాలు సమస్యను మరింత సంక్లిష్టం చేస్తున్నాయి. 2005లో బ్యాన్‌లూయిస్‌కు చెందిన ఇద్దరు యువకులను పోలీసులు వెంటాడి కాల్చిచంపడం అప్పటి అల్లర్లకు నేపథ్యం. ఇప్పుడు నెహెల్ మెర్జౌక్‌ను పోలీసులు కాల్చిచంపడం దేశంలో అశాంతి ప్రజ్వరిల్లడానికి కారణం. ఈ అల్లర్ల కారణంగా కేవలం ఒక్క వారంలో బిలియన్ అమెరికన్ డాలర్ల విలువైన ఆస్తులు ధ్వంసమయ్యాయి! విచిత్రమేమంటే ఈసారి అల్లర్లలో 2005లో మాదిరిగా 'బ్యాన్‌లూయిస్' ప్రజల పేరు పెద్దగా ప్రస్తావనకు రావడం లేదు. నేటి అలర్లలో పెద్దసంఖ్యలో పాలుపంచుకుంటున్నది 12 సంవత్సరాల లోపు పిల్లలు. వీరికి హైపర్ యూత్ జత కూడటం విధ్వంసకాండ తీవ్ర స్థాయికి చేరడానికి ప్రధాన కారణం. ఇంత పెద్దసంఖ్యలో చిన్నపిల్లలు ఈ హింసాకాండకు పాల్పడటం ప్రతి ఒక్కరినీ ఆశ్చర్యపరుస్తోంది. మొత్తం 99 టౌన్‌హాళ్లు, 400 బ్యాంక్ శాఖలు, 500 కార్నర్ షాపులు ఈ అల్లర్లలో దాడులకు గురయ్యాయి. ఫ్రాన్స్‌లో రెండో అతిపెద్ద నగరమైన మార్సిలీలో తుపాకుల దుకాణంలో వేటకు ఉపయోగించే తుపాకులను ఎత్తుకెళ్లిపోయారు. ప్రభుత్వ సహాయంతో నడిచే వెయ్యి స్టోర్లలో ఆందోళనకారులు లూటీలకు పాల్పడ్డారు. దేశంలోని 241 మున్సిపాలిటీల్లో విధ్వంసకాండ యథేచ్ఛగా కొనసాగింది. నెహెల్ హత్యను నిరసిస్తూ జులై 6న నిర్వహించిన ర్యాలీలో నాన్‌టెర్రేలో రెండో ప్రపంచ యుద్ధంకాలంలో ఫ్రెంచ్ ప్రతిఘటనకు గుర్తుగా నిర్మించిన కట్టడాన్ని ఆందోళనకారులు ధ్వంసం చేయడాన్ని యూరోపియన్ యూదుల కాంగ్రెస్ తీవ్రంగా ఖండించింది. లూటీలకు గురైన దుకాణాలలో అన్నివర్గాల వారివి ఉండటం గమనార్హం. కాగా ఫ్రాన్స్‌లో అల్లర్లకు సంబంధించిన వార్తలు అంతర్జాతీయ మీడియాలో వెల్లువెత్తడంతో, పర్యాటకం దెబ్బతినే పరిస్థితి ఏర్పడింది. జులై ప్రారంభం నుంచి 20-25% వరకు పర్యాటకులు తమ ప్యారిస్ పర్యటనను రద్దు చేసుకోవడమే ఇందుకు ఉదాహరణ.


నెహెల్ మెర్జౌక్

## పింఛను వ్యతిరేక అల్లర్లు

2017లో ఇమ్మాన్యువల్ మెక్రాన్ అధికారంలోకి వచ్చిన తర్వాత పింఛను సంస్కరణలను అమల్లోకి తీసుకురావాలన్న ప్రభుత్వ యత్నం, తీవ్రస్థాయి నిరసనలకు దారితీసింది. పింఛను సంస్కరణల్లో 'ఆర్థిక న్యాయం' ఉండాలన్నది ఆందోళనకారుల ప్రధాన డిమాండ్. 2023 జనవరి 19 నుంచి దేశంలో ప్రభుత్వం ప్రతిపాదించిన 'పింఛను సంస్కరణ బిల్లు'కు వ్యతిరేకంగా ఆందోళనలు మొదలయ్యాయి. ముఖ్యంగా అధ్యక్షుడు ఇమాన్యువల్ మెక్రాన్ నేతృత్వంలో ప్రధాని ఎలిజెబెత్ బోర్న్ పదవీ విరమణ వయస్సును 62 నుంచి 64 ఏళ్లకు పెంచడానికి వీలు కల్పించే బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు. దీన్ని వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా పది లక్షలమంది ఆందోళనకు దిగారు. ఫలితంగా వివిధ ప్రభుత్వ వ్యవస్థలు స్తంభించిపోయాయి. రిపోర్టర్స్ వితౌట్ బోర్డర్స్, ఫ్రాన్స్ హ్యూమన్ రైట్స్ లీగ్ వంటి మానవహక్కుల సంఘాలు ప్రభుత్వం ఆందోళనను అణచివేసే తీరును ఎండగట్టాయి. కౌన్సిల్ ఆఫ్ యూరప్ కూడా ప్రభుత్వాన్ని విమర్శించింది. ఇంత వ్యతిరేకత నేపథ్యంలో ప్రభుత్వం వెనుకడుగు వేయక తప్పలేదు. ఇవి నెమ్మదించాయని భావిస్తున్న తరుణంలో ప్రస్తుత అల్లర్లు దేశాన్ని కుదిపేశాయి. అంతేకాదు ఫ్రెంచ్ సమాజం ఈ విధ్వంసకాండతో పూర్తిగా ధ్రువాత్మక స్థితికి చేరుకుందనే చెప్పాలి. ముఖ్యంగా దేశంలోని మతపరమైన మైనారిటీ గ్రూపులు ఫ్రెంచ్ సమాజంతో ఇంకా ఏకీకృతం కాలేదన్న సత్యాన్ని ఈ అల్లర్లు ప్రపంచానికి వెల్లడి చేశాయి. ప్రస్తుత పరిస్థితిలో ప్రభుత్వం, దేశంలోని

రాజకీయ పార్టీలు పోలీసులకే తమ మద్దతు తెలపడం మైనారిటీ వర్గాల పట్ల పోలీసుల దాష్టీకానికి సంబంధించిన అంశాలను పట్టించుకునే స్థితిలో దేశ రాజకీయ వ్యవస్థ లేదనడానికి నిదర్శనం.

'పోలీసు వ్యవస్థలో నెలకొన్న జాతివివక్ష, జాత్యహంకార మూలాలను తొలగించడంపై ప్రభుత్వం ముఖ్యంగా దృష్టిపెట్టాలని' ఐక్యరాజ్యసమితి ఫ్రాన్స్ ప్రభుత్వాన్ని అభ్యర్థించడం దేశంలో నెలకొన్న తీవ్రస్థాయి జాతి వివక్షకు అద్దం పడుతోంది. పోలీసు వ్యవస్థలో పనిచేస్తున్న వారిలో అత్యధిక జాత్యహంకారం ఉంటోందని, మైనారిటీ వర్గాలు ఎదుర్కొంటున్న సాంఘిక, ఆర్థిక సమస్యల నేపథ్యంలో వారితో వ్యవహరించే విషయంలో పోలీసులు సరైన పంథాను అనుసరించడం లేదన్నది ఫ్రెంచ్ మానవ హక్కుల సంఘాల ఆరోపణ. జాత్యహంకార ఆరోపణలున్న పోలీసులకు మరిన్ని




అధికారాలు కట్టబెడుతూ గత దశాబ్దకాలంగా ప్రభుత్వాలు చట్టాలు చేస్తూ రావడం మరో అంశం. 2010తో పోలిస్తే నేడు పోలీసులు పౌరులపై కాల్పులు జరిపిన సంఘటనలు నాలుగు రెట్లు పెరిగాయి! ఈ నేపథ్యంలో పోలీసుల పట్ల ప్రజల్లో సహజంగానే రగులుతున్న అసంతృప్తికి నెహల్ కాల్చివేత ఒక 'స్పార్క్'లా పనిచేసిందనే చెప్పాలి.

**చట్టంలో మార్పు**

2017లో ఫ్రెంచ్ చట్టంలో ఒక మార్పు తీసుకు వచ్చారు. దీని ప్రకారం పోలీసులు ఆపమని కోరినప్పుడు డ్రైవర్ తన వాహనాన్ని నిలపకపోయినా, అతని డ్రైవింగ్ ఇతర పౌరులకు హాని కలిగిస్తుందని భావించినా పోలీసులు సదరు డ్రైవర్‌పై కాల్పులు జరపొచ్చు. ప్రధానంగా ఇది తమను ఇబ్బందులకు గురి చేసేదిగా ఉన్నదంటూ ఫ్రాన్స్‌లోని ఇతర జాతుల ప్రజలు, ఈ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. నేషనల్ ర్యాలీ పార్టీ నాయకుడు మారిన్ లీ పెన్, శివారు ప్రాంతాల్లో నివసించే వలసదారుల అభివృద్ధి కోసం బిలియన్ల కొద్దీ యూరోలను వెచ్చించడం వృథా అంటూ విమర్శించడమే కాదు, 16 సంవత్సరాలు నిండిన యువకులపై క్రిమినల్ ప్రొసీడింగ్స్ నిర్వహించే విధంగా చట్టాల్లో మార్పులు తీసుకురావాలని కోరుతున్నారు. సమస్యకు పరిష్కారం బిలియన్ల కొద్దీ యూరోలు శివారు ప్రాంతాల అభివృద్ధికి ఖర్చుచేయడంలో లేదు. వలసలను నిరోధించడమే ఇందుకు ఉత్తమ పరిష్కారమని ఆయన కుండబద్దలు కొడుతున్నారు. జూన్ 30న నిర్వహించిన ఒపీనియన్ పోల్‌లో ఈ సంక్షోభ సమయంలో లీ పెన్ వ్యక్తంచేసిన అభిప్రాయాలకే అధికశాతం ప్రజల మద్దతు లభించడం గమనార్హం. మారిన్ లీ పెన్ 2027లో జరిగే అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేయనున్నారు. మొత్తం మీద లెఫ్ట్, రైట్ వింగ్ పార్టీల నుంచి మెక్రాన్ తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్నప్పటికీ ఇటీవలి సంవత్సరాల్లో దేశంలో చోటుచేసుకున్న అల్లర్లకు, దోపిడీలకు ప్రధానకారణం అవకాశవాదులు లేదా ఆందోళనకారులేనన్న విషయంలో అన్ని పార్టీల్లో ఏకాభిప్రాయం వ్యక్తమవుతుండటం గమనార్హం.

**సంస్కరణలు అవసరం**

ప్రస్తుతం ఫ్రాన్స్‌లో కొనసాగుతున్న హింసాకాండ ఖండనార్హమే అయినప్పటికీ దీన్ని ఆపడానికి మార్గమేంటనేది ప్రధాన ప్రశ్న. ఇందుకు దేశంలో నెలకొన్న పొలిటికల్ ఎకానమీని అర్థం చేసుకోవడం ముఖ్యం. మొత్తం 68 మిలియన్ల ఫ్రాన్స్ జనాభాలో అరబ్ దేశాల నుంచి వలస వచ్చినవారి జనాభా 6 మిలియన్లు కాగా, నల్లజాతీయులు 4మిలియన్లు. ఇటీవల ఫ్రాన్స్‌కు చెందిన డిఫెండర్స్ ఆఫ్ రైట్స్ అనే సంస్థ ఒక సర్వే నిర్వహించింది. గడచిన ఐదేళ్ల కాలంలో దేశంలోని నల్లజాతి లేదా అరబ్ జాతీయులైన ఫ్రెంచ్ యువతలో 80% మంది కనీసం ఒక్కసారైనా పోలీసుల తనిఖీకి గురయ్యారని ఈ సర్వేలో తేలింది. ఇదే కాలంలో పోలీసులు తనిఖీలు చేసిన మొత్తం పౌరుల్లో వీరు 16% ఉండటం గమనార్హం. ఫ్రాన్స్‌లో ఆఫ్రికన్ లేదా అరబ్ జాతీయులు నివసించే ప్రాంతాల్లో సదుపాయాలు అంతగా ఉండవు. ఈ జాతీయులపై ఫ్రాన్స్ పోలీసుల దాష్టీకం అధికంగా ఉంటుంది. పరిశీలిస్తే ఫ్రాన్స్ పోలీసులు, ప్రజల పట్ల తమ విధుల కంటే, రాజ్య రక్షణ కోసమే పనిచేస్తారన్న చారిత్రక సత్యం బోధపడుతుంది. ఈ నేపథ్యంలో ప్రముఖ చరిత్రకారుడు క్రెడిక్ మాన్ వ్యక్తం చేసిన అభిప్రాయానికి ఎంతో ప్రాముఖ్యత ఉంది. '1960, 1980 ప్రాంతాల్లో అమెరికా, బ్రిటన్‌లలో చోటుచేసుకున్న అల్లర్లు అక్కడి పోలీసు వ్యవస్థల్లో సంస్కరణలకు దారితీశాయి. మరి ఫ్రాన్స్ పరిస్థితేంటి? గత నాలుగు దశాబ్దాల్లో అటువంటివేమీ జరగలేదు' అంటూ ఆయన చేసిన వ్యాఖ్య ఫ్రాన్స్ పోలీసు వ్యవస్థలో తక్షణ సంస్కరణల ఆవశ్యకతను నొక్కి చెబుతోంది.

**ఎవరీ మెల్విన్ మెక్‌నైర్?**

ప్రస్తుత అల్లర్ల నేపథ్యంలో ఫ్రాన్స్‌లో ప్రముఖంగా ఒక పేరు వినిపిస్తోంది. ఆయన పేరు మెల్విన్ మెక్‌నైర్ (74). ఈయన అమెరికన్ నల్లజాతీయుడు. 1972 ప్రాంతంలో అమెరికా విమానాన్ని హైజాక్ చేసిన కేసులో ప్రధాన నిందితుడు. అక్కడి నుంచి పారిపోయి చాలాకాలం అజ్ఞాతంలో గడిపి చివరకు ఫ్రాన్స్ చేరుకున్నాడు. ఇక్కడ విచారణ అనంతరం జైలుశిక్ష అనుభవించి ప్రస్తుతం ఒక సామాజిక కార్యకర్తగా దేశంలో అసంతృప్త యువతకు సహాయ సహకారాలు అందిస్తూ కాలం గడుపుతున్నాడన్నది ఈయనపై ప్రధాన ఆరోపణ. 841 డెల్టా విమానాన్ని హైజాక్ చేసిన కేసులో యు.ఎస్. పోలీసుల వాంటెడ్ లిస్ట్‌లో ఇంకా అతని పేరుంది.

ప్రస్తుతం ఫ్రాన్స్ అల్లర్లలో పాల్గొంటున్నవారు ఈయన వద్ద తర్ఫీదు పొందిన యువకుల మాదిరిగానే ఉన్నారంటూ ఫ్రాన్స్‌లోని విభిన్న రంగాల నిపుణులు, వ్యాఖ్యాతలు వ్యక్తం చేస్తున్న అభిప్రాయం. ఫ్రాన్స్ ఆంతరంగిక శాఖ మంత్రి గెరాల్డ్ డార్మెనిన్ జులై 3న ప్రకటించిన దాన్ని బట్టి చూస్తే అప్పటికి అరెస్టయిన 3354 మంది యువకులు 17 సంవత్సరాల వయస్సు వారే! మెల్విన్ మెక్‌నైర్‌కు ఫ్రాన్స్ పోలీసు వ్యవస్థతో, బ్యాన్‌లూయిస్ ప్రజలతో మంచి సంబంధాలుండటం విశేషం. ముఖ్యంగా ప్రభుత్వ వ్యవస్థపై ఎంతమాత్రం విశ్వాసం లేని యువకులను 'బేస్‌బాల్' నేర్పే మిషతో ఆయన చేరదీస్తుంటాడు. అందువల్లనే మెక్‌నైర్‌ను 'మిస్టర్ బేస్‌బాల్' అని పిలుస్తుంటారు. ఫ్రెంచ్ పోలీసుల్లో చాలా మంది జాత్యహంకారులున్నారని, వలసలను పూర్తిగా వ్యతిరేకించే వీరు, ముస్లింలు ఇక్కడ ఉండాలనుకోవడం లేదన్నది మెక్‌నైర్ అభిప్రాయం.

నెహల్‌ను కాల్చి, ఉద్యోగం కోల్పోయిన పోలీసు వెనుక ఫ్రెంచ్ జాతీయులు నిలబడడం దీనికి కొసమెరుపు. ★

**ఈశాన్య భారతంలోని మణిపూర్ రెండు నెలలుగా అక్షరాల మండిపోతున్నది. హింసాత్మకంగా మారి అట్టుడికిపోతున్నది. ఇప్పటివరకూ సుమారు 142 మంది ప్రాణాలు కోల్పోగా, 45,000 మంది సహాయ శిబిరాలకు తరలిపోవలసి వచ్చిందంటేనే దాని తీవ్రతను అంచనా వేయవచ్చు. ఇది ప్రధానంగా మెయితీలకు, కుకీలకు మధ్య జరుగుతున్న ఘర్షణ. దీనిని నివారించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న ప్రయత్నాలు అంతగా ఫలించడంలేదు. ఈ అల్లర్లు కనిపిస్తే కాల్చివేత ఆదేశాలు ఇవ్వవలసిన స్థాయికి వెళ్లాయి. సైన్యం సహాయం కూడా తీసుకోవలసి వచ్చింది. మెయితీలకు షెడ్యూల్డ్ తెగ హోదా ఇవ్వాలనే అంశం తెరపైకి రావడం వల్లే ఈ సమస్య ఏర్పడిందని కొందరు విశ్లేషకులు చెబుతున్నా, ఈ ఘర్షణల మూలాలు దశాబ్దాల నాటివి. తాజా ఘర్షణ మాత్రం కేంద్ర, రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న బీజేపీని ఇబ్బంది పెట్టడానికే.**



# మండుతున్న మణిపురం

ఈ సంవత్సరం మార్చి 10 తరువాత మణిపూర్‌లో బీజేపీ ప్రభుత్వం ఏర్పడింది. బీరేన్‌సింగ్ ముఖ్యమంత్రి. చిత్రంగా ఏప్రిల్ 27 నుంచి అక్కడ హింసాకాండ మొదలయింది. ఇది నేటికీ చల్లారలేదు. దీనిని బట్టి మణిపూర్ మంటల రంగును అంచనా వేయవచ్చు. అయితే ఇది చిదంబర రహస్యం. బయటకు చెప్పడానికి మేధావులు అంగీకరించరు. ఇదంతా కొండలలో నివసించే కుకీలకీ, ఇంఫాల్ లోయ కేంద్రంగా నివసించే మెయితీలకీ మధ్య ఘర్షణ. కుకీలు ప్రధానంగా క్రైస్తవులు. మెయితీలు హిందువులు. వీరినే మణిపురీలు అంటారు. వీరంతా ప్రధానంగా గౌడీయ వైష్ణవ సంప్రదాయాన్ని పాటిస్తారు. కొండప్రాంతాలలో ఒకనాడు నివసించిన ఈ సంప్రదాయం వారిని అక్కడ నుంచి తరిమేశారు. వారంతా అస్సాం బరాక్ లోయకు వెళ్లి స్థిరపడ్డారు. ఎప్పుడూ ఈశాన్య భారత వ్యవహారాల పట్ల మనం ఉదాసీనంగా ఉన్నట్టే ఈ విషయంలోనూ ఉన్నాం. అందుకే ఇందులోని గుట్టుమట్లు వెలికి రావడం లేదు. మయన్మార్-భారత్ సరిహద్దు పట్టణం మోరేలో నివాసం ఉంటున్న తమిళ హిందువుల ఇళ్లను ఉగ్రవాద క్రైస్తవ ముఠాలు తగులబెట్టాయి. ఈ కాస్త చరిత్ర, ఈ కొన్ని ప్రస్తుత పరిణామాలు గమనించినా ఇందులో హిందూ క్రైస్తవ కోణం దాచేయడం వాస్తవికత అనిపించుకోలేదు. అయితే దీనికి తోడు గిరిజన తెగల మధ్య ఉన్న భూవివాదాలు కూడా తోడయ్యాయని అంగీకరించవలసి ఉంటుంది. కాబట్టి మెయితీలకు ఎస్‌టీ హోదా ఇచ్చే అంశం పరిశీలించవచ్చునని హైకోర్టు ఇచ్చిన తీర్పు హింసాకాండను, పాత ఘర్షణలను కొనసాగించడానికి కేవలం ఒక సాకు. ఇదే కాకుండా ఈశాన్య భారతంలోని ప్రతి గిరిజన తెగ ఎదుటి తెగను విశ్వసించదు. అక్కడి తెగల మధ్య ఘర్షణకు బయటి శక్తుల జోక్యం ప్రధాన కారణం.

నిజానికి క్రైస్తవులు ఎస్‌టీలు ఎందుకు అవుతారు? ఇప్పుడు దేశంలో వినవస్తున్న ప్రశ్న ఇది. ఇదే ఈశాన్య భారత క్రైస్తవులకు వర్తిస్తుంది. ఒకవేళ పేదరికమే ఎస్‌టీ హోదాకు ప్రమాణమైతే కొండ ప్రాంతాల వారికంటే మెయితీలలోనే పేదలు ఎక్కువ. నిజానికి మణిపూర్ హింసాకాండ చరిత్రను పరిశీలిస్తే కుకీలదే ఎక్కువ పాత్ర కనిపిస్తుంది. 1990లో జరిగిన కుకీ-నాగా ఘర్షణలలో అప్పటిదాకా మోరేలో అధిక సంఖ్యాకులుగా ఉన్న నాగాలను తరిమేసి కుకీలు ఆధిపత్యం సాధించారు. దీని ఫలితంగా అక్కడ నివసిస్తున్న తమిళ హిందువులు బలైపోయారు. ఇప్పుడూ అదే జరిగింది. కుకీల హిందూ వ్యతిరేకత ఇక్కడే కాదు, త్రిపురలోని జంపుయి కొండలలో కూడా కనిపిస్తుంది. అక్కడ ఉన్న బెహింగ్ శివ్ ఆలయాన్ని క్రైస్తవ మిజోలతో కలసి కుకీలు 1997లో కూల్చారు. ఈ ఆలయానికి సాంస్కృతికంగా చాలా చరిత్ర ఉంది. ఈ ఆలయాన్ని కూల్చడమంటే హిందూ జీవన జాడలు నిర్మూలించే ఉద్దేశమేనన్న అభిప్రాయం వచ్చింది. పైగా ఈ ఆలయాన్ని పునరుద్ధరించడానికి తరువాత విశ్వ హిందూ పరిషత్, బజ్రంగ్ దళ్ చేసిన ప్రయత్నాలను

క్రైస్తవ మిషనరీలు సాగనివ్వలేదు. ఆ విధంగా ఈశాన్య భారతంలోని వేర్పాటువాద శక్తులకూ, మిషనరీలకూ ఉన్న చీకటిబంధం తెలుసుకోవచ్చు. పైగా 1901 నుంచి 2022 వరకు పరిశీలిస్తే కుకీల జనాభాలో పెరుగుదల మెయితీ, నాగా జనాభాలో తరుగుదల కనిపిస్తుంది.

నరేంద్ర మోదీ ప్రభుత్వం ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిపెట్టింది. అక్కడి తెగల మధ్య చిరకాలంగా ఉన్న ఘర్షణలకు పరిష్కారాలు వెతకడం ఇందులో భాగమే. ఇవి చాలావరకూ ఫలించాయి. ఇక్కడి రాష్ట్రాల ప్రజలు పార్లమెంట్‌, అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీనీ, ఆ పార్టీ ఉన్న సంకీర్ణ కూటమినీ బలపరచడం గమనించవచ్చు. ఈ ప్రయత్నాలు కొన్ని శక్తులకు నచ్చడం లేదు.

## అపనమ్మకంతోనే దాడులు

ప్రస్తుత సంక్షోభం అక్కడి తెగల మధ్య ఉన్న సంక్లిష్టమైన సంబంధాలను మరోసారి పట్టి



చూపుతోంది. రాజధాని ఇంఫాల్‌ లోయలో ఉండే మెయితీలకు, కొండల్లో ఉండే కుకీలు, నాగాలకు మధ్య ఘర్షణలు కొత్తగా వచ్చినవి కావు. మణిపూర్‌ రాష్ట్రంలో 80 శాతానికి పైగా పర్వత ప్రాంతమే ఉంటుంది. ఇక్కడ నివసించే జనం 20 శాతంలోపే. వీరికి షెడ్యూల్డ్‌ తెగల హోదా ఉంది. వీరికి పర్వత ప్రాంతాలతో పాటు లోయలోని భూమిపై కూడా హక్కు ఉంది. కానీ జనాభాపరంగా 80 శాతం ఉన్న మెయితీలు 20 శాతం భూభాగానికే పరిమిత మయ్యారు. తమకు గతంలో ఉన్న షెడ్యూల్డ్‌ తెగల హోదాను పునరుద్ధరిస్తే పర్వత ప్రాంతాల్లో కూడా నివాసం ఏర్పరచుకోవచ్చని భావిస్తున్నారు.

మెయితీలకు షెడ్యూల్డ్‌ తెగల హోదా ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని మణిపూర్‌ హైకోర్ట్‌ ఇచ్చిన ఆదేశాల తర్వాత దీన్ని బలంగా వ్యతిరేకిస్తున్న కుకీలు ఆందోళనలకు దిగారు. మెయితీలపై, వారి ఆస్తులపై దాడులు చేపట్టారు. ప్రతిగా మెయితీలు ఎదురుదాడికి దిగారు. ఈ ఘర్షణల్లో ఇళ్లు, వ్యాపారాలతో పాటు ప్రార్థనాలయాలు కూడా ధ్వంసమయ్యాయి. ఇందులో చర్చిలతో పాటు దేవాలయాలు కూడా ఉన్నాయి. ఇంఫాల్‌కి చెందిన కేంద్ర మంత్రి ఇంటిని కూడా అల్లరిమూకలు వదిలిపెట్టలేదు. మణిపూర్‌ హింసకు సంబంధించి దాఖలైన పిటిషన్లను భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్‌ డీవై చంద్రచూడ్‌, జస్టిస్‌ పీఎస్‌ నరసింహ నేతృత్వంలోని ధర్మాసనం విచారించింది. ఆ హింసపై అత్యున్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. హింసను మరింత పెంచేం దుకు తమను వాడుకోవద్దని ధర్మాసనం కోరింది. ప్రభుత్వం చేపట్టిన చర్యల్ని తాము పర్యవేక్షిస్తామని, మరిన్ని చర్యలు అవసరమైతే తగిన ఆదేశాలు జారీ చేస్తామని స్పష్టం చేసింది. ఇంఫాల్‌ ఈస్ట్‌, ఇంఫాల్‌ వెస్ట్‌ జిల్లాల్లోనే హింస అధికంగా జరిగిందని, ఈ ప్రాంతాల్లోనే 5 వేలకు పైగా ఘర్షణలు చోటు చేసుకున్నాయని రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. మరణాలు కూడా ఈ జిల్లాల్లోనే అధికంగా చోటు చేసుకోవడంతో, సమస్యాత్మక ప్రాంతాల్లో పోలీసులు భారీగా మోహరించి, శాంతి భద్రతలను కాపాడినట్లు తెలిపింది. 124 పారామిలటరీ బలగాలు, 184 సైనిక బలగాలను రంగంలోకి దించినట్లు చెప్పింది.

## ఫలించని శాంతి ప్రయత్నాలు

అల్లర్లు మొదలైన తర్వాత కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఇంఫాల్‌ వెళ్లారు. వివిధ తెగల నాయకు లతో చర్చించి, శాంతియుత వాతావరణం ఏర్పడేందుకు ప్రయత్నించారు. సమస్య పరిష్కారం కోసం గౌహతి హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్‌ అజయ్‌ లాంబా నేతృత్వంలో ముగ్గురు సభ్యుల ధర్మాసనం ఏర్పాటు చేశారు. సంక్షోభానికి కారణా లను కనుక్కోవడం, ఎవరి బాధ్యత ఏమిటో తేల్చడం ఈ కమిటీ ఉద్దేశం. కానీ రాష్ట్ర గవర్నర్‌ అనసూయ ఉయికీ నేతృత్వంలో 51 మందితో ఒక శాంతి సంఘం ఏర్పాటు చేసే ప్రయత్నానికి అవరోధాలు ఏర్పడ్డాయి. కమిటీ కోసం ఎంపిక చేసిన సభ్యులు క్రమంగా వెనక్కి తగ్గుతున్నారు. రాజకీయ ప్రమేయం ఉన్నవారు ఎక్కువవుతున్నందుకే తప్పుకున్నామని వారు చెబుతున్నారు. కమిటీలోని కుకీ సభ్యులు ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్‌ చేరికపై అభ్యంతరం వ్యక్తం చేశారు. సమస్య పరిష్కారం కన్నా బీరేన్‌ సింగ్‌ను పదవి నుంచి తప్పించాలనే ఆచరణ సాధ్యం కాని డిమాండ్‌ను వారు చేశారు.

## తటస్థంగా ఉన్న నాగాలు

మెయితీల్లో అధికశాతం తమకూ షెడ్యూల్డ్‌ తెగల గుర్తింపును కాంక్షిస్తున్నారు. కుకీలతో పాటు నాగాలూ దీన్ని వ్యతిరేకిస్తున్నారు. మెయితీలకు వ్యతిరేకంగా కుకీలు హింసాత్మక ఘటనలకు పాల్పడ్డా నాగాలు సంయమనంతో ఉన్నారు. ముఖ్యంగా మే 3న నిర్వహించిన ర్యాలీలో నాగాలు హద్దు మీరలేదు. కుకీలు మాత్రం చురాచంద్రపూర్‌ జిల్లాలో మెయితీ లున్న ప్రాంతాలపై దాడులు చేసి విధ్వంసానికి పాల్పడ్డారు. కుకీల ఒక యుద్ధస్మారక చిహ్నాన్ని మెయితీలు తగలబెట్టేశారన్న వదంతులతో ఈ విధ్వంసం జరిగింది. మెయితీలపై కలిసి యుద్ధం చేద్దామని కుకీలు పిలుపునిచ్చినా, నాగాలు ప్రస్తుతా నికి తటస్థంగానే ఉన్నారు. జూన్‌ 9న రాష్ట్రానికి చెందిన పదిమంది నాగా ఎమ్మెల్యేలు సంప్రదింపుల కోసం అమిత్‌ షాను కలిశారు. రాష్ట్రంలో సాధారణ పరిస్థితులు నెలకొల్పేందుకు తమ వంతు సాయం అందిస్తామని హామీ కూడా ఇచ్చారు. అయితే కుకీల కోసం ప్రత్యేక పరిపాలన వ్యవస్థను ఏర్పాటు చేయా లన్న ప్రతిపాదనను వారు తీసుకురావడం గమ నార్హం. దీనికోసం నాగాల భూముల జోలికి మాత్రం రావద్దని వీరు కోరారు.

మణిపూర్‌లోని పర్వతప్రాంత జిల్లాల్లో కుకీ గ్రామాలు విస్తరించి ఉన్నాయి. నాగాలు కూడా చురాచంద్రపూర్‌ మినహా మిగిలిన పర్వతప్రాంత జిల్లాలను తమ మూల నివాసంగా భావిస్తారు. యునైటెడ్‌ నాగా కౌన్సిల్‌ 1990లో కుకీ గ్రామాలను ఖాళీ చేయించాలని నిర్ణయించింది. నాగాల దృష్టిలో కుకీలు తమ గ్రామాల్లో ఉంటున్న కిరాయిదారులు. అప్పుడు ఇరు తెగలకు మధ్య జరిగిన ఘర్షణల్లో 800 మంది ప్రాణాలు కోల్పోయారు. ప్రస్తుతం నాగాల వైఖరితో కుకీలు గుర్రుగా ఉన్నారు. అయితే, కుకీలతో కలిసిరాకున్నా, మెయితీలతో నాగాలకు భేదాభిప్రాయాలు లేవని భావించడానికి వీలులేదు.

## దెబ్బతిన్న సమతౌల్యం

మణిపూర్‌ చిన్న రాష్ట్రం అయినా 33 తెగలు, 190 భాషలను చూడవచ్చు. అయితే అధికారిక భాషగా మెయితీనే ఉపయోగిస్తారు. ఇక్కడి తెగలన్నీ రాష్ట్రం పేరుకు తగ్గట్లే మణిహారంగా కలిసి మెలిసి జీవిస్తూ వచ్చారు. అనేక సంస్కృతుల సమాహారం అయినా ఆహారం, జీవన శైలి దాదాపు ఒకటే. కొన్ని

దశాబ్దాలుగా తెగల మధ్య పోరాటాలు జరుగుతున్నాయి. కొన్ని వేర్పాటువాద శక్తులు ఈ దూరాన్ని పెంచుతూ వచ్చాయి. మణిపూర్‌కు కాంగ్లీపాక్ అనే పేరు కూడా ఉంది. ఈ పేరును వీరు ప్రధానంగా ఉపయోగిస్తుంటారు.

మణిపూర్‌లో 1961నాటికి హిందూ జనాభా 62 శాతం కాగా, ప్రస్తుతం 41 శాతానికి తగ్గింది. ఇదే సమయంలో క్రైస్తవ జనాభా 19 శాతం నుంచి 41 శాతానికి పెరిగింది. బ్రిటిష్ వారి కాలం నుంచి అంతర్జాతీయంగా సాగించిన ప్రయత్నాలు ఇక్కడి సమతౌల్యాన్ని దెబ్బతీస్తూ వచ్చాయి.

మణిపూర్ జనాభాలో ప్రధాన తెగ అయిన మెయితీలు 53 శాతం వరకూ ఉంటారు. నాగాలు 24 శాతం ఉంటే, కుకీ/జో (చిన్ కుకీ మిజో)లు 16 శాతం ఉంటారు. వీరు కాకుండా తంగ్‌ఖుల్, కబుయి, పైట్, హ్మార్, కచా నాగా, వైఫుయ్, ఐమోల్, అనల్, చిరు, ఛోతే, గాంగ్టే, ఇన్‌పుయ్, హ్మార్, ఖరం, ఖోయిబు, కోయిరావ్, కోమ్, లామ్‌కాంగ్, లియాంగ్‌మై, మావో, మారాం, మారింగ్, మేట్, మోన్‌సాంగ్, మోయోన్ వంటి గుర్తింపు పొందిన తెగలు ఉన్నాయి. పైటే, పౌమై, పురుమ్, రాల్టే, రోంగ్‌మీ (కబుయి), సిమ్టే, సుహ్తే, తంగ్‌ఖుల్, తారావో, థాడౌ, తంగల్, వైఫే, జెమ్, జౌ తెగలు కూడా ఉన్నాయి. ఇంకా నేపాలీలు, బెంగాలీలు, తమిళులే కాక మార్వాడీలు గణనీయమైన సంఖ్యలో నివసిస్తున్నారు. మణిపూర్‌లో మెయితీలు, నాగాలు మాత్రమే మూలవాసులు అన్న వాదన గమనార్హం. తర్వాత కాలంలో కుకీలు ఈ రాష్ట్రంలోకి చొరబడుతూ వచ్చారు. ముఖ్యంగా పొరుగున ఉన్న మయన్మార్ నుంచి అత్యధికంగా రాష్ట్రంలోకి ప్రవేశించారు. ఇప్పటికీ చొరబాట్లు కొనసాగుతున్నాయి.

**వేర్పాటువాద చరిత్ర**

మణిపూర్‌తో తెగల మధ్య హింసకు, వేర్పాటువాద శక్తులకు సుదీర్ఘ చరిత్ర ఉంది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మణిపూర్ సంస్థానం భారతదేశంలో విలీనమైంది. దీన్ని వ్యతిరేకిస్తూ 1964లో యునైటెడ్ నేషనల్ లిబరేషన్ ఫ్రంట్ (యుఎన్‌ఎల్‌ఎఫ్) ఏర్పడింది. ఇదే మొదటి తిరుగుబాటు ముఠా. భారత్ నుంచి మణిపూర్‌ను వేరు చేసి ప్రత్యేక దేశంగా ఏర్పరచాలన్నది దీని లక్ష్యం. పీపుల్స్ రివల్యూషనరీ పార్టీ ఆఫ్ కాంగ్లీపాక్ (పీఆర్‌ఈపీఏకే) 1977లో ఏర్పడగా, పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ (పీఎల్‌ఏ)ని 1978లో స్థాపించారు. ఈ సంస్థకు చైనా నుంచి ఆయుధాలు అందడంతో పాటు, శిక్షణ ఇచ్చారని నిఘా వర్గాలు గుర్తించాయి. కాంగ్లీపాక్ కమ్యూనిస్ట్ పార్టీ(కెసిపి) 1980లో ఏర్పడింది.

ఈ సంస్థలు చీలికలు పేలికలుగా మారి, మరి కొన్ని కొత్తవి పుట్టుకొచ్చాయి. అవే- రివల్యూషనరీ




పీపుల్స్ ఫ్రంట్ (ఆర్‌పీఎఫ్), మణిపూర్ లిబరేషన్ ఫ్రంట్ ఆర్మీ (ఎఎల్‌ఎఫ్‌ఏ ), కాంగ్లీ యావోల్ కాన్నలుప్ (కేవైకేఎల్), రివల్యూషనరీ జాయింట్ కమిటీ (ఆర్‌కేసీ), కాంగ్లీపాక్ కమ్యూనిస్ట్ పార్టీ (కేసీపి), పీపుల్స్ యునైటెడ్ లిబరేషన్ ఫ్రంట్ (పీయూఎల్‌ఎఫ్), మణిపూర్ నాగా పీపుల్ ఫ్రంట్ (ఎంఎన్‌పీఫ్), నేషనల్ సోషలిస్ట్ కౌన్సిల్ ఆఫ్ నాగాలాండ్ (ఎన్‌ఎస్‌సీఎన్-కే), నేషనల్ సోషలిస్ట్ కౌన్సిల్ ఆఫ్ నాగాలాండ్ (ఎన్‌ఎస్‌సీఎన్-ఐ/ఎం), యునైటెడ్ కుకీ లిబరేషన్ ఫ్రంట్ (యూకేఎల్‌ఎఫ్), కుకీ నేషనల్ ఫ్రంట్ (కేఎన్‌ఎఫ్), కుకీ నేషనల్ ఆర్మీ (కేఎన్‌ఏ), కుకీ డిఫెన్స్ ఫోర్స్ (కేడీఎఫ్), కుకీ డెమోక్రటిక్ మూవ్‌మెంట్ (కేడీఎం), కుకీ నేషనల్ ఆర్గనైజేషన్ (కేఎన్‌ఓ), కుకీ సెక్యూరిటీ ఫోర్స్ (కేఎస్‌ఎఫ్), చిన్ కుకి రివల్యూషనరీ ఫ్రంట్ (సీకేఆర్‌ఎఫ్), కోమ్ రెమ్ పీపుల్స్ కన్వెన్షన్ (కేఆర్‌పీసీ), జోమీ రివల్యూషనరీ వాలంటీర్స్ (జడ్‌ఆర్‌వీ) ఉన్నాయి. ఈ తిరుగుబాటు గ్రూపుల్లో కొన్ని స్వాతంత్ర్యం కోరుతుంటే, కొన్ని తమ తెగలకు ప్రత్యేక రాష్ట్రం కావాలంటున్నాయి. నాగాలు మణిపూర్‌లో కొంత భాగం విడదీసి నాగాలాండ్‌తో కలపాలంటున్నారు. లేదా నాగాలిమ్ పేరుతో మరో రాష్ట్రం ఇవ్వాలంటున్నారు.

మణిపూర్‌లోని ఈ తిరుగుబాటు మూకలు బ్యాంకు దోపిడీలతో పాటు, పోలీసులపై, ప్రభుత్వ భవనాలు, ఆస్తులపై ఎన్నో దాడులు జరిపాయి. తెగల మధ్య ఏర్పడ్డ ఘర్షణల్లో వేలాది మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. కొన్ని తెగలవారు పొరుగు రాష్ట్రాలకు పారిపోయారు. కుకీల దాడుల కారణంగా రియాంగ్-చక్మాలు రెండు తరాల కింద త్రిపురకు పారిపోయి అక్కడి శరణార్థ శిబిరాల్లో గడుపుతున్నారు.

**పాక్షింగానే ఫలించిన ప్రయత్నాలు**

మణిపూర్‌లో వేర్పాటువాద శక్తుల హింసను నివారించేందుకు కేంద్ర ప్రభుత్వం సాయుధ దళాలకు ప్రత్యేక అధికారాలు కల్పించే చట్టం (ఏఎఫ్‌ఎస్‌పీఏ) అమలు చేసింది. ఈ చట్టానికి ఉన్న అపరిమిత అధికారాల కారణంగా హింసాత్మక కార్యకలాపాలు తగ్గాయి. అయితే ఏఎఫ్‌ఎస్‌పీఏ ఎత్తివేయాలంటూ కొన్ని సంస్థలు, వ్యక్తులు పోరాటాలు సాగిస్తూ వచ్చిన విషయం తెలిసిందే. ముఖ్యంగా ఇరోమ్ షర్మిలా చాను ఏళ్ల తరబడి సాగించిన నిరాహార దీక్ష ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. వాస్తవ పరిస్థితిని అర్థం చేసుకొని ఆమె దీక్షను విరమించక తప్పలేదు. ఇంత చేసినా ఆమె ఎన్నికల్లో నిలబడితే ఘోరంగా ఓడిపోయింది. అంటే, అక్కడి ప్రజలు ఇరోమ్ పోరాటాన్ని గుర్తించ లేదని అర్థంచేసుకోవాలా?

మణిపూర్‌లో శాంతిని నెలకొల్పేందుకు కేంద్ర ప్రభుత్వం రెండు దశాబ్దాలుగా చేస్తున్న ప్రయత్నాలు ఒక కొలిక్కి వచ్చాయి. 2005లో కుకీ నేషనల్ ఆర్గనైజేషన్ (కేఎన్‌ఓ) భారత సైన్యంతో కలిసి సస్పెన్షన్ ఆఫ్ ఆపరేషన్స్ (ఎస్‌ఓఓ)పై సంతకం చేసింది. తర్వాత 2008లో కేఎన్‌ఓకు కేంద్ర, రాష్ట్రాలతో కలిపి త్రైపాక్షిక ఒప్పందం కుదిరింది. అయితే ఈ ఒప్పందాలేవీ నిలవడం లేదు. వేర్పాటువాద శక్తులు యథేచ్ఛగా తమ కార్యకలాపాలు కొనసాగిస్తున్నాయి.

ముఖ్యంగా మయన్మార్‌లో సైనిక తిరుగుబాటు తర్వాత అక్కడి నుంచి వేలాది మంది కుకీ-చిన్ శరణార్థులు మణిపూర్‌లోకి ప్రవేశించారు. వీరికి స్థానిక కుకీలు అండగా నిలిచారు. వీరంతా అటవీ ప్రాంతాలను ఆక్రమించి, గంజాయి సాగు చేయడం ఆందోళనలకు దారి తీసింది. వీరికి వేర్పాటువాద గ్రూపులు అండ ఉంది. ఆక్రమణదారులను అడ్డుకునేందుకు మణిపూర్ సీఎం బీరేన్ సింగ్ చేసిన ప్రయత్నాలను వీరు వ్యతిరేస్తున్నారు. తాజాగా మెయితీలకు ఎస్సీ హోదా కల్పించే అంశం తెర మీదకు రావడంతో వేర్పాటువాద శక్తులు రెచ్చి పోయేందుకు అవకాశం ఏర్పడింది.


**వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్**

ఆవేశం అనర్థదాయకం. దాన్ని కుటుంబం మీద చూపడం ఘోరాతి ఘోరం. కుటుంబమన్నాక కొరతలూ, కలతలూ మామూలే. వాటిని పరిష్కరించుకోవడం మాని, విపరీత ఉక్రోషాన్ని అదుపుచేసుకునే ప్రయత్నమైనా ఆరంభించని వ్యక్తులు...ముఖ్యంగా తండ్రి తన లోపలి క్రోధాన్ని పిల్లలమీద చూపిస్తే? పసిప్రాణాలు క్షణాల్లో గాలిలో కలిసిపోతున్నాయి. కలహాలతో ఎటువంటి సంబంధమూ లేని, ఏ పాపమూ ఎరుగని, ముక్కుపచ్చలారని బాలలు విగత జీవులుగా మారుతున్నారు. తెలుగునాట ఖమ్మం ప్రాంతంలోని ఇటీవలి సంఘటన గురించి చదువుతుంటే / వింటుంటే / అనంతర దృశ్యాలు ప్రసార మాధ్యమాల్లో చూస్తుంటే – గుండెలు అదిరిపోతున్నాయి. గ్రామంలోని దంపతుల మధ్య తరచూ గొడవలు జరుగుతుండేవి. అవి మరింత ముదిరిన స్థితిలో, కన్నతండ్రి దారుణానికి ఒడిగట్టాడు. భార్యమీద పగతో సంతానం ఉసురు తీసేశాడు! నిండా పదేళ్లయినా లేని బాబును, పాపను గొంతు నులిమి చంపి, దుప్పట్లో మూటకట్టి, ఇంటికి తాళం వేసి ఉడాయించాడు. వాళ్లని అంత కర్కశంగా చంపినవాడు తండ్రి ఎలా అవుతాడు? 'ఆడపిల్లని బంగారంలా చూసుకుంటా' అని ఒకప్పుడు చెప్పినవాడే.... ఆ పిల్ల గొంతు నొక్కడం ఏమిటి? ఈ జంట హత్యల కేసు పరిశోధనకు వచ్చిన శిక్షణ ఐపీఎస్ అధికారి మాటలు కటిక చేదు నిజాల్ని బయటపెడుతున్నాయి. పసిబిడ్డల ప్రాణాల్ని నిష్కారణంగా తీసేయడం, అదేమంటే...'క్షణిక ఉద్రేకానికి లోనై చేశా' అనడం హంతకులకు పరిపాటి మాటగా మారింది. పిల్లలను కసురుకునేందుకే నోరు రాదు తల్లిదండ్రులకి. అటువంటిది పిల్లల గొంతు నులిమేసి దుప్పట్లో చుట్టేయడమంటే...అది కరడు గట్టిన నేరగాడి పని. అంతేకానీ, తండ్రి చేసేది కానే కాదు. నిస్సహాయ పరిస్థితి కనుకే, ఆ పిల్లలిద్దరు తమను తాము కాపాడుకో లేకపోయారు. 'జన్మనిచ్చింది మేమే, జీవం తీసేదీ మేమే' అనే వాళ్లకు కఠినాతి కఠిన శిక్షలు పడి తీరాల్సిందేనని చెప్తున్నప్పుడు దర్యాప్తు అధికారుల స్వరం ఎంతో ఎంతో బలంగా వినిపించింది. ఇటువంటి నేరసంఘటనల పూర్వాపరాలు, మూల కారణాలను శాస్త్రీయంగా పరిశీలించినప్పుడు మనకు అనిపించేదొక్కటే – శిక్షల విధింపు ఎలా ఉండాలంటే... నేరగాడిని అణువణువునా వణికించాలి, మరెవ్వరూ ఇకముందు ఆ తరహా ఆలోచన చేసేందుకే గజగజలాడేంతగా శిక్షలుండాలి!



# కంటి రెప్పే కాటేస్తే....!!

హింస నానా రకాలు. ఏ రూపంలో ఉన్నా, అది రాక్షసత్వమే! పౌరులెవరినైనా పీడించినా, హింసించి ప్రాణం తీసినా అది మహానేరం. క్రోధం, క్షణికావేశం అనేవి మొత్తం మానవ జాతికే శత్రువులు. సాటి మనిషే క్రూరంగా ప్రాణాల్ని హరించే స్థితిలో ఉంటే పసిపిల్లలు ఏం చేయగలరు? కంటి రెప్పలా కాపాడాల్సిన తండ్రే నిండు ప్రాణాల్ని చుట్ట చుట్టేస్తుంటే మానవత ఏమైపోయినట్లు? అందులో బాలికల స్థితి! తల్లిగర్భంలో ఉన్నప్పటి నుంచి జీవితయాత్ర ముగిసే వరకూ అమ్మాయిలకు అడుగడుగునా కడగండ్లేనా! ఈ ఘాటు ప్రశ్నలకు దీటు సమాధానాలు ఎక్కడా లభించవిప్పుడు. అసలు బాలల హక్కులకే దిక్కులేకుండా పోయింది. ఈ నేరాలు, ఘోరాలు, దారుణాల్లో సమాజంలోని చాలామందికి ఎంతో కొంత భాగం ఉన్నట్లే! ఇవి బాలికల హక్కుల పరిరక్షణ జాతీయ సంఘం బాధ్యుల మాటలు / హెచ్చరికలు. బడి చదువులతో రోజులు గడపాల్సిన పిల్లలు హతులవడం ఏ విధమైన సంస్కృతి? ఈమధ్య వెలుగు చూసిన ఈ నేర సంఘటనలోనూ, ఆ హంతక తండ్రి సాయంత్రం వేళ పాఠశాలకు వెళ్లాడు. ఒకటో తరగతి, మూడోతరగతి చదువు తున్న చిన్నారులను ఇంటికి తీసుకు వచ్చాడు. కాసేపట్లోనే – నేరం. నేరగాడు పరారీ! అనుమానించి ఆ ఇంటి తాళాన్ని పగలగొట్టి లోపల చూసిన తర్వాతనే... పైశాచికత్వం బయటపడింది.



**లెక్కలేనన్ని చట్టాలున్నా....**


చట్ట ప్రకారం శిక్షల విధింపులకు ఎలాంటి ఢోకా లేదు. ముఖ్యంగా పిల్లల్ని హింసిస్తే, శారీరకంగా బాధిస్తే కనీసం మూడేళ్ల కఠిన కారాగార శిక్ష! చట్టనిబంధనల్లో మార్పులు చేర్పులు గతంలో అనేకం జరిగాయి. అలా అని చట్టాల రూపకల్పన, సవరణ, సంస్కరణల దశలతోనే ప్రభుత్వ బాధ్యతలు తీరవు. నిబంధనల సక్రమ అమలు, దృఢతర ఆచరణతోనే పిల్లలకు రక్షణ కలుగుతుందని సంబంధిత సంఘాలు ఘోషిస్తున్నాయి. భద్రత పొందడం బాలబాలికల ప్రాథమిక హక్కు. దానికి పూర్తి స్థాయి పరిరక్షణ చేకూర్చడం ప్రభుత్వాల బాధ్యత. చిన్నారులకు విద్య, వైద్యం, ఆహారం, సంరక్షణ.. అన్నీ నిత్యావసరాలే. వాటి కల్పన బాధ్యతల నుంచి పెద్దలెవరూ తప్పించుకోలేరు. అమ్మానాన్నలు అసలు తప్పించుకోలేరు. బాలబాలికల సంక్షేమానికి సంబంధించి, ఐక్యరాజ్య సమితిలో విభాగముంది. 'హాయిగా బతికేందుకు ప్రతి పిల్ల(వాడి)కీ హక్కుంది' అన్నదే ఆ అధ్యయన శాఖ నినాదం, విధానం. అదే హక్కును తాను పరిరక్షిస్తూ; మరెవ్వరూ కాలరాయకుండా చూడటమే, ఆ విధంగా ముందుకు కొనసాగితేనే ప్రజా ప్రభుత్వం అనిపించుకుంటుంది. ప్రత్యేకించి ఆడపిల్లలకు పుట్టుకతో వచ్చిన హక్కులను కాపాడితేనే, అది శాంతియుత దేశమవుతుంది. గర్భంలో ఉండగానే ఆడశిశువును తొలగించడం, బాల్యంలోనే పెళ్లిచేసి బండెడు భారాన్ని మోపడం శిక్షార్హ నేరాలు.



పాఠశాలకు పంపకుండా ఇంటా బయటా చాకిరీ చేయించడం, సకాలంలో సరైన చికిత్స అందకుండా చేయడం కూడా దారుణ నేరాలే. అఘాయిత్యం, లైంగిక వేధింపులు, హింస, అక్రమ రవాణా అమ్మా యిలకు ఎదురైతే వాటి కారకులను శిక్షించకపోడమూ పెద్ద నేరమే. ఈ అంశాల్ని ప్రభుత్వాలు ఎంత త్వరగా తెలుసుకొని వ్యవహరిస్తే అంత ఉత్తమమని చట్ట నిబంధనలు తేటతెల్లం చేస్తూ వస్తున్నాయి. సంక్షేమమనేది నినదిస్తే రాదు, ఆచరణకు తెస్తే వస్తుంది.

**దీపాల్ని ఆర్పవద్దు**

ఇల్లు, పిల్లలు, కుటుంబం. ఇదే స్వర్గసమానం. వీటిని మించింది మరేదీ ఉండదు. పసివారి జీవన స్థితిగతులన్నింటినీ ఎప్పటికప్పుడు అంచనావేసే 'సేవ్ ది చిల్డ్రన్' సంస్థ ప్రకారం-తల్లి గర్భమే మృత్యు పీఠంగా మారిన ఆడ శిశువుల సంఖ్య ఇప్పుడు పలు రెట్లు పెరిగింది. వేలాది పసిరూపాలు అమ్మ కడుపు లోనే కడతేరుతుంటే, ఎలాగో బతికి బయటపడిన పాపల ఉసురును తండ్రులే తీసేస్తున్నారు.




**జంధ్యాల శరత్‌బాబు**
సీనియర్ జర్నలిస్ట్


ఇంతకుమించిన నేరాతినేరం, ఘోరాతిఘోరం, దారుణాతి దారుణం ఇంకేదైనా ఉంటుందా? 'జాతి ఆశలకు పిల్లలే ప్రతి రూపాలు. వాళ్లు మరణించే పరిస్థితులు నెలకొంటే, పాలకులకు అవే పెను సవాళ్లు' అని అమెరికా ఒకప్పటి అధ్యక్షుడు ఐసెన్ హోవర్ అన్నారు. 'జాతి వికాసం, బాలల దరహాసం' రెండూ ఒకటే అనేవారు. ఎటువంటి వైపరీత్యం, విపత్కర వాతావరణం ఎదురైనా, జాతి తన శిశు సంపదను కోల్పోకుండా జాగ్రత్తపడాలి. వారిని అన్ని విధాలా పరిరక్షించుకోవాలన్న స్పృహ కలిగి ఉండాలి. అప్పుడు మాత్రమే ఆశించిన ఫలితాలు నెరవేరతాయి. వీటన్నింటినీ పరిగణనలోకి తీసుకున్నప్పుడు, బాలికల సంరక్షణ ఎంత అత్యవసరమో పూర్తిగా అవగతమ వుతుంది.

బాలల పురోభివృద్ధే ప్రభుత్వాల విధి. అమూల్య బాల్యానికి అండదండగా నిలుస్తామంటూ ఐరాస ఇదివరకే బాలల హక్కుల ప్రకటనను వెలువ రించింది. ప్రపంచ దేశాల ఒప్పంద పత్రం లోని 54 అధికరణలు బాలబాలికల హక్కులు, వాటిని అమలుచేయాల్సిన విధానాల్ని విశదీక రిస్తున్నాయి. అదే విధంగా మన భారత రాజ్యాంగం లోని అనేక అధికరణలతోపాటు వివిధ చట్ట నిబంధనలు దేశవ్యాప్తంగా పిల్లలకు కల్పించాల్సిన ఆలంబన, సామాజిక భద్రతపరంగా అంశాల వారీ వివరా లందిస్తున్నాయి. ఇంట్లో అనేకమంది బాలలు, హింస, దాడి, వేధింపుల బారినపడి, చివరికి తండ్రుల దురాగతాలకు బలైన ఉదంతాలు ఎన్నో. కుటుంబ కలహాలతో పిల్లలను చంపి...' అని వార్తలు వచ్చిన ప్రతిసారీ మానవతా సౌధం కుప్పకూలినట్లే!

**మాటలు కాదు; చేతలు కావాలి**

'బాలల పరంగా ప్రభుత్వాలు కనబరచాల్సిన ఆదరణ పూర్వక రక్షణలు కేవలం హామీలుగానే ఉండి పోతున్నాయి. అవి దస్త్రాల్లో మగ్గిపోతున్నాయే తప్ప ఆచరణకు రావడం లేదు'..ఈ ఆవేదన బాలల హక్కుల నేత కైలాస్ సత్యార్థిది. 'బాల్యాన్ని కాపాడండి' అంటూ 1980ల లోనే భేరీ మోగించారాయన. మగపిల్లలు, ఆడపిల్లల హక్కుల పరిరక్షణ కృషిలో తల్లిదండ్రులదే ప్రధాన బాధ్యత. కుటుంబ సభ్యుల లోని ఇతరులు, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సామాజిక సంక్షేమ సంస్థల వారు తమ వంతు విధి నెరవేర్చాల్సి ఉంటుంది.

ఆ మాటకొస్తే, ప్రాణహక్కు పరిరక్షణ ప్రభుత్వంతోనే పూర్తిగా ముడివడి ఉండదు. సంరక్షణ అనేది సంపూర్తిగా ప్రభుత్వేతర సంస్థలకు వర్తించేదీ కాదు. ఉమ్మడి విధి. బాలలను కాపాడటం, కాపాడుకోవడం సామాజికంగా అందరి కర్తవ్యం. హక్కు విలువ తెలిసిన వారెవ్వరూ దాన్ని ఉల్లంఘించి ప్రవర్తించరు. అందునా కన్నవారు. అలాంటిది పసిపిల్లలను, కడుపున పుట్టిన వారినే అంతం చేయడమన్నది ఎంతటి శిక్షకూ అందనంత పైశాచికం (అంతం అనే మాటను ఇక్కడ చాలా వ్యథతో ఉపయోగించాల్సి వస్తోంది). శిశురక్షణకు దేశదేశాల హక్కుల సంరక్షణ సంఘాలు, 'చైల్డ్‌లైన్' వంటి ప్రభుత్వేతర సంస్థలు తమ వంతు ప్రయత్నాలు చేస్తూనే ఉన్నాయి. అన్నింటికీ మించి, బాలబాలికల ప్రాణ పరిరక్షణ హక్కును పాఠ్యాంశంగా సవివరంగా తెలియజేసేంత స్పందన కావాలిప్పుడు. ఇది ప్రభుత్వాల నుంచే రావాలి.

**తస్మాత్ జాగ్రత**

బాలల ప్రాణపరిరక్షణకు జరిగిన కృషి కాస్తంత, జరగాల్సింది కొండంత. గత ఫిబ్రవరిలో కర్ణాటకలోని ఒక వ్యక్తి తన భార్యమీద అనుమానంతో శిశు హత్యకు పాల్పడ్డాడు. రోజూ ఆమెతో గొడవపడే అతడు, ఇంట్లో నుంచి ఒకరోజు పిల్లలిద్దరినీ బయటికి తీసుకెళ్లాడు. గొంతు కోసి పరారయ్యాడు. కట్టుకున్న ఆమెపై లేనిపోని నిందలు మోపి, ఆ ఆగ్రహాగ్ని ఇంకా చల్లారకపోవడంతో సంతానం ఉసురు తీశాడా కర్కోటకుడు! రెండు సంఘట నల్లోనూ ప్రాణాలు కోల్పోయింది ఏ పాపమూ తెలియని పసివాళ్లే. ఇవన్నీ తలచుకుంటుంటే, గుండె మండుతుంది ఎవరికైనా! ప్రాణరక్షణ, హక్కు, కాపాడుకోవడం-ఇవేవీ తెలియని పసిబిడ్డల్ని గొంతునొక్కి / కోసి చంపేయడంతో ఆ నేరతండ్రు లకు ఏమొస్తుందో కానీ... మనిషి తత్వం అనేది మాత్రం మటుమాయమైనట్లే! మానవతా భవంతి నిలువునా కుప్పకూలినట్లే!! ★

# పథకాలపై ప్రేమ –

**ప్రభుత్వం అంటేనే ప్రజల సంక్షేమం కోసం పనిచేయాల్సిన ఒక యంత్రాంగం. ఎన్నికల్లో గెలిచి అధికారాన్ని కైవసం చేసుకున్న రాజకీయ పార్టీకి చెందిన ప్రతినిధులు ప్రజాపాలనను సమర్థవంతంగా నిర్వహించాలి. అయితే ఈ క్రమంలో వారు ప్రజలను ఆకట్టుకునేందుకు, తమ పార్టీపై అభిమానాన్ని పెంపొందింపజేసేందుకు పలు సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టడం, వాటిని అమలుచేయడం సాధారణమే. కానీ, రాష్ట్ర ప్రభుత్వ పరిస్థితిని అంచనా వేయకుండా, ఆర్థిక పరిస్థితిని పరిగణనలోకి తీసుకోకుండా... ఇబ్బడి ముబ్బడిగా ప్రజలకు హామీలు ఇవ్వడం, పథకాలు ప్రారంభించడం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఏమాత్రం మంచిదికాదు. హద్దే లేని హామీలతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ క్షీణించడం ఖాయం. ఇందుకు తాజా ఉదాహరణే తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 'రైతుబంధు' పథకం.**




బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుబంధు పథకాన్ని తన మానసపుత్రికగా చెప్పుకుంటుంటారు. దేశంలోనే కాదు.. ప్రపంచంలోనే ఇలాంటి పథకం ఎక్కడా లేదని, ఎవరికీ కనీసం ఈ దిశగా ఆలోచన కూడా రాలేదని బీఆర్ఎస్ నేతలు గర్వంగా చెప్పుకుంటుంటారు. ఇదే అంశాన్ని ఆ పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో ప్రచారం చేసుకుంటుంటారు. అయితే, వాస్తవ పరిస్థితులు, ఆర్థిక పరమైన పరిస్థితులు ఏంటనే అంశాన్ని అంచనా వేయకుండా గుడ్డిగా కేసీఆర్ ఈ పథకాన్ని మొదలుపెట్టారని, రాష్ట్ర ప్రభుత్వ ఖజానాపై ఈ పథకం వల్ల అత్యధిక భారం పడుతుందని విమర్శకులు ఆదినుంచీ వాదిస్తున్నారు. కానీ, బీఆర్ఎస్ సర్కారు మాత్రం ఎన్ని విమర్శలు వచ్చినా కొట్టిపారేస్తోంది. రైతుబంధు పథకం తెలంగాణలో కొన్నేళ్లుగా కొనసాగుతోంది. వాస్తవానికి గడిచిన ఎన్నికల్లో ఈ పథకం కూడా బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడానికి తోడ్పడిందని చెబుతుంటారు.

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవించిన సమయంలో ఇదొక సంపన్న రాష్ట్రం. తెలంగాణలో తొలి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన కేసీఆర్ స్వయంగా ప్రకటించిన విషయం ఇది. కానీ, యేళ్లు గడిచిన కొద్దీ పరిస్థితులు తారుమారయ్యాయి. ధనిక రాష్ట్రం కాస్తా అప్పుల కుప్పగా మారిందని విపక్షాలు గోల పెడుతున్నాయి. కానీ, ప్రభుత్వం మాత్రం తాననుకున్నది చేసుకుంటూనే ముందుకు వెళ్తోంది. ఈ క్రమంలోనే రైతుబంధు పథకం వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు ఇబ్బందిగా తయారవుతాయని ప్రతిసారీ విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. పైగా, అసలు వ్యవసాయం చేస్తున్న కౌలు రైతులను పక్కనబెట్టి కేవలం భూస్వాములకే రైతుబంధు డబ్బులన్నీ చెందుతున్నా యన్న విమర్శలు మొదటినుంచీ ఉన్నాయి. ఈ విమర్శలు పక్కన బెడితే.. రైతుబంధు లబ్ధిదారుల మధ్య కూడా ప్రభుత్వం చిచ్చు పెడుతోందన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఎందుకంటే కొందరు రైతులకు మాత్రమే రైతుబంధు పథకం డబ్బులు వచ్చి.. వాళ్ల కళ్లముందే మరికొందరు రైతులకు రైతుబంధు డబ్బులు జమ కాకపోవడం అన్నది వారి మధ్య చిచ్చురాజేసే పరిస్థితిని కల్పిస్తోంది. ఈ పరిస్థితులకు నిధుల కొరతే కారణమంటున్నాయి అధికారవర్గాలు. ఫలితంగా రైతులు.. వానలకోసమే కాదు.. రైతుబంధు డబ్బులు తమ అకౌంట్‌లో ఎప్పుడు పడతాయా అన్న ఆశతో ఎదురుచూస్తున్నారు.

అధికారిక లెక్కల ప్రకారం... ఇప్పటివరకు దాదాపు 50శాతం మందికి మాత్రమే రైతుబంధు నిధులు జమ అయ్యాయని చెబుతున్నారు. మరోసగం మంది డబ్బులు ఎప్పుడు వస్తాయా? అని ఎదురు చూపులు చూస్తున్నారు. ఇప్పటివరకు నాలుగైదు ఎకరాల్లోపు భూములు ఉన్నవాళ్ల ఖాతాల్లోకే నగదు బదిలీ జరిగిందంటున్నారు. అంతకంటే ఎక్కువ భూములు ఉన్నవాళ్లకు డబ్బులు జమ కాలేదంటున్నారు. ఖజానాలో కటకట కారణంగా ఆర్థిక శాఖ రైతుబంధు పథకానికి సరిపడా నిధులు సర్దుబాటు చేయలేదని తెలుస్తోంది. ఈ సీజన్‌లో ఇప్పటివరకు 4వేల 378 కోట్ల రూపాయలు రైతుబంధు పథకం కింద అకౌంట్లలో జమ చేశారు. ఇంకా 3వేల 342 కోట్ల రూపాయలు నగదు బదిలీ చేయాల్సి ఉంది. ప్రభుత్వం రైతుబంధు పథకం నిధులు జమ చేస్తున్నట్లు ప్రకటించిన తర్వాత, కొద్దిరోజుల పాటు మాత్రమే ఈ ప్రక్రియ కొనసా గింది. ఆ తర్వాత నగదు బదిలీ నిలిచిపోయింది.

వ్యవసాయంపైనే ఆధారపడిన రైతులు రైతు బంధు డబ్బులు తమ బ్యాంకు ఖాతాలో ఎప్పుడు జమ అవుతాయా? తమ సెల్‌ఫోన్‌కు ఎప్పుడు మెస్సేజ్ వస్తుందా? అని ఎదురు చూస్తున్నారు. మొబైల్‌ఫోన్‌కు మెస్సేజ్ వస్తే చాలు.. డబ్బులు జమ అయిన సమాచారం కావచ్చని చూసుకుంటున్నారు. వర్షాలులేక ఇప్పటికే ఆందోళనలో ఉన్న తరుణంలో రైతుబంధు సాయం చేతికి అందితే కాస్త ఊరట లభిస్తుందన్న ఆశతో వారున్నారు.

ఇప్పుడు రైతుబంధు పథకానికి నిధుల కొరత ఏర్పడిందని చెబుతున్నారు. ఆర్థికశాఖ నుంచి నిధులు సర్దుబాటు చేయకపోవటంతో ట్రెజరీలో బిల్లులు పెండింగ్‌లో పడిపోయాయి. ఖరీఫ్ సీజన్‌కు సంబంధించిన రైతుబంధు నగదు బదిలీని గత జూన్ 26వ తేదీ నుంచి రాష్ట్ర ప్రభుత్వం మొదలుపెట్టింది. తొలిరోజు 22లక్షల 55వేల 81 మంది రైతులకు 642కోట్ల 52లక్షల రూపాయలు బదిలీ చేశారు. రెండో రోజు 16లక్షల 98వేల 957 మంది రైతులకు 1278కోట్ల 60లక్షల రూపాయలు చెల్లించారు. మూడో రోజు 10లక్షల 89 వేలమంది రైతుల ఖాతాల్లో ఒకవెయ్యి 325కోట్ల 24లక్షల రూపాయలు నగదు బదిలీ జరిగింది. అలాగే, నాలుగో రోజు 6లక్షల 64 వేల 717 మంది రైతుల బ్యాంకు అకౌంట్లలో ఒకవెయ్యి 131 కోట్ల రూపాయలు జమచేశారు.

మొత్తం ఈ సీజన్‌లో 7వేల 720 కోట్ల రూపాయలు రైతుబంధు పథకం కింద రైతులకు

సుజాత గోపగోని, 6302164068

# ఖజానాపై లేని కరుణ

పంపిణీ చేయాల్సి ఉండగా.. ఇప్పటివరకు. 4వేల 378 కోట్ల రూపాయలు మాత్రమే రైతులకు చెల్లిం చారు. ఇంకా 3వేల 342 కోట్ల రూపాయలు రైతులకు చెల్లించాల్సి ఉంది. అయితే, ఈ నిధులను కేసీఆర్ ప్రభుత్వం సర్దుబాటు చేయలేకపోతోంది. ఫలితంగా గడిచిన కొద్దిరోజులుగా నగదు బదిలీ నిలిచిపోయింది.

వ్యవసాయ శాఖ నుంచి పంపించిన బిల్లులన్నీ



ట్రెజరీలో పెండింగ్‌లో ఉన్నాయి. ఆర్థిక శాఖ నుంచి నిధులు సర్దుబాటు చేస్తేనే బిల్లులు పాస్ చేసే అవకాశం ఉంటుంది. నిధుల కటకటతో ట్రెజరీ వద్దే ప్రక్రియ నిలిచిపోయింది. దీంతో బిల్లులు ఎప్పుడు పాసవుతాయో అని వ్యవసాయశాఖ అధికారులు, ఖాతాల్లో డబ్బులు ఎప్పుడు జమచేస్తారో నని రైతులు ఎదురుచూస్తున్నారు. మరోవైపు రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. ఇప్పటికే కొందరు రైతులు విత్తనాలు వేయగా మరికొందరు వర్షాలు వస్తేనే నాటుతామని దుక్కులు దున్ని వేచిచూస్తున్నారు.

ఇలాంటి తరుణంలో రైతుబంధు డబ్బులు వస్తే కాస్త ఆసరాగా ఉంటుందని రైతులు అంటున్నారు. మరోవైపు ఉద్యోగులకు వేతనాలు చెల్లించటానికి కూడా నిధులు సర్దుబాటు చేయాల్సి వస్తోంది. గతంలో ప్రతి నెలా ఒకటో తేదీన వేతనాలు చెల్లించే పద్ధతి ఉండేది. ఇప్పుడా పరిస్థితి లేదు. రోజుకో జిల్లా చొప్పున వంతుల వారీగా వేతనాలు చెల్లిస్తు న్నారు. ఇదే సమయంలో రైతుబంధు నగదు బదిలీ కూడా చేయాల్సి రావటంతో రాష్ట్ర ప్రభుత్వానికి నిధులు సమకూర్చడం ఇబ్బందికరంగా మారింది.

**బీఆర్ఎస్‌కు డబుల్ ధమాకా!**

సాధారణంగా రాజకీయ పార్టీలకు కార్యాల యాల నిర్మాణం కోసం ప్రభుత్వం స్థలం కేటా యించడం రివాజుగా వస్తోంది. అయితే, ఒకే రాజకీయ పార్టీకి రెండుచోట్ల పార్టీ ప్రధాన కార్యాలయాలకోసం ప్రభుత్వం స్థలం కేటాయించడం అరుదు. కానీ, తెలంగాణ ప్రభుత్వం మాత్రం అధికార పార్టీ బీఆర్ఎస్ కోసం రెండో కార్యాలయా నికి స్థలం కేటాయించింది. ఇదంతా రహస్యంగా జరిగి పోయింది. బీఆర్ఎస్ పార్టీకి రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో ఇప్పటికే పార్టీ కార్యాలయం ఉన్న ప్పటికీ అత్యంత విలువైన 11 ఎకరాల భూములను మళ్లీ కేటాయించడం అక్రమమని పేర్కొంటూ హైకోర్టులో ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ సంస్థ కార్యదర్శి ఎం.పద్మనాభ రెడ్డి ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు.

రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం కోకాపేట గ్రామంలోని 239, 240 సర్వే నంబర్లలో ఎకరం 50 కోట్ల రూపాయలు విలువచేసే 11 ఎకరాల భూమిని బీఆర్ఎస్ పార్టీకి ప్రభుత్వం కేటాయించిందని పిల్‌లో ఆయన వివరించారు. దీని మార్కెట్ విలువ 500 కోట్లకు పైగా ఉంటుందని, ధరతో సంబంధం లేకుండా ఎకరానికి 3కోట్ల 41లక్షల రూపాయలు చొప్పున బీఆర్ఎస్‌కు కేటాయించడం అన్యాయమని పేర్కొన్నారు. ఈ భూ కేటాయింపునకు సంబంధించిన జీవోగానీ, ఆదేశాలుగానీ ప్రభుత్వ వెబ్‌సైట్‌లలో ఎక్కడా అందు బాటులో లేవని... విషయాన్ని అత్యంత రహస్యంగా నిర్వహించారని... తాము ఎంతో కష్టపడితే ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్‌కు సంబంధించి క్యాబినెట్ ఆమోదించిన ఒక మెమో (సీఎన్. 12425 / ల్యాండ్ అడ్మిన్. 2(2)/ 2023 తేదీ లేదు-అత్యంత రహస్యం) మాత్రం లభించిందని తెలిపారు.


హైదరాబాద్ నగరంలో ఇప్పటికే మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రం, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ రూరల్ డెవలప్ మెంట్ వంటి గొప్ప గొప్ప శిక్షణ సంస్థలు ఉన్నాయని.. ఈ నేపథ్యంలో మానవ వనరుల అభివృద్ధి, శిక్షణ, వ్యక్తిత్వ వికాస కేంద్రం ఏర్పాటుకు బీఆర్ఎస్ పార్టీ 11 ఎకరాల భూమి కేటాయించాల్సిన అవసరం అసలే లేదని పద్మనాభరెడ్డి తన పిటిషన్‌లో పేర్కొన్నారు. తక్కువ ధరకు అత్యంత విలువైన భూమి తీసుకోవాలన్నదే ఈ కేటాయింపు వెనుక ప్రధాన ఉద్దేశమని ఆరోపించారు. హెచ్ఎండీఏ పరిధిలో ఉన్న సదరు భూమిని ప్రభుత్వం తిరిగి తీసుకుని బీఆర్ఎస్ పార్టీకి కేటాయించిందని...అసాధారణంగా కొద్దికాలంలోనే భూకేటాయింపు జరిగి పోయిందని వెల్లడించారు.

బీఆర్ఎస్ పార్టీ ఈ ఏడాది మే 12న జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తు పెట్టుకోగా.. కలెక్టర్ సీసీఎల్ఏకు ప్రతిపాదన పంపారని... మే 17న సీసీఎల్ఏ ప్రభుత్వం ముందు ఉంచిందని... దీనికి ముఖ్య మంత్రి అంగీకరించి మంత్రిమండలి ముందు పెట్టడానికి ఒప్పుకున్నారని... తర్వాత మంత్రివర్గం ఆమోదం తెలిపిందని వివరించారు. నాలుగు నుంచి ఐదు నెలల్లో జరగాల్సిన ప్రక్రియ మొత్తం ఇలా ఐదు రోజుల్లో పూర్తయిందని ఆరోపించారు.

మే చివరి వారంలో ఇక్కడ నిర్మాణాలు చేపట్టేందుకు సీఎం కేసీఆర్ భూమి పూజ కూడా చేశారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీకి బంజారాహిల్స్‌లో పెద్ద కార్యా లయం ఉన్నప్పటికీ, అదనంగా రంగారెడ్డి జిల్లా కార్యాలయానికి 2 ఎకరాలు కేటాయించుకున్నారని.. మరోవైపు అన్ని జిల్లాల్లో పార్టీ కార్యాలయాలకు భూములు కేటాయించుకున్నారని తెలిపారు.

కారుచౌకగా రాజకీయ పార్టీలకు చేసిన భూ కేటాయింపును ఇటీవలే హైకోర్టు కొట్టేసిందని.. ప్రభుత్వ భూమి అంటే ప్రజల భూమి అని... దాన్ని నచ్చిన వారికి ధారాదత్తం చేయడం చెల్లదని సుప్రీం కోర్టు అనేక తీర్పుల్లో ఉద్ఘాటించిందని పిటిషనర్ గుర్తు చేశారు. కావాలంటే బీఆర్ఎస్ పార్టీ బహిరంగ వేలంలో భూములను కొనుగోలు చేసుకోవచ్చన్నారు. ఈ వ్యాజ్యంలో రెవెన్యూ శాఖ, హెచ్ఎండీఏ, సీసీఎల్ఏ, రంగారెడ్డి కలెక్టర్, బీఆర్ఎస్ పార్టీని ప్రతివాదులుగా చేర్చారు.

వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్



వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులు నత్తనడకన సాగుతున్నాయి. ప్రతి జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేస్తామని ఎన్నికల ముందు పాదయాత్రలో జగన్ హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చాక వాటి పట్ల ఆసక్తి చూపించలేదు. ప్రాజెక్టులు అందుబాటులోకి వస్తాయని ఎంతో ఆశగా ఎదురుచూస్తున్న రైతాంగానికి నిరాశ ఎదురైంది. సంక్షేమ పథకాల పేరుతో ప్రభుత్వ ఆదాయాన్ని పంపిణీ చేస్తూ నాలుగేళ్లు గడిపేశారు.చాలా ప్రాజెక్టు పనులు 65 నుంచి 95 శాతం పూర్తయ్యాయి. మిగిలిన పనులకు నోచుకోవడం లేదు. 72 శాతం పూర్తయిన పోలవరం పనుల్లో కదలికలేదు. నాలుగేళ్లలో లక్షల కోట్ల అప్పులు చేసిన వైసీపీ ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులను మాత్రం నిర్లక్ష్యం చేస్తోంది. వంశధార, నాగావళి అనుసంధానం పూర్తికాలేదు. హంద్రీ- నీవా ఎత్తిపోతల ప్రాజెక్టు ద్వారా 10 వేల క్యూసెక్కులు లిఫ్ట్ చేసేలా సమాంతర కాలువ నిర్మిస్తామని పాదయాత్రలో ఇచ్చిన హామీని జగన్ మరచిపోయారు.

# ప్రాజెక్టుల హామీలు

శ్రీశైలం జలాశయం ఎగువన 854 అడుగుల లెవల్‌లో సిద్దేశ్వరం అలుగు నిర్మాణ హామీ ఏమైందో జగన్ చెప్పాలి. వరదలతో అన్నమయ్య ప్రాజెక్టు గేట్లు కొట్టుకుపోయి, ఊళ్లకు ఊళ్లను ముంచేసి రెండేళ్లు గడుస్తున్నా ఆ ప్రాజెక్టును తిరిగి నిర్మించలేదు. ప్రాజెక్టు కోసం రూ.870 కోట్లు కేటాయించి టెండర్లు పిలిచి గుత్తేదారుడికి పనులు అప్పగించినా 2023-24 బడ్జెట్‌లో కేవలం 20 లక్షలు మాత్రమే కేటాయించారు. దీనితో ఈ ప్రాజెక్టు అటకెక్కినట్లే అని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. వైసీపీ అధికారంలోకి వచ్చేనాటికి 95శాతం మేర పనులు పూర్తయిన నెల్లూరు, సంగం బ్యారేజీలను మూడున్నరేళ్ల తర్వాత ఇటీవలే ప్రారంభించారు. భారీగా నిధులు కావలసిన పోలవరం సహా ఇతర ప్రాధాన్య ప్రాజెక్టుల పనులు అటకెక్కాయి. నిధులివ్వకపోవడం, కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోవడంతో ఎక్కడా అడుగు ముందుకు పడడం లేదు. ప్రారంభోత్సవ ముహూర్తాలను ప్రకటించడం, లక్ష్యాలను చేరుకోలేక పదేపదే వాయిదాలు వేయడం సర్కారుకు ఆనవాయితీగా మారింది. జగన్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక కొన్ని సాగునీటి ప్రాజెక్టులను ప్రాధాన్య పథకాలుగా ప్రకటించారు. వాటిని యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తామని చెప్పారు. కాని, ఏ ప్రాజెక్టులోనూ పురోగతి లేదు.

**పోలవరం పనులు ఎక్కడివక్కడే...**

పోలవరం ప్రాజెక్టును పూర్తిచేసేది వైసీపీ మాత్రమే అని అధికారంలోకి వచ్చే ముందు జగన్ పదేపదే చెప్పారు. కాని, ఇప్పుడు పరిస్థితి దానికి పూర్తి భిన్నంగా ఉంది. పోలవరం ద్వారా నదుల అనుసంధానం పూర్తి అయితే ప్రత్యేకించి రాయల సీమ, ఉత్తరాంధ్ర రైతులందరూ బాగుపడతారు. నగరాలకు తాగునీటి సమస్య, విద్యుత్ సమస్య తీర్తాయి. 72శాతం పనులు పూర్తి అయినట్లు చెబుతున్న పోలవరాన్ని పూర్తి చేస్తే రాష్ట్రానికి ఎంతో మంచి జరిగేది. ఈ ప్రభుత్వం ఏమాత్రం శ్రద్ధ చూపకపోవడంతో ప్రాజెక్టు ముందడుగు వేయలేదు.

**పడకేసిన ఎడమ కాలువ పనులు**


అనకాపల్లి జిల్లాలో పోలవరం ఎడమ ప్రధాన కాలువ పనులు ముందుకు సాగడం లేదు. వైసీపీ ప్రభుత్వం ఏర్పడే నాటికి 70 నుంచి 80 శాతం పనులు పూర్తికాగా, ఈ ప్రభుత్వం హయాంలో గత నాలుగేళ్లలో కనీసం ఐదు శాతం పనులు కూడా చేయలేదని, రివర్స్ టెండరింగ్, కాంట్రాక్టర్లు బిల్లుల చెల్లింపుల్లో తీవ్రజాప్యంతో కాలువ పనులు ముందుకు సాగడం లేదని నిపుణులు విమర్శిస్తున్నారు. మూడు ప్యాకేజీలుగా విభజించిన ఎడమ కాలువ పనులు నాలుగేళ్లుగా సాగుతూనే ఉన్నాయి. కశింకోట మండలం తాళ్లపాలెం నుంచి విశాఖ నగరంలోని కణితి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ వరకు ఎనిమిదో ప్యాకేజీ కింద పనులు చేపట్టేందుకు రూ.67 కోట్లతో అప్పట్లో ప్రణాళికను రూపొందించారు. ఇంతవరకు టెండర్లే పిలవలేదు. నిధులివ్వక, వరదల కారణంగా పనులు నిలిచిపోయాయి. గత ప్రభుత్వం దిగిపోయేనాటికి హెడ్ వర్క్స్ పనులు 12 శాతం మేర పూర్తయ్యాయి. జగన్ గద్దె ఎక్కీ ఎక్కగానే కాంట్రాక్టు సంస్థను తొలగించి మేఘా ఇంజనీరింగ్ సంస్థకు రివర్స్ టెండరింగ్‌లో పనులు అప్పగించారు. కానీ ఈ నాలుగేళ్లలో ఏడుశాతం పనులు కూడా పూర్తికాలేదు. వరదల కారణంగా దెబ్బతిన్న డయాఫ్రం వాల్ మరమ్మతులు చేపట్టాలి. గ్యాప్-1, గ్యాప్-2లను ఇసుకతో పూడ్చాలి. అప్పుడే ఎర్త్ కమ్ రాక్‌ఫిల్ (ఈసీఆర్ఎఫ్) డ్యాం నిర్మాణం మొదలు పెట్టగలుగుతారు. తాజాగా గైడ్‌బండ్ కుంగిపోయింది. ఎగువ కాఫర్ డ్యాం లీకవుతోంది. వీటికి మరమ్మతులు పూర్తయ్యాక అత్యంత కీలకమైన నిర్మాణ పనులు చేపట్టాలంటే.. కనీసం రెండు సంవత్సరాలైనా పడుతుందని సాగునీటి రంగ నిపుణులు చెబుతున్నారు.

**ఉత్తరాంధ్రకు వెన్నుపోటు**

వెనుకబడ్డ ప్రాంతం ఉత్తరాంధ్రకు ఎంతో ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పిన వైసీపీ ప్రభుత్వం నాలుగేళ్ల పాలనాకాలంలో ఒక్క సాగునీటి ప్రాజెక్టునూ పూర్తి చేయలేకపోయిందని ఆరోపణ. 2020-21 సంవత్సరంలోనే వంశధార ప్రాజెక్టుతో పాటు వంశధార-నాగావళి అనుసంధాన ప్రాజెక్టును పూర్తి చేసేస్తామని చెప్పిన ప్రభుత్వం ఈ నాలుగేళ్లూ అసలు పట్టించుకోలేదు. చీడివలస, నారాయణపురం మధ్య అండర్ టన్నెల్ నిర్మాణం కోసం మట్టిని తవ్వి వదిలేయడంతో ఆ ప్రాంతం లోతట్టుగా మారింది. దిగువన ఉన్న పొలాలు నీట మునిగిపోతాయని రైతులు వాపోతున్నారు. వైసీపీ ప్రభుత్వం ఇచ్చిన ప్రాధాన్యత ప్రాజెక్టుల జాబితాలో వంశధార - నాగావళి అనుసంధాన ప్రాజెక్టు మొదటిది. 2020 జులై నాటికే వంశధార అనుసంధానం పూర్తి చేస్తామని చెప్పి, ఆ తరువాత అదే ఏడాది. డిసెంబరుకు గడువు పెంచారు. మాటలు చెప్పినంత వేగంగా పనులు చేయించడంలో జగన్ సర్కారు ఘోరంగా విఫలమైంది. సకాలంలో బిల్లులు చెల్లించక పోవటంతో గుత్తేదారులు మొండికేశారంటున్నారు.


**వంశధార ప్రాజెక్టు స్వరూపం ఇలా...**

వంశధార వరద జలాలను నాగావళి నదికి



**వల్లూరు జయప్రకాష్ నారాయణ**

చైర్మన్,సెంట్రల్ లేబర్ వెల్ఫేర్ బోర్డు,
కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వశాఖ



# 'నీటి'మూటలేనా...?

మళ్లించడం ద్వారా శ్రీకాకుళాన్ని అన్నపూర్ణగా మార్చాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ అనుసంధాన ప్రాజెక్టును తలపెట్టింది. 2017 మార్చి 27న రూ.84.90 కోట్లతో పరిపాలనా ఆమోదం ఇచ్చింది. హీరమండలం జలాశయం నుంచి హైలెవెల్ కాలువ తవ్వి నాగావళి నదిపై ఉన్న నారాయణపురం ఆనకట్టకు కలపాలన్నది ప్రాజెక్టు ఉద్దేశ్యం. మొదట 130 క్యూసెక్కులను హైలెవెల్ కాలువ మీదుగా తీసుకెళ్లాలన్నది ప్రతిపాదన. ఆ తరువాత దానిని 600 క్యూసెక్కులకు పెంచారు. గత ప్రభుత్వ హయాంలోనే భూమి సేకరించి 2019 మే నెల నాటికే 60శాతం పనులు పూర్తిచేశారు.

వైసీపీ అధికారంలోకి వచ్చాక ప్రవాహ సామర్థ్యాన్ని పెంచుతూ అంచనా వ్యయాన్ని రూ.145,34 కోట్లకు పెంచింది. హిరమండలం జలాశయం నుంచి నారాయణపురం ఆనకట్ట వరకు 33.583 కిలోమీటర్ల మేర కాలువ తవ్వకం పనులను పూర్తి చేయలేదు. మొత్తం 64 కట్టడాలకు గాను 34 మాత్రమే పూర్తయ్యాయి. మరో 32 వేల క్యూబిక్ మీటర్ల మేర కాంక్రీట్ పనులు, 1.66 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి పనులు చేయాల్సి ఉంది. మరో 1.7 కిలోమీటర్ల మేర కాలువ తవ్వాలి. గేట్లు, హెడ్ రెగ్యులేటర్లు, క్రాస్ రెగ్యులేటర్ల పనులు, 10 డిస్ట్రిబ్యూటర్ల నిర్మాణాలు ఇంకా చేపట్టాల్సి ఉంది. నిధులు సరిగా ఇవ్వక, పూర్తయిన పనులకు బిల్లులు చెల్లించక.. పనులు ముందుకు సాగడం లేదు. ఈ ప్రాజెక్టుకు హిరమండలం జలాశయమే ఆధారం. ఇందులో ఇంకా పూర్తిస్థాయిలో నీటిని నిల్వ ఉంచడం లేదు. ఆ జలాశయం నిర్మాణాన్నీ పూర్తి చేయాల్సి ఉంది. మరో వైపు అనుసంధాన పనులూ చేయాలి.

**తోటపల్లి పెండింగ్ పనులు**

పార్వతీపురం మన్యం జిల్లాలోని సర్దార్ గౌతు లచ్చన్న తోటపల్లి ప్రాజెక్టు పెండింగ్ పనుల్లో కదలిక లేదు. గత ఏడాది చేపట్టిన పనులకు సంబంధించి నేటికీ బిల్లుల చెల్లింపులు జరగలేదని కాంట్రాక్టర్లు ఆరోపిస్తున్నారు. సుమారు రూ.10 కోట్లకు పైబడి బిల్లులు బకాయిలు ఉన్నాయట. దీంతో ఫ్లడ్ బ్యాంక్‌లతో పాటు రాతికట్టుడు పనులు నిలిచి పోయాయి. తూతూ మంత్రంగా స్ట్రక్చర్ల నిర్మాణాలు జరుగుతున్నాయి. 2021 మే నాటికి 82% పనులు పూర్తయిన జంఝావతి రిజర్వాయర్ నిర్మాణ పనులు ఇప్పటికీ సాగుతూనే ఉన్నాయి.

2021 నాటికి 48శాతం పూర్తయిన గజపతి నగరం బ్రాంచ్ కెనాల్ పనులు నిధులివ్వని కారణంగా పూర్తి కాలేదు. మహేంద్ర తనయ ఆఫ్పర్ పనులు గత ఏడాది జూన్ నాటికి, తారకరామ తీర్థసాగరం ప్రాజెక్టునూ గత డిసెంబరు నాటికి పూర్తి చేయవలసి ఉంది

**గుండ్లకమ్మ ప్రాజెక్టు గేటుకు దుస్థితి**

ప్రకాశం జిల్లాలో కీలకమైన గుండ్లకమ్మ ప్రాజెక్టు గేటు ఒకటి గత ఏడాది ఆగస్టులో కొట్టుకుపోగా, ఇప్పటికీ దానిని ఏర్పాటు చేయలేదు. మొత్తం 12 గేట్లు బాగు చేయాల్సి ఉందని నిపుణులు తేల్చినా అతీగతీ లేదు. రెండింటికి కొద్దిపాటి పనులు చేసినా బిల్లులు చెల్లించకపోవడంతో అసలు ఇక్కడ పనులు చేయాలంటేనే గుత్తేదారులు భయపడే పరిస్థితులు ఏర్పడ్డాయి. కొట్టుకుపోయిన గేటు బాగు చేసేందుకు టెండర్లు పిలిస్తే ఒక్కరూ ముందుకు రాలేదు.

**వెలిగొండ పరిస్థితీ ఇంతే**

పూలసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు రెండో దశ పనుల్లో 18,787 మీటర్ల మేర టన్నెల్ తవ్వాల్సి ఉంటే. ఇప్పటివరకు 17,481 మీటర్ల మేర తవ్వారు. మరో 1,328 మీటర్ల పనులు మిగిలి ఉన్నాయి. తీగలేరు హెడ్ రెగ్యులేటర్ పనులు, హెడ్ రెగ్యులేటర్ ఈస్ట్రన్ మెయిన్ కెనాల్ పనులు సగమే పూర్త య్యాయి..

**హంద్రీనీవా ఎత్తిపోతల అంతేనా?**

హంద్రీనీవా ఎత్తిపోతల ప్రాజెక్టు ద్వారా 10 వేల క్యూసెక్కులు లిఫ్ట్ చేసేలా సమాంతర కాలువ నిర్మిస్తామని జగన్ పాదయాత్రలో చెప్పారు. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రస్తుత సామర్థ్యం మేరకు 3,800 క్యూసెక్కులు లిఫ్ట్ చేయాల్సి ఉండగా 2వేల క్యూసెక్కులు కూడా లిఫ్టు చేయడం లేదు. పూర్తి సామర్థ్యంలో లిఫ్టు చేయాలనే లక్ష్యంగా రూ.350 కోట్లతో విస్తరణ పనులు చేపట్టాలి. కాని, వైసీపీ ప్రభుత్వం వచ్చాక ఆ పనులు ఆపేశారు. సమాంతర కాలువ ఊసే లేదు.

**'గుండ్రేవుల' జోలికీ పోలేదు**

గుండ్రేవుల జలాశయం నిర్మిస్తామని పాద యాత్రలో జగన్ ఇచ్చిన హామీని పట్టించుకోలేదు. కేసీ కాలువ పరిధిలో కర్నూలు, కడప జిల్లాల్లో 2.60 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతోంది. తుంగభద్ర నదీజలాల్లో కేసీ కాలువకు 39 టీఎంసీలు వాటా ఉంది. ఆ నీటిని నిలుపుకునేందుకు జలాశయం లేదు. సుంకేసుల ఎగువన 20 టీఎంసీల సామర్థ్యంతో గుండ్రేవుల జలాశయం నిర్మించాలని సీమ రైతుల డిమాండ్. గత ప్రభుత్వం రూ.2,900 కోట్లు మంజూరు చేసి జీవో ఇచ్చి చేతులు దులుపుకుంది. జగన్ కూడా అదే తీరున దీని నిర్మాణ ఊసే ఎత్తలేదని విమర్శలొస్తున్నాయి.

**వేదావతి ఎత్తిపోతల పథకం ఏమైంది?**

కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతంలో సాగు, తాగు నీటి అవసరాల కోసం నిర్మించ తలపెట్టిన వేదవతి ఎత్తిపోతల పథకం కూడా అసంపూర్తిగా మిగిలి పోయింది. రూ.1,985 కోట్లతో ఆర్డీఎస్ కుడి కాలువ, రూ.1,995 కోట్లతో వేదవతి ఎత్తిపోతల పథకం ఇక్కడ అమలుచేయాలి. వైసీపీ ప్రభుత్వం వచ్చిన మొదట్లో ఆ పనులు ఆపేసి.. ఆ తరువాత మొదలు పెట్టినా నిధులు లేక అసంపూర్తిగా ఆగిపోయాయి. వీటిని ఎందుకు పూర్తి చేయడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ★



# వాయుసుతుడికి మైనాకుడి కృతజ్ఞత

రామాయణంలో పర్వతాలు, నదులు, పర్ణశాలలు, ఆఖరికి ఉడుత కూడా పాత్రధారులే. వాటిలో ఒకటి మైనాక పర్వతం. సీతాన్వేషణలో భాగంగా హనుమంతుడు సముద్రం దాటుతుండగా ఒక పర్వతం బయటకు వస్తుంది. ఆ పర్వతం పేరే మైనాకుడు. మేనక, హిమవంతుల సంతానం మైనాకుడు. సీతమ్మ జాడ కోసం బయలుదేరిన హనుమ వాయువేగంతో వెళ్లడాన్ని గమనించిన సాగరుడు 'సముద్రాలు ఏర్పడడానికి ఇక్ష్వాకు వంశంలో పుట్టిన సగర చక్రవర్తి కారణం. కనుక ఆ వంశంలో జన్మించిన రాముడి కార్యాన్ని నెరవేర్చడం కోసం ప్రయాణిస్తూ, అలసిన ఆంజనేయుడికి ఆతిథ్యం ఇవ్వడం కనీస ధర్మం' అని భావించాడు. తనలో ఉన్న మైనాక పర్వతం వంక చూసి 'నిన్ను దేవేంద్రుడు ఇక్కడ ఎందుకు వదిలేశాడో తెలుసా? పాతాళలోకంలో. అక్కడి రాక్షసులు అప్పుడప్పుడు సముద్రమార్గం నుండి భూమి మీదకి వచ్చే వారు. వారి రాకపోకలను నిరోధించేలా పాతాళానికి ఉన్న పెద్ద రంధ్రానికి నువ్వు అడ్డుగా ఉన్నావు. ఇక కిందివారు పైకి రారని ఇంద్రుడు నిన్ను వదిలేశాడు. నీకున్న శక్తి వలన పైకి, కిందికి, పక్కలకి పెరగగలవు. కనుక హనుమంతుడికి ఆతిథ్యం ఇవ్వడానికి ఒకసారి పైకి లే. ఆయన నీ శిఖరాల మీద దిగుతాడు" అని ఆదేశించాడు. మైనాక పర్వత శిఖరాలు సముద్రం నుండి పైకి వచ్చాయి. ఆ బంగారు శిఖరాలపై సూర్యకాంతి పడగానే ఆకాశం ఎర్రటి రంగుతో కప్పేసింది. అది చూసిన హనుమ 'నా గమనాన్ని నిరోధించేందుకు ఎవరో అడ్డువస్తున్నారు' అని భావించి ఆ శిఖరాలని తన ఛాతీతో ఒక్కసారి ఢీకొట్టడంతో ఆ శిఖరాలు చూర్ణమైపోయాయి. ఆయన వేగబలానికి ఆనందాశ్చర్యాలతో పొందిన గిరీంద్రుడు మనుష్య రూపం ధరించి 'ఓ వానరోత్తమా! సీతాన్వేషణ కోసం సాగర లంఘనమనే దుష్కర కార్యానికి పూనుకున్న మీరు అలసట చెంది ఉంటారు. నా శిఖర




❈ 'మొక్క'బడి ❈

# పరిమాణంలో చిన్న ప్రయోజనంలో మిన్న నేల ఉసిరి

మన చుట్టూ పరిసరాల్లో పెరిగే చిన్న చిన్న మొక్కలు ఆయుర్వేద పరంగా ఎన్నో ప్రయోజనాలను కలిగి ఉంటాయి. అలాంటి వాటిలో నేలఉసిరి మొక్క ఒకటి. ఇది 60 సెంటీమీటర్ల ఎత్తు మాత్రమే పెరుగు తుంది. దీనికి కొమ్మలకు చిన్న చిన్న కాయలు కాస్తాయి. అయితే దీనికి, సాధారణ ఉసిరికి సంబంధం లేదు. దీంతో పలు అనారోగ్య సమస్యలను నయం చేసుకోవచ్చు.


నేల ఉసిరి ఆకులను బాగా దంచి మిశ్రమంగా చేసి, గాయాలు, వాపులపై రాసి కట్టుకడు తుంటే గుణం కనిపిస్తుంది.

విరిగిన ఎముకలు అతుక్కునేందుకు ఈ ఆకులను ఉప్పుతో కలిపి దంచి ఆ మిశ్రమంతో కట్టు కడతారు.ఆ ఆకులను ఉప్పుతో దంచి తీసిన రసాన్ని దురదలు వచ్చే ప్రదేశంలో లేపనంలా పూస్తే ఫలితం ఉంటుంది. చర్మ వ్యాధులు తగ్గుతాయి.దంచిన అకులను రాత్రంతా నీటిలో నానబెట్టి, మరునాడు ఉదయం వడకట్టిన నీటిని పుక్కిలిపడితే నాలుక, నోరు, పెదవులు పగలడం తగ్గుతుంది.

నేల ఉసిరి ఆకుల రసం లేదా ఆకుల చూర్ణంతో తయారు చేసిన కషాయాన్ని సేవిస్తుంటే దగ్గు, దమ్ము తగ్గుతాయి.ఈ ఆకుల రసం ఒక టీస్పూన్ లేదా చూర్ణం ఒక టీస్పూన్‌ను రోజూ ఉదయం, సాయంత్రం తీసుకుంటూ ఉంటే కామెర్లు తగ్గుతాయి.

ఈ ఆకులను అలాగే నమిలి తింటుంటే ఆకలి బాగా పెరుగుతుంది. అరుచి సమస్య తగ్గుతుంది. ఈ మొక్కల ఆకుల నుంచి తీసిన రసాన్ని చక్కెరతో కలిపి తీసుకుంటే వెక్కిళ్లు తగ్గుతాయి.

మూత్రవ్యాధి విజర్జన సమస్య గలవారికి నేల ఉసిరిఆకులు, వేర్లను



ప్రదేశంలో కొంతసేపు విశ్రమించండి. అదీ కాక శ్రీరామ సేవకుడిగా మీరు మాకు అతిథి. రఘువంశీయుల వల్లనే జలధి ఇంతగా అభివృద్ధి చెందింది. రామకార్యానికి నియుక్తులైన మీకు సాగరుడు అతిథి సత్కార్యాలు చేయ సంకల్పించాడు. శతయోజన ప్రయాణానికి బయలుదేరిన మీరు నా సానుపులలో కొంతసేపు విశ్రమిస్తాడని సముద్రుడు నన్ను అప్రమత్తం చేశాడు. ఇక్ష్వాకు వంశీయుల వలన సముద్రుడిలానే మీ తండ్రి వాయుదేవుడి వలన మేము ఉపకారం పొందాము. కృతయుగంలో పర్వతాలకి రెక్కలు ఉండేవి. దాంతో అవి నచ్చిన చోటుకు ఎగిరి వెళ్లేవి. ఆ క్రమంలో రుషులు, ప్రజలకు తీవ్ర ఆటంకాలు ఏర్పడేవి. పక్షులు వాటి కింద పడి నలిగిపోయేవి. సామాన్య మానవులు తీవ్ర భయభ్రాంతులకు గురయ్యేవారు. వారంత వాటి ఆగడాల గురించి దేవతల రాజైన ఇంద్రుడికి మొరపెట్టుకోవడంతో ఆయన తన వజ్రాయుధంతో పర్వతాల రెక్కలు నరికేశాడు. ఆ సంఘటన నుంచి నా మిత్రుడైన వాయుదేవుడు సముద్రంలోకి ఒరిగేలా చేశాడు. "సముద్రంలో పడితే పడ్డాడు. రాక్షసులు బయటకు వచ్చే ద్వారానికి అడ్డంగా పడ్డాడు" అని ఇంద్రుడు వదిలేశాడు. వాయుదేవుడు నాకు చేసిన ఉపకారానికి ప్రత్యుపకారం చేయాలని ఎప్పటినుంచో ఎదురు చూస్తున్నాను.

ఈ వేళ నీ దర్శనం కలిగింది. నా పర్వత శిఖరాలపై కొంతసేపు విశ్రమించు. ఇక్కడ సమృద్ధిగా, రుచికరంగా ఉన్న కందమూలాలను భుజించి వెళ్లు' అని కోరాడు. దానికి హనుమ కృతాజ్ఞతాపూర్వకంగా స్పందిస్తూ, "మీ ఆతిథ్యానికి ధన్యవాదాలు. కానీ నేను చెయ్యవలసిన చాలా ముఖ్యమైన పని ఒకటి ఉంది. సూర్యాస్తమయంలోపు చేరుకోవాలి. సీతమ్మ జాడను కనుగొనేవరకు విశ్రమించనని ప్రతిజ్ఞ చేసి బయలుదేరాను కనుక మధ్యలో ఎక్కడా ఆగకూడదు. అయినా నేను నీ ఆతిథ్యాన్ని స్వీకరించినట్లే భావించు' అని మైనాకుడి భుజాలను స్పృశించి, ముందుకు సాగాడు హనుమ. కార్యదీక్షాపరునికి ఉండవలసిన లక్షణాల గురించి చెబుతూ మైనాకుడు హనుమంతుడికి ఆతిథ్యం ఇవ్వబోవడం, అందుకు హనుమంతుడు సున్నితంగా తిరస్కరించడం అనే ఉదాహరణ తప్పనిసరిగా చెబుతుంటారు పెద్దలు. ★



దంచి తినిపిస్తారు. స్త్రీలలో రుతుస్రావమెక్కువగా ఉన్నప్పుడు దానిని తగ్గించడానికి ఈ ఆకుల చూర్ణాన్ని బియ్యం కడుగు నీళ్లతో తాగించాలి.

ఈ మొక్కల ఆకుల కషాయం తాగితే లివర్ జబ్బులు, జ్వరాలు తగ్గిపోతాయి. ఇన్ని ప్రయోజనాలున్న నేల ఉసిరిని పెరట్లో నాటుకున్నా, కనీసం కుండీలో పెంచుకున్నా మంచిదే. ★





## స్వతంత్రం

హర్షవర్ధనుడనే రాజు యుద్ధంలో ఓడిపోయాడు. అతని చేతులకు సంకెళ్లు వేసి గెలిచిన రాజు వద్దకు తీసుకునివెళ్లారు. సంతోషకరమైన మానసిక స్థితిలో ఉన్న ఆ రాజు హర్షవర్ధనుని ముందు ఒక ప్రతిపాదనను ఉంచాడు.

"మీరు నాకు ఒక ప్రశ్నకు సరిగ్గా సమాధానం ఇవ్వగలిగితే నేను మీ రాజ్యాన్ని మీకు తిరిగి ఇస్తాను, ఒకవేళ సరైన సమాధానం రాకపోతే రాజ్యాన్ని ఇవ్వడం కాదు కదా శిక్ష కూడా అనుభవించాలి. మీరు నా దేశంలో జీవితాంతం ఖైదీగా ఉండవలసి ఉంటుంది' అని రాజు హర్షవర్ధనుడికి వివరించాడు.

'ఒక స్త్రీ పురుషుని నుండి ఏమి కోరుకుంటుంది...?'అని ప్రశ్నించి, దానికి సమాధానం కోసం ఒక నెల సమయం ఇచ్చాడు. ఆ ప్రశ్నకు సమాధానం తెలుసుకునేందుకు హర్షవర్ధనుడు వివిధ ప్రదేశాలకు వెళ్లి అనేక మంది పండితులు, బోధకులు, పూజారులు, నృత్యకారులు, వేశ్యలు, గృహిణులు...అలా ఎందరెందరినో, ఎన్నో వర్గాల వారిని కలిశాడు. 'స్త్రీ ఆభరణాలు కోరుతుందని కొందరు, ఆస్తిపాస్తులు,ఇళ్లు వాకిళ్లు, అధికారం అని ఇంకొందరు, శారీరక సుఖాలు, పిల్లలను కోరుకుంటుందని చెప్పారు. ఆ సమాధానాలతో హర్షవర్ధనుడు సంతృప్తి చెందలేదు.

గడువు ముగిసిపోయే సమయం వచ్చింది. మరోవైపు, హర్షవర్ధనుడు సంతృప్తికరమైన సమాధానం సేకరించలేకపోయాడు. వేరొక దేశంలోని ఒక మంత్రగత్తె మాత్రమే ఈ ప్రశ్నకు సరైన సమాధానం ఇవ్వగలదని ఎవరో సలహా ఇచ్చారు. దాంతో హర్షవర్ధనుడు తన స్నేహితుడైన సిద్ధిరాజ్‌తో పాటు, అక్కడికి వెళ్లి, ఆమెను మామూలుగానే ప్రశ్నించాడు. అందుకు ఆ మంత్రగత్తె సమాధానమిస్తూ, "ఒక స్త్రీ స్వతంత్రంగా ఉండాలని కోరుకుంటుంది, తద్వారా ఆమె స్వయంగా నిర్ణయాలు తీసుకుంటుంది." అంది.

హర్షవర్ధనుడు ఆ సమాధానంతో సంతృప్తి పడ్డాడు. అతను తనను గెలిచిన రాజుకు ఈ సమాధానం చెప్పాడు. రాజు సమాధానం ఒప్పుకొని, హర్షవర్ధనుడిని విడుదల చేసి అతని రాజ్యాన్ని తిరిగి ఇచ్చాడు. ★

"ఇప్పటి వరకు నా దగ్గర ఎందుకు పాడలేదు?" అడిగాడు.

"అప్పుడు కృష్ణదాసు లేరుగా!".

"బుద్ధా... నీ లోపల ఇంకెన్ని కళలు దాచుకున్నావయ్యా" అన్నాడు కృష్ణదాసు.

"పత్రికల కోసం మీరు ఎన్ని త్యాగాలు చేసారో ఇప్పుడే నాకు అర్థం అయింది. నా పాట నా కుటుంబానికి అవసరం లేదు. మీ పత్రికలు మాత్రం మా అందరికీ కావాలి" అంటూ ఆయన చేతులు అందుకుని ఊపేసాడు.

చివరిగా రామకృష్ణ సైతం ఓ ఆలాపన అందుకున్నాడు.

ఆ గొంతులో ఎలాంటి అపశ్రుతి లేదు.

అప్పుడే పిండిన పాలు నురగను పాలలో కలిపేసినట్లు... అందులో ప్రకృతి కనిపిస్తున్నట్లు వుంది. ఆలాపన అయ్యాక నాలుగు వాక్యాలు... ఆ గంభీరమైన కంఠం నుండి...

"చాలు ప్రభూ... ఈ రాత్రిని శాశ్వతం చెయ్యి" అన్నాడు దాసు.

"ఇంకా మిగిలింది రిత్విక్".

"ఇంతమంది గాయకుల మధ్య శ్రోతగా వుండటాన్ని మించిన అదృష్టం ఏముంటుంది? మీ అందరూ నా కంటే పెద్దవారు. అందరికీ పాదాభివందనాలు" అన్నాడు రిత్విక్.

"నీ రచనల్లో కవిత్వం. పాట పెనవేసుకుని వున్నాయ్ రిత్విక్. నిన్ను గుర్తించిన మా గోవింద్ బుద్ధకి నా అభినందనలు" అన్నాడు రామకృష్ణ.

* * *

ఆద్య ఇంటికి వచ్చింది.

అప్పటికి ఆదర్శ్ ఇంకా రాలేదు. డోర్ బెల్ మోగగానే అఖిల తలుపు తెరిచి, ఆద్యను చూసి మాట్లాడకుండా వెళ్లిపోయింది.

ఆద్యకు నవ్వు వచ్చింది. అంతలోనే అమ్మను బాధ పెట్టానా అనిపించింది. అయినా తను అమ్మ దగ్గరికి వెళ్లలేదు. కాస్త బెట్టుగా వుండాలి. తను కూడా ఆలోచించాలి అనుకుంది. తలుపులు మూసి తన గదికి వెళ్లింది. స్నానం చేసింది. పుస్తకాలు ముందు పెట్టుకుని నోట్స్ రాసుకుంటోంది. ఎంత సమయం అయిందో తెలియదు.

అప్పుడు తలుపు మీద చప్పుడు....

గది బయట అఖిల.

"డైనింగ్ టేబుల్ మీద అన్నీ వున్నాయి" అని వెళ్లిపోయింది.

"ఇది నా స్పేస్... నా ఎరీనా అని నువ్వు గుర్తుంచుకున్నందుకు సంతోషం మమ్మీ... అయినా ఈ సరిహద్దులు ఎల్లకాలం వుండవు" అనుకుంది.

డైనింగ్ టేబుల్ దగ్గరకు వెళ్లి వడ్డించుకుంది.

ఆ అమ్మాయి ఆలోచనలు బాల్యంలోకి పరుగులు తీస్తున్నాయి.

అలా వెళ్లి ఓచోట ఆగిపోయింది.

ఆద్యను గాల్లోకి విసిరి పట్టుకుంటున్నప్పుడు ఎక్కడా భయం కలగలేదు. అనంతమైన ప్రేమ ఆ కళ్లల్లో!

అద్భుత స్పర్శ...అనుభూతి...అతను పక్కన వుంటే ఓ భరోసా. తను నిద్రపోతున్నప్పుడు పీడకలలో ఉలిక్కిపడి ఏడుపు రాగం అందుకుంటే "నేనున్నాను" అని ఓదార్చటం.

మళ్లీ కలలో అతనే...

ఎటు చూసినా దెయ్యాల మధ్య తను వుంది. అప్పుడు ఓ మహాకరవాలంతో అతను ప్రత్యక్షం. కరవాలం గాలిని చీల్చుకుంటూ రెండుసార్లు విన్యాసం. ఇప్పుడు దెయ్యాలు మాయం.

అతను చేయిసాచాడు. అందుకుంది. అలా గాల్లో తేలిపోతున్నారు. చుక్కల మధ్య నుండి మబ్బుల మధ్య నుండి చందమామ దగ్గరకు ప్రయాణం.

చందమామలోని అవ్వ దగ్గరికి చేరారు.

"ఆద్య... నా ప్రాణం. నాకు రెండు ప్రాణాలు".

అప్పుడు అవ్వ తన తల మీద రెండు చేతుల్తో నిమిరింది.

వెన్నెలంతా తన ఒంటినిండా పాకుతోంది!

భోజనం ఎప్పుడు పూర్తి అయిందో తెలియదు.

అన్నీ సర్దింది. పళ్లెం సింక్‌లో పడేసింది. తన గదికి వెళ్లింది. ఓ పుస్తకం అందుకుంది.

"మ్యూజింగ్స్ ఆఫ్ ఎ గ్రాండ్ పా".

అందులో మునిగిపోయింది.

* * *

"ఏం చేస్తున్నావు రసజ్ఞా" ఫోన్‌లో అడిగింది వాళ్ల అమ్మ.

"ఆస్కార్ వైల్డ్ పుస్తకం చదువుతున్నాను".


"పుస్తకమా?" అంది భువనేశ్వరి.

"ఆస్కార్ వైల్డ్ ఆక్స్ ఫర్డ్ యూనివర్సిటీ నుండి తయారయిన గొప్ప రచయిత".

"అక్కడ ఇంకా చాలా గొప్పమంది వున్నారు. అందుకే నాకు ఇష్టం లేక పోయినా నిన్ను అంత దూరం పంపించాను రసజ్ఞా. నువ్వు మెడిసిన్‌కి చెందిన బుక్స్ రిఫర్ చేస్తున్నావనుకుంటాను".

"అది రోజూ జరిగే పని మామ్. మెడిసిన్ శరీరానికి చెందిన రోగులకు పరిష్కారం చూపిస్తుంది. బుక్ జీవితం గురించి చాలా విషయాలు చెబుతుంది. అఫ్‌కోర్స్ నీకు తెలియంది కాదు".

"ప్రభాత్ నీకోసం ముంబయ్‌లో పెద్ద



ఎండివై రామమూర్తి స్మారక నవలల పోటీలో ద్వితీయ బహుమతి పొందిన రచన

9

# మహా సంకల్పం



హాస్పటల్ కట్టబోతున్నాడు. నీ స్టడీస్ పూర్తి అయ్యేసరికి అది రెడీ అవుతుంది".

"డాడీ పక్కన వున్నారా?"

"ప్రభాత్ కాన్ఫరెన్స్‌లో వున్నాడు. ఆలస్యంగా వస్తాడు".



"డాడీని తొందరపడవద్దని చెప్పు".

"అదేంటి?"

"నా స్టడీస్ ఎప్పటికి పూర్తి అవుతాయో తెలియదు".

"ఇంకా చదువుతావా?"

"చదువుకు అంతం వుంటుందా. ఇక్కడి నుండి స్టీఫెన్ హాకిన్స్ చేసిన కృషి ప్రపంచం ముందు వుంది. నాకూ కొన్ని పరిశోధనలు చేయాలని వుంది. ముఖ్యంగా అరుదయిన వ్యాధుల మూలాలను కనుక్కోవాలి".

"ఇప్పుడు నీ వయసు ఎంతో తెలుసా?"

"నవ్వు వస్తోంది మామ్".

"నీ ఎం.ఎస్. పూర్తికాగానే నీ మ్యారేజ్ చేయాలనుకుంటున్నాం".

"అప్పుడే అల్లుడ్ని సెలక్ట్ చేసారా?"

"అవన్నీ ప్రభాత్ చూసుకుంటాడు. ఇప్పటికే ప్రముఖులు మమ్మల్ని అడుగుతున్నారు".

"మామ్... ముందే అన్నీ ఎందుకు ఫిక్స్ చేస్తున్నారు?"

"నీ కజిన్‌కి మ్యారేజ్ అయి రెండు సంవత్సరాలు. ఎంతకాలం పెళ్లి చేసుకోకుండా వుంటావు రసా..."

"నన్ను సంప్రదించకుండా మీరు కమిట్ కావద్దు అంటున్నాను".

"నీ మనసులో వుంది చెప్పు. నువ్వు ఎవరినన్నా లవ్ చేసావా?"

"ఇప్పటి వరకు నా ప్రొఫెషన్‌ని ప్రేమించాను".

"నువ్వు తెలివిగల అమ్మాయివని నాకు తెలుసు. ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలో నీకు సీట్ రావటం అంటే అది చిన్న విషయం కాదు. అయినా నువ్వు మీ అమ్మని చిన్నపిల్ల అనుకోవద్దు".

"అనుకోను మామ్. నాకు ఇక్కడ ఫ్రెండ్స్ వున్నారు. అంతే. నేను ఎవర్నీ లవ్ చేయలేదు. ఇలా అనటం అంటే నిన్ను చిన్నపిల్ల అనా... నాకు నువ్వన్నా-డాడీ అన్నా రెస్పెక్ట్ వుంది. ఐ లవ్ యు బోత్. నాది ఒక్కటే రిక్వెస్ట్. నా మ్యారేజ్ విషయంలో మాత్రం తొందరపడకండి. నేను ఎలాంటి వ్యక్తితో జర్నీ చేయాల్సి వుందో నేను తెలుసుకోవాలి".

"మేం మా అమ్మా-నాన్న చెప్పిన సంబంధాలు చేసుకున్నాం".

"ఎందుకలా చేసావమ్మా... నీకు మ్యారేజ్ కాదనుకున్నావా?"

భువనేశ్వరి మాట్లాడలేకపోయింది.

"అమ్మమ్మ, తాతయ్య అంత రిజిడ్ అని నేను అనుకోను"

"అది నీకెలా తెలుస్తుంది రసజ్ఞా?"

"అలా అనుకుంటున్నాను. వాళ్లు మంచి సంబంధం అనుకున్నది ముందు నీకు చెప్పి వుంటారు. నీ అభిప్రాయం అడిగి వుంటారు. నీకు ఆ స్వేచ్ఛ ఇచ్చి వుంటారు. అంతేగాని ఇది ప్రముఖుల సంబంధం. నేను వారికి మాట యిచ్చాను కాబట్టి చేసుకో అని వుండరు. ఇంకోటి అడగనా?"

"కాదంటే పూరుకుంటావా? కానీ..."

"నాన్నా-నువ్వు పెళ్లికి ముందు కలుసుకోలేదా? మాట్లాడుకోలేదా? నువ్వు నాన్నని నచ్చకుండానే చేసుకున్నావా?"

"పెళ్లి అన్న మాట అన్నందుకు బాగానే క్లాసు తీసుకున్నావు".

"ఇది క్లాస్ కాదు. మాకు లైఫ్."

"సంతోషం... ఇవన్నీ లేకుండా ఎలా చేస్తారను కున్నావ్?"

"ముందు కమిట్ అవకండి అన్నాను. ఈ మాత్రం అనే డెమొక్రసి మన ఇంటిలో లేదా మాకు?"

భువనేశ్వరి మాట్లాడలేకపోయింది.

"మామ్...."

"మనం తర్వాత మాట్లాడదాం" అని ఫోన్ కట్ చేసింది.

* * *

"మనుషుల మధ్య కాన్‌ఫ్లిక్ట్స్ ఎలా




పి. చంద్రశేఖర ఆజాద్

9246573575

"మొదలవుతాయి రిత్విక్" అన్నాడు రామకృష్ణ. ఆయన మాట్లాడాలి రమ్మంటే వచ్చాడు. ఎలాంటి ఉపోద్ఘాతం లేకుండా ఇలా అడగటంతో కాస్త కంగారు పడ్డాడు.

"నువ్వు రచనలు చేస్తావు. టీ.వీ.లకు రాసావు. సినిమాలకీ పని చేసి వుంటావు. మీ బేసిక్ ఫిలాసఫి కాన్‌ఫ్లిక్ట్ కదా... అంటే ఇద్దరి మధ్యనో ఓ కుటుంబం మధ్యనో ఘర్షణ వుండాలి. అది ఎక్కడ మొదలయింది? ఎందుకు మొదలు అయింది? అది ఎక్కడి దాకా తీసుకు వెళ్తుంది? ఆ తర్వాత వచ్చే ట్విస్టు ఏమిటి? ఇవే కదా పాఠకుల్లో, ప్రేక్షకుల్లో, ఓ ఇంట్రెస్ట్‌ని, ఉత్కంఠనీ కలిగించేది!"

"అవును సర్".

"అవి రచనలకూ-సినిమాలకూ బాగుంటాయి. జీవితంలో బాగుంటాయా? చివరిగా కాన్ ఫ్లిక్ట్స్ ఎలా రిజాల్వ్ అవుతాయి?"

"మీరు జనరల్‌గా అడుగుతున్నారు సర్. మీరు ప్రత్యేకంగా అడిగితే నా అభిప్రాయం చెప్పగలుగుతానేమో!"

అప్పుడు ఆయన మామూలుగా అయ్యాడు.

"నీ రచనలు చదివాను. పెద్ద మెలోడ్రామా వుండదు. చాలా సింపుల్ గా మొదలు పెట్టావు. బిగ్ బ్యాంగ్ వుండదు. ఇప్పుడు కూడా అలానే రాస్తున్నావా?"

"మార్చుకున్నాను సార్... అయినా పెద్ద పెద్ద మార్పులు కనిపించకపోవచ్చు".

"అయినా చదువుతున్నారా?"

"నాకు కొంత మంది పాఠకులు వున్నారు సర్".

"ఓ.కె.... ఓ.కె. వాళ్లు కూడా సెలయేరు లాంటి కథనాన్ని కోరుకుంటు న్నారేమో. నీలో భావుకత్వం వుంది. ఏదో చెప్పాలన్న తాపత్రయం కనిపించింది.




**కుటుంబాలన్నీ ఒకటి కాదు. రకరకాల మానసిక స్థాయుల్లో, ఆర్థిక స్థాయుల్లో వుంటాయి. ఒక్కో ఫ్యామిలీలో మాట పట్టింపులు వస్తాయి. ఒక్క విషయం చెప్పు. నీ పిల్లలకి నీతో అభిప్రాయ భేదాలు వచ్చాయి. నీకు దూరంగా వుండాలనుకున్నారు. అలాంటి వారు నువ్వు సంపాదించిన ఆస్తులను మాత్రం ఎందుకు కాదనలేక పోతున్నారు. అవి మాత్రం కావాలి. మనుషులు అవసరం లేదు. ఇదేం ఫిలాసఫి?**



నిన్ను కొన్ని ప్రశ్నలు అడగాలని వుంది".

"దానికి ముందు నేను ఒకటి చెప్పాలి".

తలూపాడు.

"నేను మామూలు రచయితని. మీరు ప్రపంచ సాహిత్యం చదివారని నాకు తెలుస్తూనే వుంది. అందుకని ఆ స్థాయిలో నన్ను ప్రశ్నలు అడగవద్దు. నిరాశ పడతారు. ఇంకా నా రచనల్లో ఘర్షణలు వుంటాయి సర్. అది మిస్సవను. అవి ఎలా చెబుతున్నాను అనే విషయంలో ఎవరి అంచనా వారిది".

"బాగుంది. నీకు ఇద్దరు అబ్బాయిలు కదా?"

"అవును సర్".

"వాళ్లు నీ దగ్గరకు వచ్చి మేం ఓ వ్యాపారం చేస్తాం. లేదా ఇండస్ట్రీ పెడతాం. మన ఇల్లో, పొలమో అమ్ముదాం అంటారు. అప్పుడేం చేస్తావు?"

"ముందు ఆ వ్యాపారమో మరొకటో నాకు వివరంగా రిపోర్ట్ ఇవ్వమంటాను"

"అందులో నీకు లోపాలు కనిపించాయి. ఈ ప్రాజెక్ట్ వర్కవుట్ కాదు అని నీ అనుభవం నీకు చెప్పింది. అప్పుడేం చేస్తావు?"

"అదే చెబుతాను".

"అది మీ పిల్లలు అంగీకరించరు. వాళ్లు మేం ఎలా అయినా సక్సెస్ అవుతాం అని వాదిస్తారు. అప్పుడు ఆస్తిని అమ్మి వారికి ఇస్తావా? మీతో సంబంధాలు నాకు అవసరం లేదు. మీ ప్రయత్నాలు మీరు చేసుకోండి అని వదిలేస్తావా?"

"ఇక్కడ రెండు మూడు అంశాలున్నాయి సర్. ముందు నేను నా భార్యతో మాట్లాడతాను. ఇలాంటి పరిస్థితి వుంది, మనమేం చేద్దాం అని. ఎక్కడో కొంత మంది తప్ప ఏ తల్లిదండ్రులయినా పిల్లల కోసమే ఏదయినా చేస్తారు సర్. అందుకే సంపాదిస్తారు. దాంతో పాటు చివరి రోజుల్లో భద్రతని, చిటికెడు ప్రేమని కోరుకుంటారు. అందుకే పిల్లల నుండి అవి దొరక్కపోతే కనీసం ఆస్తులు వుంటే బయటి మనుషులతో అయినా పనులు చేయించుకోవచ్చు అనుకుంటారు. అందుకే ఆస్తులని తమ పేరు మీద వుంచుకుంటారు".

"నా ప్రశ్నకి పూర్తి సమాధానం రాలేదు".

"అమ్మలకి సహజంగా పిల్లల మీద ప్రేమ వుంటుంది. తొమ్మిది నెలలు వారిని కడుపులో మోస్తారు కాబట్టి. ఇలాంటి సందర్భం వస్తే హారిక కూడా, ముందు మనకి వున్న ఆస్తిని ఇద్దరికీ సమంగా యిచ్చేయండి. మన ఆరోగ్యానికి, రోజు వారి ఖర్చులకి కొంత పక్కన వుంచుదాం. మేం ఇంతకంటే చేయగలిగింది లేదు. ఇక నుండి మీ జీవితం మీ ఇష్టం అని చెబుదాం అంటుంది. అంతేగాని సాధ్యమైనంత వరకు మీ బతుకులు మీవి. ఇవన్నీ మీకు అనవసరం అనదు. నేను కూడా అంతే...."

"నువ్వు ఇప్పుడు యూత్‌ని స్టడీ చేస్తున్నావా రిత్విక్".

చిన్నగా తలూపాడు.

"కుటుంబాలన్నీ ఒకటి కాదు. రకరకాల మానసిక స్థాయుల్లో, ఆర్థిక స్థాయుల్లో వుంటాయి. ఒక్కో ఫ్యామిలీలో మాట పట్టింపులు వస్తాయి. ఒక్క విషయం చెప్పు. నీ పిల్లలకి నీతో అభిప్రాయ భేదాలు వచ్చాయి. నీకు దూరంగా వుండాలనుకున్నారు. అలాంటి వారు నువ్వు సంపాదించిన ఆస్తులను మాత్రం ఎందుకు కాదనలేక పోతున్నారు. అవి మాత్రం కావాలి. మనుషులు అవసరం లేదు. ఇదేం ఫిలాసఫి? అంత పట్టుదల వున్నప్పుడు మీరు స్వంతంగా ఎందుకు మీ ప్రపంచాన్ని నిర్వహించుకోరు. మనందరం జీరో నుండి బయలుదేరిన వాళ్లమే కదా!"

"మీరు చెప్పింది వాస్తవం సర్. అలా పైకి వచ్చిన వారూ వున్నారు. రాను రానూ మన సమాజం మరీ క్లిష్టంగా మారిపోతోంది. ఎవరూ ఎవరికీ అర్థం కాని ఓ వాతావరణం వచ్చింది".

"అర్థం కాకపోవటం అంటూ వుండదు రిత్విక్. మనుషులు అలాంటి ప్రయత్నం చేయటం లేదు. అందుకు అనేక కారణాలున్నాయి. మీలాంటి రచయితలు, కళాకారులు ఇవన్నీ చర్చించాలి. దురదృష్టవశాత్తూ అలాంటి ప్రయత్నం తక్కువగా జరుగుతోంది".

"అందుకు కూడా రకరకాల కారణాలు సర్. ఈనాటి జీవితంలోని క్లిష్టత, బాధ్యత లేకపోవటం సాహిత్యంలోనూ వుంటుంది".

ఆయన తలూపాడు. కొద్ది సేపు ఆలోచించాడు.

"నేను కూడా ఓ పత్రిక పెట్టాలనుకున్నాను రిత్విక్" అనగానే ఆశ్చర్యంగా చూసాడు.

(సశేషం)



# సంథాల్ గిరిజనుల కొత్త సమరం

**కొండా కోనలలో జనాభా అసమతౌల్యం సమస్య తీవ్ర రూపం దాలుస్తున్నది. ఈ విషయాన్ని ధ్రువీకరిస్తూ జార్ఖండ్ ప్రభుత్వ స్పెషల్ బ్రాంచ్ రాసిన లేఖ ఒక టీవీ చానల్‌కు దొరికింది. దాని ప్రకారం ఒకప్పుడు బ్రిటిష్ ప్రభుత్వం మీద తిరుగుబాటు చేసిన గిరిజనవీరులు సంథాలుల ఆవాసం జనాభా అసమతౌల్యం సమస్యతో బాధపడుతున్నారు.**

ఇదంతా బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా చొరబడిన వారితో తలెత్తిన సమస్య. సంథాలులు 18వ శతాబ్దంలోనే పురాతన రాజ్‌మహల్ కొండలలో స్థిరపడ్డారు. సంథాల్ హూల్ పేరుతో గిరిజనోద్యమ చరిత్రలో కనిపించే గొప్ప తిరుగుబాటు వీరు చేసినదే. 1857 నాటి ప్రథమ స్వాతంత్ర్య సంగ్రా మానికి రెండేళ్ల ముందే ఆ ఉజ్జ్వల ఘట్టం చోటు చేసుకుంది. అప్పటి నుంచి, తమ భూములను గిరిజనేతరులకు విక్రయించరాదన్న నియమాన్ని చాలా కఠినంగా వారు అమలు చేసుకుంటున్నారు కూడా. కానీ ఇప్పుడు ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా వారి జనాభా అక్కడ తక్కువగా కనిపించే పరిస్థితులు ఏర్పడినాయి.

పాకూర్, సాహిబ్‌గంజ్, గొడ్డా, జంతారా, దుమ్కా, దేవగడ్ పరగణాలలో సంథాలులు నివసిస్తూ ఉంటారు. బంగ్లా చొరబాటుదారులు ఈ ప్రాంతాలకే కాకుండా, రాష్ట్రంలోని ఇతర జిల్లాలకు కూడా వచ్చారని జార్ఖండ్ నిఘా విభాగం ప్రభుత్వానికి లేఖ రాసింది. చొరబాటుదారులే అయినా ఓటర్ల జాబితాలో చోటు దొరుకుతున్నది. ఆపై వారికి మదర్సాలు ఆశ్రయం ఇస్తున్నాయి. చాలామంది అక్కడే స్థిరపడుతూ, స్థానిక గిరిజన బాలికలను వివాహం చేసుకుంటున్నారు. దీనితో అల్లుడి హోదాలో బంగ్లా చొరబాటుదారులకు భూమి కూడా దక్కుతోంది. ఈ అంశం గురించి పాకూర్ పోలీస్ సూపరింటెండెంట్ హర్దీప్ పి జనార్దన్‌ని అడిగితే, ఇది కొత్తదేమీ కాదని అన్నారు. బంగ్లాదేశీయుల చొరబాట్ల గురించి తమకు కూడా లేఖ అందిందని, కానీ శాంతిభద్రతల పరిరక్షణ మాత్రమే తమ విధి అని అన్నారు. అయినప్పటికి ఇంటెలిజెన్స్ బ్యూరో నుంచి పాత సమాచారాన్ని తీసుకుంటు న్నామని చెప్పారు.

పాకూర్ జిల్లా పశ్చిమ బెంగాల్‌లోని ముర్షిదా బాద్ సరిహద్దులోనే ఉంది. ఇక్కడ ముస్లిం జనాభా ఎక్కువ. ముర్షిదాబాద్ నగరంలోనే కాదు, ఆ నగర శివార్లలో కూడా అనేక మసీదులు, మదర్సాలు ఉన్నాయి. ఇటీవలి కాలంలో వీటి సంఖ్య పెరిగింది. ఒక్క సాహెబ్‌గంజ్‌లోనే రాష్ట్ర ప్రభుత్వం నడిపిస్తున్న 43 మదర్సాలు ఉన్నాయని సమాచార హక్కు చట్టం ఇచ్చిన నివేదిక వల్ల తెలుస్తున్నది. 2001-2011 మధ్య జనాభా పెరుగుదల లెక్కలను పరిశీలిస్తే మొత్తంగా జార్ఖండ్‌లో 14 శాతం ముస్లిం జనాభా పెరుగుదల నమోదైంది. కానీ సంథాల్ జనాభా 14.2 శాతమే పెరిగింది. పాకూర్‌లో ముస్లిం జనాభాలో 42 శాతం పెరుగుదల కనిపించగా, సంథాల్ జనాభా పెరుగుదల 19.51 శాతం. సాహెబ్‌గంజ్‌లో ముస్లింలు 37 శాతం పెరిగితే సంథాలులు 10.8 శాతం పెరిగారు. బంగ్లాదేశీ చొరబాటుదారులు సంథాలు బాలికలను పెళ్లి చేసు కోవడమే కాకుండా, అక్కడి వారి మతం మారుస్తు న్నారని దీనితో జనాభా సమతౌల్యంలో మార్పులు వచ్చాయని, ఈ సంగతి ప్రతిసారి తాను పార్ల మెంటులో ప్రస్తావించానని బీజేపీ ఎంపీ నిశికాంత్ దూబే చెప్పారు. బెంగాల్, బిహార్ రాష్ట్రాల సరిహద్దులన్నీ ముస్లిం జనాభాతో నిండిపోయాయని ఇదొక కుట్ర అని కూడా ఆయన అన్నారు. ముస్లిం జనాభా పెరగడం వల్ల గిరిజనుల అస్తిత్వానికి ముప్పు ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సంథాల్ ప్రాంతంలోకి బంగ్లా దేశీయుల అక్రమ ప్రవేశాలు 1990వ దశకం నుంచే ఉన్నాయని సాహిబ్‌గంజ్ బీజేపీ ఎమ్మెల్యే అనంత్ ఓఝా చెప్పారు. ఉధ్వా బ్లాక్‌లో ఇటీవల ఎనిమిది కొత్త పంచాయతీలు ఏర్పాటు చేశారనీ, అవన్నీ ముస్లింలు అత్యధికంగా ఉన్నవేననీ ఆయన చెప్పారు. దీనికి కారణం హేమంత్ సోరెన్, కాంగ్రెస్ నాయకత్వాల లోని ప్రభుత్వాలేనని ఆయన ఆరోపించారు. ఇక్కడ జనాభా సమతౌల్యంతో తలెత్తే ప్రమాదం నుంచి గిరి జనులను కాపాడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించ వలసిందిగా నిరుడు హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. ★



# రష్యా-ఉక్రెయిన్ యు

**రష్యా–ఉక్రెయిన్ యుద్ధానికి ఎప్పుడు తెరపడుతుంది? జెలెన్‌స్కీ రాజీ పడతారా? రష్యా వెనక్కి తగ్గుతుందా? ఇప్పుడు అన్ని దేశాలనూ కలవరపరుస్తున్న ప్రశ్న ఇది. మరోవైపు రష్యా పెంచి పోషించిన సొంత కిరాయి సైన్యం తిరుగుబాటు చేయటానికి సిద్ధం కావటం, ఎంత ఉద్ధృతంగా ఈ ప్రహసనం మొదలైందో అంతే వేగంగా పాలపొంగులా చల్లారిపోవటం కొంత ఊపిరి పీల్చుకునేలా చేసినా... వాగ్నర్ ఇంకా తోకముడవలేదు... బెలారూస్‌లోనే ఉన్నాడనే బాంబు లాంటివార్త బయటకురావడంతో, రేపేమవుతుందోననే ఉత్కంఠ కొనసాగుతూనే ఉంది.**

ఐదు వందల రోజుల క్రితం, ఓ శీతాకాలం ఉదయం రష్యా తన సరిహద్దుల్లో ఉన్న ఉక్రెయిన్‌పై సైనిక దాడికి తెగబడింది. ప్రత్యేక మిలటరీ ఆపరేషన్ ద్వారా క్రెమ్లిన్ తాను అనుకున్నది సాధించగలనని భావించింది. కానీ, ఉక్రెయిన్ తాను ఊహించినంత బలహీనంగా లేదు సరికదా.. సై అంటే సై అంటూ యుద్ధ రంగంలో కాలు దువ్వింది. పశ్చిమదేశాల సహకారంతో ఆయుధాలను సమకూర్చు కోగలిగింది. రష్యాపై వాణిజ్య ఆంక్షలను విధించగలిగింది. ఉక్రెయిన్ అధ్యక్షుడు రష్యాకు కంటిమీద కునుకు లేకుండా చేశాడు. ప్రపంచ దేశాల్లో రష్యాను ఏకాకిని చేయటానికి తన వంతు పాత్ర పోషించాడు. కాగా, 16 నెలలుగా సాగుతున్న పోరాటంలో ఈ రెండు దేశాల అధ్యక్షులు ఈ మధ్య కాలంలో చేసిన భిన్నమైన ప్రకటనలు చర్చనీయాంశంగా మారాయి.

ఉక్రెయిన్‌పై రష్యా అణ్వాయుధయుద్ధాన్ని ప్రకటించనుందా? చాలా రోజులుగా ఈ సందేహాలు వెంటాడుతున్నాయి. రష్యా అధ్యక్షుడు పుతిన్ నోటి వెంట కూడా అదే మాట వచ్చేసరికి అందరూ అప్రమత్తమయ్యారు. రష్యా భూభాగంపై దాడి చేయాలని చూసినప్పుడు మాత్రమే న్యూక్లియర్ వార్‌కి దిగుతామని స్పష్టం చేశారు పుతిన్. అటు అగ్రరాజ్యం అమెరికా మాత్రం రష్యా అణ్వాయుధాలు వినియోగిస్తుందనడానికి ఎటువంటి సంకేతాలూ లేవని వాదిస్తోంది. గత ఏడాది సైనిక చర్య ప్రారంభించి నప్పటి నుంచి రష్యాకు బెలారూస్ సహకారం అందచేస్తోంది. ఉక్రెయిన్‌పై చేస్తున్న యుద్ధంలో ఇది 'లాంచ్‌ప్యాడ్'గా మారింది. పూర్తి స్థాయిలో అణ్వాయుధాలను బెలారూస్‌కు తరలించే యోచనలో ఉంది రష్యా. 'మాపైన వ్యూహాత్మకంగా గెలవాలని చూసే వాళ్లకు ఇదో హెచ్చరిక' అని పుతిన్ స్పష్టంగా చెప్పటం అంతర్జాతీయంగా అలజడి రేపుతోంది.



**డాక్టర్ పార్థసారథి చిరువోలు**
**సీనియర్ జర్నలిస్ట్**

ఈ క్రమంలోనే ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ చేసిన వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి. స్పెయిన్ ప్రధాని పెడ్రో సాంచెజ్‌తో కలిసి పాల్గొన్న మీడియా సమావేశంలో జెలెన్‌స్కీ మాట్లాడారు. రష్యాతో సంప్రదింపులకు ఉక్రెయిన్ సిద్ధంగా ఉందని, వీలైనంత త్వరగా ఈ యుద్ధాన్ని ముగించే ప్రయత్నాలు చేస్తోందని చెప్పారు. రష్యన్ న్యూస్ ఏజెన్సీలు వెల్లడించిన వివరాల ప్రకారం.. తమ దేశ సైన్యం సరిహద్దు ప్రాంతాలను అధీనంలోకి తీసుకున్నాకే ఈ చర్చలకు సిద్ధంగా ఉంటామని స్పష్టం చేశారు. రష్యా సైనికులు అక్కడి నుంచి వెనుదిరిగితే కానీ అందుకు ఒప్పుకోనని జెలెన్‌స్కీ పరోక్షంగా చెప్పారు. క్రిమియా, డాన్‌బాస్, ఖేర్సాన్ ప్రాంతాలు ఈ యుద్ధానికి ముందు ఉక్రెయిన్ అధీనంలోనే ఉన్నాయి. రష్యా సైనిక చర్యతో అవి రష్యా ఆధీనంలోకి వెళ్లిపోయాయి. వీటిపై తిరిగి పట్టు సాధించేందుకు ఉక్రెయిన్ సైన్యం గట్టిగానే ప్రయత్నిస్తోంది.

**యుద్ధ ప్రభావం**

యుద్ధం కారణంగా 500 మంది పిల్లలతో సహా 9,083 మంది ఉక్రెయిన్ పౌరులు మరణించినట్టు ఐరాసకు చెందిన హక్కుల సంస్థ ప్రకటించింది. అయితే, ఈ సంఖ్య ఇంకా ఎక్కువే ఉండవచ్చని భావిస్తున్నారు. 6.3 మిలియన్ల మంది ఉక్రెయిని యన్లు నిరాశ్రయులయ్యారని యునైటెడ్ నేషన్స్ హైకమిషనర్ ఫర్ రెఫ్యూజీస్ (యూఎన్‌హెచ్‌సిఆర్) ప్రకటించింది. ఉక్రెయిన్‌లో 15,779 మంది పౌరులు గాయపడ్డారు. రెండు వైపుల సైన్యంలో ఎంతమంది మరణించారనే లెక్కల విషయంలో తేడాలు కనిపిస్తున్నాయి. ఈ వినాశనం దాదాపు 143 బిలియన్ డాలర్ల నష్టం కలిగించిందని కెయివ్ స్కూలు ఆఫ్ ఎకనమిక్స్ పేర్కొంది. ఉక్రెయిన్ భూభాగంలో 20 శాతాన్ని రష్యా స్వాధీనంలోకి తీసుకుందని అంచనా. ఉక్రెయిన్‌కి నాటో సభ్యత్వం ఇవ్వవల సిందిగా టర్కీ అధ్యక్షుడు ఎర్డోగాన్ కోరారు.

**వాగ్నర్ గ్రూపు తిరుగుబాటు**

రష్యాలో అధ్యక్షుడు పుతిన్ కిరాయి సైన్యం వాగ్నర్ గ్రూప్ తిరుగుబాటు ప్రపంచవ్యాప్తంగా కలకలం సృష్టించింది. సుమారు 24 గంటల పాటు తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు సృష్టించింది. నాటకీయ పరిణామాల మధ్య తిరుగుబాటుదారులు తమ తిరుగుబాటును విరమించటంతో రష్యన్లు ఒక్కసారిగా ఊపిరి పీల్చుకున్నారు. కీలకమైన రోస్తోవ్, ఓరోజెన్ నగరాలను స్వాధీనం చేసుకున్న తిరుగుబాటు వాగ్నర్ సేనలు మాస్కో దిశగా పయనిస్తున్న క్రమంలో బెలారూస్ అధ్యక్షుని జోక్యంతో, తమ పురోగమనాన్ని నిలిపి వేస్తున్నట్టు గ్రూప్ అధిపతి యెవ్‌జెనీ ప్రిగోజిన్ ప్రకటించారు. రష్యన్ల రక్తపాతాన్ని నివారించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్టు వెల్లడించారు. తాము తిరిగి ఉక్రెయిన్‌లోని యుద్ధ క్షేత్రాలకు వెళుతున్నట్టు తెలిపారు. తాను స్వయంగా పెంచి పోషించిన వాగ్నర్ గ్రూపు తిరుగుబాటు చేయడం రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు సవాలుగా నిలిచింది.



# ద్ధం ఆగేదెన్నడు..

మాస్కో దిశగా వాగ్నర్ సేనలు వస్తున్నట్టు తెలిసి వారిని ఎదుర్కొనేందుకు రష్యన్ సైనికులు సర్వ సన్నద్ధం అయ్యారు. అధికార యంత్రాంగానికి అడ్డు తగిలితే ఎవరినైనా, ఎలాంటి విచారణ లేకుండా 30 రోజులపాటు జైళ్లలో నిర్బంధించే ఆదేశాలపై పుతిన్ సంతకం చేశారు. మాస్కోకు 200 కిలోమీటర్ల దూరం వెళ్లిన వాగ్నర్ సేనలు హఠాత్తుగా తమ నిర్ణయాన్ని మార్చుకుని తిరిగి ఉక్రెయిన్‌కు వెళుతున్నట్టు ప్రకటించాయి. ఉక్రెయిన్ మాత్రం వాగ్నర్ తిరుగుబాటుపై సంతోషం వ్యక్తం చేసింది. దుర్మార్గాలకు పాల్పడేవారు వాటిచేతనే నాశనమవుతారని ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్ స్కీ వ్యాఖ్యానించారు.

ప్రపంచంలోనే అత్యంత క్రూరమైన కిరాయి సైన్యం వాగ్నర్ గ్రూప్. శత్రు దేశాల్లో తన చేతులకు మట్టి అంటకుండా ఆపరేషన్స్ నిర్వహించేందుకు వాగ్నర్ గ్రూపును అధ్యక్షుడు పుతిన్ వాడుతుంటారని సమాచారం. రష్యా సైన్యమే 1990 దశకంలో దీనిని ఏర్పాటు చేసింది. అధికారికంగా ఈ సంస్థ ఎక్కడా రిజిస్టర్ కాలేదు. వాగ్నర్ ప్రైవేట్ మిలిటరీ కంపెనీ (పీఎంసీ)ని రష్యా సైన్యానికి చెందిన మాజీ లెఫ్టినెంట్ కల్నల్ దిమిత్రీ ఉత్కిన్ ప్రారంభించారు. పుతిన్ అధ్యక్షుడయ్యాక ఈ సంస్థ ప్రిగోజిన్ చేతుల్లోకి వచ్చింది. రష్యా సైన్యానికి మద్దతుగా ఈ సంస్థ ఆఫ్రికా, మధ్య ఆసియా దేశాల్లో లెక్కలేనన్ని దారుణాలకు పాల్పడినట్టు తెలుస్తోంది. ఉక్రెయిన్‌పై రష్యా తన దాడిని ప్రారంభించటానికి ముందు వరకు ఈ సంస్థలో దాదాపు 6000 మంది కిరాయి సైనికులు ఉన్నట్టు అమెరికా అంచనా వేసింది.


ఉక్రెయిన్‌లో యుద్ధం మొదలుకాగానే ప్రిగోజిన్ రష్యాలోని అన్ని జైళ్లను సందర్శించి అక్కడ శిక్షలు అనుభవిస్తున్న దొంగలు, బందిపోట్లు, సైన్యంలో అనుభవం ఉండి తుపాకీ కాల్చడం వచ్చిన ప్రతి ఒక్కరినీ వాగ్నర్‌లో చేర్చుకొన్నారు. దీంతో సంస్థ సభ్యుల సంఖ్య ఒక్కసారిగా 50 వేలు దాటింది. ఈ సైన్యం కొద్ది నెలల క్రితం కీలకమైన బఖ్‌ముత్ నగరాన్ని స్వాధీనం చేసుకొంది. ఈ యుద్ధంలో వాగ్నర్ తీవ్రంగా నష్టపోయింది. రష్యా సైన్యాన్ని నమ్మి యుద్ధంలో ముందుండి పోరాడినా.. కీలక సమయంలో సైన్యం నుంచి మద్దతు లభించక పోవటంతో వేలమంది వాగ్నర్ సైనికులు బలయ్యారు. ఈ సమన్వయ లోపం కారణంగా ఉక్రెయిన్‌లోని సైనిక స్థావరాలపై రష్యా సైన్యం క్షిపణులు, భారీ ఫిరంగులతో దాడి చేయటంతో ఆ సంస్థకు భారీ నష్టం వాటిల్లింది. ఈ పరిణామాలతో సైనిక నాయకత్వంపై ప్రిగోజిన్ కక్ష పెంచుకొన్నాడు. నిజానికి మొదట్లో వాగ్నర్ గ్రూప్‌ను ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీని వెతికిపట్టుకొని చంపడానికే పంపించారు. కానీ, ఉక్రెయిన్ సైన్యం నుంచి ఊహించని ప్రతిఘటన ఎదురు కావటంతో ఈ కిరాయి సైనికులు పూర్తి స్థాయిలో యుద్ధంలోకి దిగాల్సి వచ్చింది. దీంతో తీవ్ర ఆగ్రహంగా ఉన్న ఆ గ్రూప్ ఏకంగా సొంత దేశంపైనే తిరుగుబాటు మొదలు పెట్టింది.

**ఎవరీ ప్రిగోజిన్?**

పుతిన్ సొంత పట్టణం సెయింట్ పీటర్స్‌బర్గ్‌కు చెందిన సామాన్య కుటుంబానికి చెందిన వ్యక్తి. పుతిన్‌కు అత్యంత సన్నిహితుల్లో, నమ్మకస్తుల్లో ఒకడిగా మారకముందు హాట్ డాగ్ (తినే పదార్థం) అమ్మకందారుగా ఉన్నాడు. సోవియట్ పాలన సమయంలో మోసం, దొంగతనం కేసులో దాదాపు దశాబ్దం పాటు జైలు శిక్ష అనుభవించాడు. ఆ తర్వాత 1990ల్లో ఓ ఫాస్ట్ ఫుడ్ కంపెనీ ప్రారంభించాడు. అనంతర కాలంలో పుతిన్, ప్రిగోజిన్‌కు పరిచయం ఏర్పడింది. ప్రిగోజిన్ స్థాపించిన కంపెనీ క్రెమ్లిన్ కోసం పనిచేయడంతో పాటు, ప్రిగోజిన్ 'పుతిన్ చెఫ్'గా పేరుగాంచాడు. 2014లో వాగ్నర్ పీఎంసీ నిర్వహణలో ప్రిగోజిన్ పాత్ర బయటకు వచ్చింది. ప్రిగోజిన్‌తో పాటు ఆపరేషనల్ కమాండర్ దిమిత్రి ఉత్కిన్, సాయుధ దళాల మాజీ కల్నల్ అండ్రీ త్రోషెవ్, పీఎంసీ కార్యకలాపాల ఇన్‌చార్జి పికలోవ్ వాగ్నర్ గ్రూపులో కీలకంగా ఉన్నారు.

**భారత్ వైఖరి**

రష్యా, ఉక్రెయిన్ యుద్ధంలో భారత్ తటస్థ వైఖరి అవలంబిస్తోందని పశ్చిమ దేశాలు విమర్శిస్తున్నాయి. కానీ వాల్‌స్ట్రీట్ జర్నల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రధాని మోదీ ఈ విషయంపై స్పష్టత ఇచ్చారు. 'మేము తటస్థ వైఖరి అవలంబిస్తున్నామని కొందరు అంటున్నారు. అది నిజం కాదు. మేం ఉక్రెయిన్–రష్యా యుద్ధం అంశంలో తటస్థంగా లేము. మేం శాంతి వైపు నిలబడుతున్నాం. దేశాల సార్వ భౌమత్వాన్ని, అంతర్జాతీయ చట్టాలను ప్రతి దేశం కచ్చితంగా గౌరవించి తీరాలి. చర్చలు, దౌత్యపరమైన మార్గాల ద్వారా మాత్రమే వివాదాలను పరిష్కరించు కోవాలి. తప్ప యుద్ధంతో కాదు. ఇరు దేశాల మధ్య సమస్య పరిష్కారం కోసం రష్యా అధినేత పుతిన్‌తో, ఉక్రెయిన్ అధినేత జెలెన్ స్కీతో పలుమార్లు మాట్లాడాను. భారత్ ఏం చేయగలదో అన్నీ చేస్తోంది. ఘర్షణలను పరిష్కరించి ఇరు దేశాల మధ్య శాంతిని, స్థిరత్వాన్ని తీసుకు వచ్చేందుకు అన్ని ప్రయత్నాలూ చేస్తున్నాం, అలాంటి ప్రయత్నాలను సమర్థిస్తున్నాం' అని ప్రధాని మోదీ వివరించారు. భారత్, చైనా సంబంధాల గురించి, భారత్, అమెరికా మైత్రి గురించి ప్రధాని తన మనోగతాన్ని, భారత్ వైఖరిని స్పష్టం చేశారు. జీ20 దేశాలకు అధ్యక్ష స్థానంలో ఉన్న భారత్ ఇప్పుడు ప్రపంచ దేశాలకు పెద్దన్న పాత్ర పోషిస్తోంది. యుద్ధం త్వరగా ముగిసిపోవాలని కోరుతోంది. ఆ రోజు కోసం ఎదురుచూద్దాం. ★



జెలెన్ స్కీ



పుతిన్

# తెలుగు నాట ఒక చిర




**భారత స్వాతంత్ర్యోద్యమం ఒక అపురూప చరిత్ర. ఆ స్మరణీయ పోరాటంలో సర్వం అర్పించినా చరిత్రపుటలకు ఎక్కలేకపోయిన జీవితాలను స్మరించుకోవడానికి ఉద్దేశించిన ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ మన తరం చూసిన అద్భుత ఘట్టం. అందులో తెలుగు ప్రాంతానికి చెందిన అల్లూరి శ్రీరామరాజుకు దక్కిన ఘన నివాళి ఇంకా అరుదైన అద్భుత సన్నివేశం. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏడాది పాటు సాగిన ఆ మహనీయుడి 125వ జయంతి వేడుకల ముగింపు ఉత్సవం జూలై 4, 2023న హైదరాబాద్‌లోని గచ్చిబౌలి మైదానంలో**

విశాఖ మన్యంవీరుడి ఆశయాలనూ, ఆయన దేశభక్తిని దేశ ప్రజలంతా ఆచరించిన నాడే ఆయనకు నిజమైన నివాళి అవుతుందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. ప్రథమ పౌరురాలు అన్నట్టే ఆయన జీవితం, పోరాటం అనన్య సామాన్యమైనవి. భావి తరాలకు స్ఫూర్తినిచ్చేవే కూడా. భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో ఆయన స్థానం అజరామరమైనదని రాష్ట్రపతి వ్యాఖ్యానించారు. భగత్‌సింగ్ వలెనే శ్రీరామరాజు కూడా భారతీయులకు చిరస్మరణీయమైన యోధుడని రాష్ట్రపతి అన్నారు. ఆమె అన్నట్టు గిరిజనుల సమస్యల ఆధారంగా ఆంగ్లేయుల మీద ఆయన అలుపెరుగని పోరాటమే చేశారు. ఈ సందర్భంగా ఆమె అల్లూరి సీతారామరాజు చలన చిత్రం కోసం శ్రీశ్రీ రాసిన తెలుగు వీర లేవరా పాటను కూడా గుర్తు చేశారు. అసలు ఆమె తెలుగులోనే ఉపన్యాసం ప్రారంభించడం కూడా గమనార్హం. శ్రీరామరాజు ఉద్యమం, నేతాజీ సుభాష్ చంద్రబోస్ పోరాటం దేశ ప్రజలను కదిలించాయని చెప్పారు. అల్లూరి పేరుతో పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో ఏర్పాటుచేసిన స్మృతివనాన్ని కూడా ఈ కార్యక్రమంలోనే వర్చువల్ విధానం ద్వారా ఆమె ప్రారంభించారు.

గడ్డిపోచలను గడ్డపారలుగా మలచిన స్ఫూర్తి ప్రదాత అల్లూరి సీతారామరాజు అని ఈ కార్యక్రమానికి హాజరైన తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర రావు కొనియాడారు. గీతలోని 'పరిత్రాణాయ సాధూనాం, వినాశాయచ దుష్కృతామ్' అన్నట్టు దీనుల కోసం అల్లూరి అవతరించారని, ఆయన దైవాంశ సంభూతులని కూడా కేసీఆర్ నివాళి ఘటించారు. తెలంగాణ గవర్నర్ డాక్టర్ తమిళి సై సౌందరరాజన్ తన ఉపన్యాసం మొత్తం తెలుగులో సాగించారు. ఆయన తెలుగు ప్రాంతానికి గెరిల్లా పోరాట పంథాను పరిచయం చేసిన యోధుడనీ, భరతమాత ముద్దుబిడ్డ అని ఆమె కొనియాడారు. అల్లూరిని ఒక ప్రాంతానికి పరిమితం చేయడం చారిత్రక దృష్టి కాలేదని, ఆయన జాతీయ నాయకుడని కేంద్రమంత్రి జి. కిషన్‌రెడ్డి ఘనంగా నివాళి ఘటించారు. తెలుగువారి పోరాట పటిమని, పౌరుషాగ్ని వేడిని ప్రపంచానికి పరిచయం చేసిన మహనీయుడు అల్లూరి అని కూడా ఆయన అన్నారు.

నిరుడు గోదావరి తీరాన ఉత్సవాలు ప్రారంభమైన ఆ క్షణాలను కూడా ఇక్కడ గుర్తు చేసుకుందాం. ఆ రోజు ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన ఉద్విగ్న భరిత ప్రసంగం ఈనాటికీ తెలుగువారి చెవులలో మారుమోగుతూనే ఉంది.

చరిత్ర పుటలలో ఉండే మనదైన మట్టి వాసనను గమనిస్తేనే, గుండె నిండా అఘ్రాణిస్తేనే చరిత్ర సరిగా అర్థమవుతుంది. పేరుకు భారతీయులే అయినా విదేశీ సిద్ధాంతాల చట్రం నుంచి, రంగుటద్దాల నుంచి చూసే వారికి మన చరిత్ర వైవిధ్యం అర్థం కాదు. అందుకే భారతీయ వైవిధ్యమూ అర్థం కావడం లేదు. తేదీలూ, కార్యకారణ సంబంధాలూ వెతుక్కుంటూ, చరిత్ర నుంచి పొందవలసిన స్ఫూర్తిని విస్మరిస్తున్నారు. దేశ గతమంటే వర్తమాన తరానికి భవిష్యత్తును గురించి దృష్టిని ప్రసాదించేది. అలాంటి సమున్నత దృక్పథం కలిగిన వారు భారత ప్రధాని నరేంద్ర మోదీ. కాబట్టే అల్లూరి శ్రీరామరాజు అనే సీతారామరాజు ఉద్యమంలోని తాత్త్వికతను గుర్తు పట్టారు. 'దమ్ముంటే మమ్మల్ని ఆపండి అంటూ శ్రీరామ రాజు నాడు బ్రిటిష్ సామ్రాజ్యానికి సవాలు విసిరారు. ఇప్పుడు 130 కోట్ల మంది ఆయన స్ఫూర్తితో మన వ్యతిరేకులకు అలాగే, దమ్ముంటే మమ్మల్ని ఆపండి అని సవాలు విసరాలి. సీతారామరాజు 125వ జయంతి సందర్భంగా ఆ యుగపురుషుడు ఇస్తున్న స్ఫూర్తితో మనం ముందుకు నడిస్తే మనల్ని ఎవరూ ఆపలేరు' అన్న గొప్ప సందేశం ప్రధాని హృదయం నుంచి ఉప్పొంగిందంటే, మనదైన చరిత్రను దేశీయమైన దృష్టితో దర్శించడమే కారణం. జూలై 4, 2022న అల్లూరి 125వ జయంత్యుత్సవాలకు పాత పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం వచ్చిన ప్రధాని మోదీ ఆ చరిత్ర పురుషుడి, యుగపురుషుడి ఖ్యాతిని, స్ఫూర్తిని దేశ ప్రజలందరికీ పరిచయం చేశారు. భారతీయులందరి తరఫున సీతారామరాజుకూ, ఆయన వెంట నడిచి త్యాగాలు చేసిన గిరిజన వీరులకు పాదాభివందనం చేస్తున్నానంటూ అనన్య సామాన్యమైన



హైదరాబాద్ 2023

# స్మరణీయ సందర్భం



**స్ఫూర్తిదాయకంగా సాగాయి. ఈ కార్యక్రమానికి భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హాజరు కావడం మరొక ప్రత్యేకత. జూలై 4, 2022న అల్లూరి 125వ జయంతి ఉత్సవాలను భారత ప్రధాని నరేంద్ర మోదీ పశ్చిమ గోదావరి జిల్లాకు వెళ్లి ప్రారంభించి, ఆ త్యాగమూర్తికి నివాళి ఘటించిన దృశ్యాన్ని తెలుగువారు ఎవరూ మరచిపోలేరు. ఈ మొత్తం కార్యక్రమాన్ని ఎంతో శ్రద్ధతో నిర్వహించిన కేంద్ర పర్యాటక శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డిని ఈ సందర్భంగా అభినందించాలి. ఇందుకు తోడ్పడిన క్షత్రియ సేవా సమితి దీక్షను కూడా విస్మరించలేం.**

సంస్కారాన్ని ప్రదర్శించారు. ఆజాదీ కా అమృత మహోత్స వాల వేళ జరిగిన ఈ కార్యక్రమం మొత్తం ఆ మహోత్స వాలకే మకుటాయమానంగా భాసిల్లేదేనంటే అతిశయోక్తి కాబోదు. 30 అడుగుల సీతారామరాజు కాంస్య విగ్రహాన్ని ప్రధాని ఆవిష్కరించడం మరింత శోభనిచ్చింది. అల్లూరి కుటుంబీకులు, మల్లుదొర కుటుంబీకులు, నాటి ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్, కేంద్రమంత్రి జి. కిషన్‌రెడ్డి, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, ప్రముఖ చలనచిత్ర నటుడు చిరంజీవి, రాష్ట్ర బీజేపీ నాటి అధ్యక్షుడు సోము వీర్రాజు, నటి, మంత్రి రోజా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దాదాపు తొమ్మిది దశాబ్దాలు సాగిన భారత స్వాతంత్ర్య సమరంలో గిరిజనులు చేసిన త్యాగాలను గుర్తు చేసే విధంగా, చరిత్ర పుస్తకాలు మరచిన ఆ త్యాగమూర్తుల గాథలను ఇప్పుడు ఇంటింటికీ చేర్చాలన్న ఆకాంక్షను వ్యక్తీకరిస్తూ, తమ ప్రభుత్వం గిరిపుత్రుల వెతలు తీర్చడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నదో మేళవించి ప్రధాని మోదీ తన అద్భుత ఉపన్యాసాన్ని సాగించారు.

అల్లూరి సీతారామరాజు, మన్యం గిరిజన వీరుల పోరాటం, త్యాగాలు, వీరగాథలే 130 మంది భారతీయు లను సంకల్ప సిద్ధి కోసం ముందుకు నడిపిస్తున్నాయని ప్రధాని మోదీ ఆనాడు అన్నారు. "తెలుగువీర లేవరా, దీక్షబూని సాగరా" అంటూ అల్లూరి సీతారామరాజు సినిమా పాటను గుర్తు చేశారు. స్వాతంత్ర్య సంగ్రా మంలో యావత్ భారతావనికే స్ఫూర్తిగా నిలిచిన నాయకుడైన అల్లూరి సీతారామరాజు పుట్టిన ఈ నేలపై మనం అందరం కలుసుకోవడం మన అదృష్టమని సమున్నత గౌరవం ప్రకటించారు. గిరిజనుల హక్కుల కోసం ఆయన పోరాడారు. అల్లూరి ఇచ్చిన మనదే రాజ్యం నినాదం... వందే భారతం అనే నినాదానికి సరితూగు తుందని కీర్తించారు ప్రధాని. ఆంగ్లేయులకు ఎదురొడ్డి పోరాడి నట్లు నేడు యువత మన దేశం కోసం ఉద్యమించాలి. ఈ రోజు కొత్త అవకాశాలు వచ్చాయి. వాటిని అందిపుచ్చుకుని దేశాన్ని ముందుకు తీసుకెళ్లాలి. అభివృద్ధికి దోహదపడాలని మోదీ పిలుపునిచ్చారు. 'ఆంధ్రప్రదేశ్‌లో దేశభక్తి పురుడు పోసుకుంది. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఇక్కడి వారే. జాతీయ జెండా రూపశిల్పి పింగళి వెంకయ్య నుంచి కన్నెగంటి హనుమంతు, పొట్టి శ్రీరాములు వరకు ఎందరో మహానుభావులు జన్మించారు. వీరంతా మన కోసం పోరాడి జీవితా లను త్యాగం చేశారు. అమృత్ మహోత్సవాల సందర్భంగా వీరి కలలను మనం సాకారం చేయాలి. అన్నిరంగాల్లో అభివృద్ధి చెందిన భారత్‌ను చూడాలంటే అన్నివర్గాలకు సమాన అవకాశాలు గల భారత్‌ను మనం నిర్మించాలి. అలాంటి పుణ్యభూమికి రావడం నా అదృష్టం' అని చెబుతూ ప్రధాని సవినయంగా శిరస్సు వంచి నమస్కారం చేశారు.




భీమవరం 2022

అల్లూరి జయంతోత్సవాలను ఘనంగా చేయాలని ఆ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు తాను వస్తానని ప్రధాని నరేంద్రమోదీ నాకు మాట ఇచ్చారని ఆ కార్యక్రమం లోను పాల్గొన్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. అల్లూరి కుటుంబం, గిరిజన సైన్యం, మల్లుదొర, వీరయ్యదొర, ఎండు పడాలు, సంకోజి ముక్కడు, వేగిరాజు సత్యనారాయణరాజు, గోకిరి ఎర్రేసు కుటుంబాలను కలిసి వారి నుంచి స్ఫూర్తిని పొందాలని పిలుపునిచ్చారు.

మన పూర్వికులు, స్వాతంత్ర్య సమరయోధులు జీవితాన్ని, రక్తాన్ని ధారపోసి స్వాతంత్ర్యం తెచ్చారు. ఈ మట్టి నుంచి అనేక అగ్నికణాలు పుట్టాయి. వారు ఎంచుకున్న మార్గాలు వేరైనా కూడా లక్ష్యం మాత్రం ఒక్కటే. అటువంటి త్యాగధనుల్లో, అటువంటి పోరాట యోధులలో ఒక మహా అగ్నికణం అల్లూరి సీతారామరాజు. ఆ యోధుడు సామాజిక ఐకమత్యం అవసరాన్ని తెలియజెప్పిన సంస్కర్త. భావాల పరంగా ఎన్నటికీ మరణం లేని ఓ విప్లవవీరుడు అన్నారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్. ఆయన నడయాడిన నేల, నేలకొరిగిన ప్రదేశం ఉన్న గడ్డకు ప్రభుత్వం జిల్లాల పునర్విభజనలో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లా అని పేరు పెట్టిన సంగతిని గుర్తు చేశారు.

అల్లూరి 125వ జయంతి ఆజాదీ కా అమృతోత్సవంతో కలిసివచ్చి తెలుగువారందరికీ చిరస్మరణీయ జ్ఞాపకంగా మిగిలింది. ★

# విశ్వవిద్యాలయాలలో

సోవియెట్ రష్యా కమ్యూనిస్టు విప్లవం తర్వాత, అదే తరహాలో బయలుదేరిన కమ్యూనిస్టు విప్లవం జర్మనీలో మాత్రం నిలదొక్కుకోలేకపోయింది. దీనితో హింస, వర్గ నిర్మూలన పంథాలతో కమ్యూనిస్టు రాజ్యాలను, ఆ భావజాల వ్యాప్తిని సాధించలేమని గ్రహించినవాడు కమ్యూనిస్టు సిద్ధాంతకర్త, ఇటలీ కమ్యూనిస్టు పార్టీ స్థాపకుడు అంటోనీ ఫ్లెమింగో గ్రామ్సి. సంప్రదాయ మార్క్సిజాన్ని వదిలి నూతన వామపక్ష భావజాలంగా (న్యూలెఫ్ట్) ఈ సిద్ధాంతం రూపాంతరం చెందాలని అతడు భావించాడు కూడా.

దీనికి కల్చరల్ హెజమనీ (cultural hegemony) అని పేరు పెట్టాడు గ్రామ్సి. ఆయా దేశాల సంస్కృతిని, సంప్రదాయాలను ధ్వంసం చేయడం ద్వారా నూతన సమాజ నిర్మాణం జరగాలని ప్రతిపాదించాడు. నేడు బాగా చర్చనీయాంశమైన ఒకిజం (Wokeism) కూడా మార్క్సిజం నూతన రూపమే. దీని అమలు మొదటగా విశ్వవిద్యాలయాల్లో మొదలై, ఆ తర్వాత సమాజాలలోకి విస్తరిస్తుంది. గ్రామ్సి యోజనలో భాగంగానే హార్వర్డ్ లాంటి ప్రఖ్యాత విశ్వ విద్యాలయాలలో ప్రొ. అజంతా సుబ్రహ్మణ్యం బలపరుస్తున్న 'క్లిష్టమైన కుల సిద్ధాంతం' (క్రిటికల్ రేస్ థీరీ), తెనిమొలి సౌందరరాజన్ (క్రిస్టియన్ మిషనరీ ప్రభావిత సామాజిక ఉద్యమకారిణి) నిర్వహించిన ఈక్వాలిటీ లాబ్స్ (Equality Labs), ఇంకా అంబేద్కర్ పేరు మీద, విదేశాల్లోని విశ్వవిద్యాలయాల్లో అనేక పేర్లతో హిందూ వ్యతిరేక కార్యక్రమాలు ప్రారంభమైనాయి. ఆపై మన కేంద్రీయ విశ్వవిద్యాలయాలు, ప్రీమియర్ విద్యాసంస్థల (IIT, IIM) వరకు చాప కింద నీరులా అవి ప్రవేశించాయి. జేఎన్‌యూ, హెచ్‌సీయూ, డీయూ, టీఐఎస్ఎస్ వంటి



కేంద్రీయ విశ్వవిద్యాలయాలలో ఈ కార్యక్రమాలు సర్వసాధారణంగా కనిపిస్తాయి. ప్రీమియర్ విద్యాసంస్థలలో 'ఒకిజం' భావజాలాలు వ్యాప్తి చెంది హిందూ, భారత్ వ్యతిరేక కార్యక్రమాలుగా రూపు దిద్దుకుంటున్నాయి. ఈ భావజాలం క్రమంగా పైన చెప్పిన విద్యాసంస్థలు, ఇతర ప్రైవేటు విశ్వవిద్యాలయాలలోకి వ్యాప్తి చెందుతున్న క్రమాన్ని అర్థం చేసుకోవాలి. కులాలు, భాషలు, ప్రాంతాలు, శరీర రంగు, ఆహారం, వేషం... ఇలా అనేక రకాలుగా, అనేక కోణాల్లో పరిశోధనల పేరుతో విద్యార్థులను విడగొట్టే ప్రయత్నాలు అక్కడ జరుగుతున్నాయి. దేశంలో ప్రతిష్టాతకంగా భావించే ఆ విద్యాసంస్థలలో జరిగే బీఫ్ ఫెస్టివల్ మొదలు కిస్ ఆఫ్ లవ్, హిందూ దేవీదేవతలను తిట్టడం, వ్యంగ్యంగా చిత్రీకరించడం, హిందూత్వను టెర్రరిజంతో పోల్చే పోస్టర్లను ప్రదర్శించడం, సీఏఏ వ్యతిరేక నిరసనలకు మద్దతు ఇవ్వడం వరకు 'న్యూ లెఫ్ట్' కార్యక్రమాలే. ఇవన్నీ బిర్సా, అంబేద్కర్, పూలే వేదికల పేరు మీద జరుగుతూ ఉంటాయి.

తాము పెట్టుబడిరీ విధానానికి వ్యతిరేకమంటూ ఒకనాడు పోరాడిన విద్యావేత్తలు నేడు కేవలం ధనార్జనే ప్రధానంగా నడుస్తూ, పెట్టుబడిదారి విధానానికి ప్రతీకలుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న విశ్వవిద్యాలయాల్లో బోధకులుగా చేరడం దేనికి సంకేతం? ఈ విషయాన్ని పక్కన పెడితే ప్రైవేట్ విశ్వవిద్యాలయాలలో సోషల్ సైన్సెస్ (సామాజిక శాస్త్రాలు), ఆర్ట్స్ అండ్ ఈస్తెటిక్స్, కల్చరల్ కోర్సుల్లో మెట్రోపాలిటన్ నగరాల నుండి వచ్చి చేరే విద్యార్థులకు హిందూత్వానికి, భారత జాతీయవాదానికి వ్యతిరేకంగా పాఠాలు చెబుతున్నారు. అలా హిందూత్వ మీద, భారత్ మీద వ్యతిరేక భావనలు కలిగించే ప్రయత్నాలు బాగా జరుగుతున్నాయి.

ఉదాహరణకు అశోక యూనివర్సిటీ. అన్ని హంగులతో, కోట్ల రూపాయల ఖర్చుతో నిర్మించిన ఈ విశ్వవిద్యాలయంలో ఫీజు కూడా ఆకాశం ఎత్తులో లక్షల్లోనే ఉంటుంది. పేద, మధ్య తరగతి విద్యార్థులు ఇక్కడ చదువుకోలేరు. కానీ సోషల్ సైన్సెస్‌కు అడ్డాగా పేరున్న ఈ సంస్థ హిందూత్వ వ్యతిరేక కార్యక్రమాలకు నిలయం. ఆ యూనివర్సిటీ జెండర్ స్టడీస్ (Gender studies Department) విభాగంలో నిర్వహించే గోష్టులు, ప్రత్యేక ఉపన్యాసాలు గమనిస్తే హిందూత్వానికి



వ్యతిరేకంగా విద్యార్థులలో ఎంతటి విషాన్ని నింపుతున్నారో అర్థం చేసుకోవచ్చు. స్వలింగ వివాహాలు, కశ్మీరీ విద్యార్థుల చేత భారత్‌కు వ్యతిరేకంగా ఉద్యమాలు చేయించడం కనిపిస్తుంది. ఆ విశ్వవిద్యాలయం Pseudo LGBTQ rights ఉద్యమాలకు వేదికగా మారిన సంగతీ గమనించవచ్చు. శారద యూనివర్సిటీ (నోయిడా)లో హిందుత్వను ఫాసిజంతో పోలుస్తూ పాఠ్యాంశాలను చేర్చారు.

అజిమ్ ప్రేమ్‌జీ యూనివర్సిటీలో డెవలప్‌మెంట్ స్టడీస్ (Development Studies), సోషల్ సైన్సెస్ వంటి విభాగాల్లో పాఠ్యాంశాలను, నిర్వహించే గోష్టులను గమనిస్తే విద్యను ఏ విధంగా విషతుల్యం చేస్తున్నారో అర్థమౌతుంది. ఎంఏ డెవలప్‌మెంట్ స్టడీస్ చదువుతున్న రిషి తివారి చేతికి దారం కట్టుకుని హిందూ ధార్మిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నాడని, ముస్లింలకు వ్యతిరేకంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాడని వామపక్ష, ముస్లిం విద్యార్థులు చేసిన ఫిర్యాదులతో సస్పెండ్ చేసిన సంగతి గత సంవత్సరం చూసిందే. ఓపీ జిందాల్ గ్లోబల్ యూనివర్శిటీలో, లా స్కూల్‌కి చెందిన అరిజిత్ ఘోష్ అనే ఫ్యాకల్టీ నిర్వాకాలు కూడా ఉన్నాయి. అవి, జమ్ముకాశ్మీర్‌ను భారత ఆక్రమిత కశ్మీర్ (indian occupied kashmir) గా గుర్తించాలని, కశ్మీర్ ఆజాదీ కోసం అందరూ పని చేయాలని విద్యార్థులకు బోధిస్తున్న వీడియో, కశ్మీర్‌కు ఆజాద్ అనే పోస్టర్స్ సోషల్ మీడియాలో వైరల్

# విషపు గాలి

అయ్యాయి. హిందూమతాన్ని అవలంబించే ప్రతి వ్యక్తిని కులతత్వవాదిగా చిత్రీకరిస్తూ, ఇస్లాంను అభ్యుదయ మతంగా, స్త్రీలకు స్వేచ్ఛ ఇచ్చే మతంగా బోధించే ప్రొ. శ్రుతి పాండే అనే ఫ్యాకల్టీ పాఠాలంటే మొత్తం హిందూధర్మానికి వ్యతిరేకంగా బీజాలు నాటడమే. ఇదే విద్యాసంస్థలో కొంతమంది ప్రొఫెసర్లు ఇచ్చిన ప్రోత్సాహంతో కొందరు విద్యార్థులు నిషేధిత బీబీసీ డాక్యుమెంటరీని ప్రదర్శించడం దేశ వ్యతిరేక కార్యక్రమమే.

ప్రఖ్యాత పారిశ్రామికవేత్తల సీఎస్సార్ ఫండ్ ద్వారా నెలకొల్పుతున్న ఈ విద్యాసంస్థలు 'న్యూ లెఫ్ట్' భావజాలం కలిగిన వ్యక్తుల చేతులలోకి వెళ్లిపోవడంతో హిందుత్వ వ్యతిరేకశక్తులకు కేంద్రాలుగా మారుతున్నాయి. ఇప్పటి వరకు నిరుద్యోగులుగా ఉన్న మార్క్సిస్ట్ విద్యావేత్తలకు ప్రధాన వనరులుగా మారుతున్నాయి. హార్వర్డ్‌లో లక్ష్మి మిట్టల్ స్కూల్ ఆఫ్ ఆర్ట్స్, కిరణ్ నాదర్ మ్యూజియం ఆఫ్ ఆర్ట్స్, ఇన్ఫోసిస్ (హిందూ వ్యతిరేకి అయిన షెల్డన్ పెల్లాక్‌కి కోట్ల రూపాయలు లైబ్రరీని నెలకొల్పడానికి ఇచ్చారు)– ఈ విధంగా అనేక ప్రైవేటు విశ్వవిద్యాలయాలలో సోషల్ సైన్సెస్ విభాగాల కేంద్రంగా హిందూ వ్యతిరేక, జాతీయవాద వ్యతిరేక భావనలు కలిగించే ప్రయత్నాలన్నీ అర్బన్ నక్సలిజం, ఓకిజం భావాల కారణంగా జరుగుతున్నవే. దీనిని మనం గుర్తించకపోతే రాబోయే రోజుల్లో ఈ విద్యాసంస్థల నుంచి వచ్చే విద్యార్థులు సమాజ విచ్ఛిన్నకరశక్తులుగా తయారయ్యే ప్రమాదం ఉంది. దీనికి సంబంధించిన అవగాహనా మనమే కలిగించాలి.

**– క్రిష్ణబాబు,** ఏబీవీపీ కార్యకర్త

---

**పుస్తక సమీక్ష**

# అనర్ఘ రత్నాల 'వ్యాసమంజూష'

సామాజిక స్పృహతో సమాజంలో జరిగే సంఘటనలను విశ్లేషాత్మకంగా చూచి వాటిలోని రుగ్మతలను, వక్రతలను, దుర్మార్గాలను, కుళ్లును తన రచనల ద్వారా పాఠక లోకానికి తెలియచేసేవాడే ఆదర్శ కవి. స్వాభిమానాన్ని, రాగ ద్వేషాలను ప్రక్కన పెట్టి, కుండబద్దలు కొట్టినట్లు రచన సాగించాడు శ్రీ జన్నాభట్ల నరసింహ ప్రసాద్. వీరి రచనలోని ప్రతి శబ్దానికి రంగు, రుచి, తావి ఉన్నాయి. దేశం పట్ల ప్రేమ ఉంది. దేశద్రోహుల పట్ల ఆగ్రహం ఉంది. మన దేశ సంస్కృతి, సంప్రదాయాలపట్ల గౌరవం, ఆభిజాత్యం కూడా ఉంది.

ఈ వ్యాస మంజూషలోని వ్యాసాలకు కాలపరిమితి లేదు. ఇక రాబోయే వంద సంవత్సరాల వరకు కూడా సమాజానికి దిక్సూచిగా పనిచేస్తాయి. మచ్చుకు కొన్ని ఉదాహరిస్తాను.

రూపాయి విలువ తగ్గటానికి కారణాలు. నిజాయతీగా ఓటు, చైనాకు చెక్కుపెట్టే సూత్రాలు, ఎన్నికల హడావిడి, రైతు సంక్షేమం, కార్పొరేట్ వ్యవస్థ మనుగడ లాంటి దేశ సమస్యలకు తనదైన పరిష్కారాలు చూపారు. ఎన్నికల కురుక్షేత్రంలో ఎప్పటికీ ధర్మానికే విజయం అనే వ్యాస కాపీలు వెయ్యి అమలాపురం ప్రాంత ప్రజలకు అందజేశారని తెలిసింది. కాకతాళీయమో లేక యాదృశ్చికమో 2019లో జరిగిన సారస్వత ఎన్నికలలో రచయిత ఊహించిన విధంగా కేంద్రంలో ప్రభుత్వాలు ఏర్పాటు కావడం గొప్ప విషయమే.

వివిధ విషయాలపై ప్రచురించిన 23 గ్రంథాలపై వీరి విశ్లేషణ అద్భుతంగా ఉంది.



**వ్యాస మంజూష**
**రచయిత:** జన్నాభట్ల నరసింహప్రసాద్
**పే.:** 200, **వెల:** రూ. 150/–
**ప్రతులకు :** రచయిత
**సెల్:** 8297263741
నవోదయ, నవచేతన పుస్తక నిలయాలు

వీరిలో రచయితే కాదు, ఉత్తమ విశ్లేషకుడు కూడా ఉన్నారని తెలుస్తుంది. నాగ్నజితి పరిణయంలో గత శతాబ్దికి విశేషాలు వివరించారు. సుధామ పీఠికలు, సభకు నమస్కారం, ఈ కల్పన బాగుంది. గంగ నుంచి గంగ వరకు, మెదక్ జిల్లా సాహిత్య చరిత్ర గ్రంథాల సమీక్షలు పరిశీలనాత్మకంగా ఉన్నాయి. సినీ నటి జమున గారి వివాహం వెనుక ఉన్న వృత్తాంతం గొప్ప ఆసక్తిదాయకంగా ఉంది. బహుశ ఈ విషయాలు ఈనాటి తరంవారికి తెలిస్తే థ్రిల్‌గా ఉంటుంది. గుంటూరు సీమ సాహిత్య చరిత్రను పెనుగొండ లక్ష్మీనారాయణ గారు రాశారు. వీరి ప్రముఖ కమ్యూనిష్టు నాయకులు.

ఈ గ్రంథంలో రచయిత నాన్నగారి పేరుతో తన పేరును విశ్లేషించుకున్నారు. తండ్రితో తన పేరు చూసుకోవడం రచయిత అదృష్టమే కదా!

పది కవితలు వ్రాశాడు. ఏ కవితకు అది గొప్పగానే ఉంది తన స్నేహితుడు చనిపోతే అతనిపై ప్రేమతో ఒక ఎలిజీ వ్రాసి ప్రచురించాడు. ఇది రచయిత ఉదాత్తకు ఉదాహరణ. ఇంతటి మంచి గ్రంథాన్ని డా॥ హిప్నా పద్మాకమలాకర్ (ఫ్యామిలీ కౌన్సిలర్) గారికి అంకితం ఇవ్వడం ముదావహం.

**– ప్రొ॥ ముదిగొండ శివప్రసాద్,** చారిత్రక నవలాచక్రవర్తి




# గోర్టా... నైజాంలో

'మతమును రాక్షస రక్త దంష్ట్రికలలో, మా భూమి లంఘించి మా కుత్తుకులను, నొక్కెడు వేళ కూడా ఎటు దిక్కుతోచక వున్నప్పుడు, బ్రతుకే దుర్భరమైనప్పుడు', ప్రతిఘటించడానికి హిందు వులు దళాలుగా ఏర్పడ్డారు. ప్రతీకార వాంఛ సర్వత్రా చెలరేగింది. కర్ణాటక, బీదర్ జిల్లాలోని గ్రామాలు –గోర్టా, హోనల్లి. బాల్కీ – కల్యాణ్ రైలు మార్గంలో ఉన్నాయి. ఖుర్షీద్ జాహి జాగీర్‌లో భాగమివి. భారత్‌కు స్వతంత్రం వచ్చాక కూడా ఇక్కడ రజాకార్లు, వారి తాబేదార్లు నిజాం అధికారాన్ని సమర్థించారు. ఈ క్రమంలోనే గోర్టా గ్రామంలో నిజాంకు ఎదురు తిరిగిన వారిని భూస్థాపితం చేశారు. ఈ పోరాటానికి ప్రత్యక్ష సాక్షి ఇరశెట్టప్ప వంకే. ఆయన చెప్పిన వివరాలను ఖండేరావు కులకర్ణి తమ గ్రంథంలో వివరించారు. హల్‌గోర్టా, హోసలి గ్రామాల్లో స్వాతంత్ర్య దినోత్సవానికి త్రివర్ణ పతాకం ఎగుర వేయడంతో ఈ పోరాటం ప్రారంభమైంది.


నిజాంను వ్యతిరేకించిన హిందువులను శిక్షించేందుకు ముస్లిం అధికారులు ఆ గ్రామాలకు పోలీసులను పంపించారు. హల్‌గోర్టాలో జెండా ఎగరవేసిన మాధవరావును అరెస్టు చేసి ఆ నేరం మోపారు. తరువాత హోసలిలో జెండా ఎగురవేసిన నేరానికి బావూరావ్ పటేల్‌ను అరెస్టు చేయడానికి వెళ్లారు. ఆయన ఆ గ్రామ పటేల్ కూడా. బావూరావ్ తనను అరెస్టు చేసేందుకు వచ్చిన ఇద్దరు పోలీసు లను గదిలో బంధించి మరుసటి రోజు వదిలేశాడు. ఈ పరిణామం అవమానకరమని గోర్టాలో ఉండే రజాకార్ నాయకుడు హిసామొద్దీన్ భావించాడు. ప్రతీకారంగా గ్రామాన్ని దోచుకుని, సర్వనాశనం చేయాలని తలిచాడు.

పోలీసులను నిర్బంధించి వదిలాడు గనుక వారు తప్పక రజాకార్ల సాయంతో హోసలిపై దాడి చేస్తారని బావూరావ్ ఊహించాడు. అదే నిజమైంది. ఇరవై ఐదు మంది పోలీసులు, రెండు వందల మంది రజాకారులు దాడికి సిద్ధంగా ఉన్నారనే సమాచారం అందింది. వెంటనే తనకు సాయంగా చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు, స్నేహితులు తరలి వచ్చారు. ఈ సంగతి రజాకార్లకు తెలిసింది. అయితే ఎంత మంది సాయంగా ఉన్నారనే విషయం తెలియలేదు. దానితో రజాకారులు హోసలి వెళ్లకుండా ఆగారు. పటేల్‌కు సాయంగా కల్యాణి గ్రామం నుంచి వచ్చిన గోపాలరావు రేపటి నుండి మనం ఆయుధాలు సిద్ధం చేసుకొనే పనిలో ఉండాలని సలహా ఇచ్చాడు. ఆరోజు రజాకార్లు రాలేదు కాబట్టి అందరూ ఆయుధాల సేకరణకు జానాపూర్, సాయెగాం గ్రామాలకు వెళ్లారు.

ఈ వార్త తెలిసిన వెంటనే రజాకార్ నాయకుడు హిసామొద్దీన్ తన ముఠాతో దాడిచేసి హొసలి గ్రామాన్ని దోచేశాడు. బావూరావ్ పటేల్ ఇల్లు దోచి, తగలబెట్టాడు. నిరాయుధులైన గ్రామస్థులు ప్రతిఘటించలేకపోయారు. పటేల్ తన గ్రామానికి పట్టిన దురవస్థ గురించి విని కోపంతో ఊగి పోయాడు. ఏ విధంగానైనా హిసామొద్దీన్‌ను తుద ముట్టించాలని ప్రతిజ్ఞ చేశాడు. రజాకార్ల వేషాలు వేసుకొని మిత్రులతోబాటు దారి కాశాడు.

గోర్టా నుండి కల్యాణ్‌కు ప్రజలు వ్యాపార నిమిత్తం వెళుతూ ఉంటారు. హిసామొద్దీన్ అదే దారిలో వెళతాడని పటేల్ తెలుసుకున్నాడు. ఈ దారి మధ్యలోనే హిసామొద్దీన్‌ను పట్టుకోవాలని పటేల్ నెల్లాళ్లు ఎదురుచూశాడు. ఒక రోజు గోర్టా రైతులు హిసామొద్దీన్‌కు లంచం ఇచ్చి తమ వెంట రక్షకునిగా రావలసిందని కోరారు. హిసామొద్దీన్ నలుగురు అనుచరులతో తుపాకులు తీసుకుని బయలు దేరాడు. ఈ విషయం బావూరావ్ పటేల్‌కు తెలిసింది. తన మిత్రులతో బాటు ఒక కాలువ గట్టు క్రింద రాత్రంతా వేచి ఉన్నాడు. నలభై ఐదు బళ్లు దాదాపు డెబ్బయి మందితో వస్తున్నాయి. వారంతా హిందు వులే అన్న సంగతి పటేల్‌కు తెలుసు. రాత్రి దాదాపు గడిచిపోయింది. మొదట దఫా వచ్చిన బండ్లతో హిసామొహిద్దీన్ లేదు. పటేల్ విసిగిపోయాడు. తెల్లవారుతూ ఉండగా గోర్టా రైతుల బండ్లు కాలువ దగ్గరకు చేరుకున్నాయి. రజాకార్ల వేషాలలో ఉన్న పటేల్ బృందం బండ్లను ఆపమని కేకేసింది. బండ్లవాళ్లు రాళ్లు విసిరారు. మేము హిందువులం మాకు హిసామొద్దీన్ ఎక్కడ ఉన్నాడో చెబితేచాలు, మీ జోలికి రాము అని గట్టిగా అరిచారు. బండ్ల మధ్యన హిసామొద్దీన్‌ను పటేల్ బృందం గుర్తించి చుట్టుముట్టింది. రామారావ్ పాటిల్, బోరోల్ అనేవారు ధైర్యం చేసి హిసామొద్దీన్‌ను కాల్చి చంపారు. బావూరావ్ పటేల్ ప్రతిజ్ఞ నెరవేరింది. బావూరావ్ పటేల్ మిత్రులతోబాటు నిజాం సరిహద్దులు దాటి తప్పించుకున్నాడు. పోలీసు చర్య తరువాత పటేల్ తన దళంతో బాటు లింగదల్లి గ్రామాన్ని విముక్తం చేసి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. అయితే పటేల్ చేతుల్లో హిసామొద్దీన్ చనిపోవటం ఘోర ఓటమిగా రజాకార్లు భావించారు. బావూరావ్‌ను ఏ విధంగానైనా నిర్బంధించాలని ప్రయత్నించారు. హత్య జరిగిన రోజు నలభై ఐదు బళ్లతోపాటు వెళ్లిన రైతులనందరిని పోలీసులు పట్టుకెళ్లి బాగా కొట్టారు. ప్రతీకార హింసతో చెలరేగిన రజాకార్లను చూసి హిందువులు భయపడిపోయారు. సరిహద్దులు దాటేసిన బావూరావ్ పటేల్ అతని మిత్రబృందం దొరికే అవకాశం లేదు. కనుక వారికి ఆశ్రయం ఇచ్చిన వారిని రజాకారులు శిక్షింపదల చారు. ఆ ఊరిలో రజాకార్లను ఎదిరిస్తున్నవాడు శరణప్ప పటేల్.

సాయుధ రజాకార్లు ముచలం గ్రామాన్ని నలువైపుల నుండి చుట్టుముట్టి కాల్పులు జరుపుతూ ప్రవేశించారు. శరణప్ప పటేల్ ఇంటిపై దాడి చేయగా నిరాయుధుడైన శరణప్ప అతని భార్య ఇద్దరు పిల్లలు ఇంట్లో తలుపులు బిగించుకొని కూర్చున్నారు. రజాకార్లు ఆ ఇంటిపై కిరోసిన్ చల్లి నిప్పు అంటించారు. ఎవరూ రాకుండా కాల్పులు జరుపు తూనే ఉన్నారు. ఇల్లు మొత్తం కాలి శరణప్ప, అతని భార్య పిల్లలు బూడిదైపోయారు. తరువాత ఆ గ్రామాన్ని దోచుకొని హింసాకాండ సాగించారు. శరణప్ప మొత్తం వంశాన్ని నాశనం చేయాలని రజాకార్లు ఆలోచించారు. కానీ ఆ సమయంలో ఇంట్లో లేని శరణప్ప తమ్ముడు మాత్రం బ్రతికి పోయాడు. తరువాత గోర్టా గ్రామాన్ని దోచుకున్నారు. గోర్టాలో ధనవంతులు చాలామంది ఉన్నారు. హిందువులతో పాటు ముస్లింలు ఉన్నారు. హిసా మొద్దీన్ ఈ గ్రామం వాడే. గోర్టా ముస్లిమ్‌లు కూడా హిసామొద్దీన్ హత్యకు ప్రతీకారం తీర్చుకోవాలని ఊగిపోతున్నారు.


మహాదేవప్ప
దుమనే నివాసం





# ఓ జలియన్‌వాలా బాగ్

గోర్టాలో పగటిపూట పంటపొలాల్లో పని చేసుకుంటున్న పటేల్ గురుపాదప్పను రజాకార్లు హత్య చేసి నదిలో సగం దాకా పాతిపెట్టారు. హత్య జరిగినప్పుడు చూసిన రైతులను ఈ విషయం బయట పెడితే చంపేస్తామని బెదిరించారు. గోర్టాలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసు క్యాంపు వేశారు. వీరు బాపూరావుతో సంబంధాల నెపంతో షావుకారు మహాదేవప్ప దుమనేను బాధించారు. దుమనే ఇంటిపై పోలీసు ఇన్‌స్పెక్టర్ దాడి చేయగా, ఆయన తన లైసెన్సుడు గన్‌ను పోలీసులకు స్వాధీనం చేశారు.

చైత్ర అమావాస్యనాడు సూర్యగ్రహణం. ఆ మరుసటిరోజు పండుగ. ఆ ఏర్పాట్లలో ప్రజలున్నారు. అదే సమయంలో గ్రామాల మీద హత్యాకాండ జరపాలని రజాకార్లు నిర్ణయించారు. ఘెడవాడి, హుయానాబాద్, చాల్కి కల్యాణ్, బేటర్ తదితర గ్రామాలపై దాడికి సుమారు రెండువేల మందితో రజాకార్లు గోర్టాలో సమావేశమయ్యారు. ఎదురైన ప్రతీ హిందువునీ నరికారు. ఇంట్లోకి చొరబడి బయటకు లాగి తలలు నరికారు. ఉదయం ఎనిమిది గంటల నుండి తలలు నరికేపని మొదలైంది. ఈ ఘోర హింసాకాండను వర్ణించడం సాధ్యం కాదన్నారు వంకే.

భీమ్‌రావ్ పటేల్ అతని భార్య తమ పిల్లలను సంరక్షించడానికి విశ్వప్రయత్నం చేశారు. రజాకార్ రసూలుకు 40 తులాల బంగారం ఇచ్చారు. దీనితో తాను రక్షణగా ఉంటానని నమ్మించాడు. బంగారం అందగానే పెద్దవాడిని చంపేశాడు. చిన్నవాడు తప్పించుకు పారిపోతుంటే తుపాకీతో కాల్చేసి, అతని శరీరాన్ని పిడకలపై కాల్చేశాడు. రామారావు పట్వారీ, నారాయణరావు ముక్తేదార్‌లను బయటకు లాగి తలలు నరికి ఆ రక్తాన్ని కాళీమాత విగ్రహానికి పూశారు. మాలా పటేల్, బసప్ప, లింగాయత్ మఠంలోని రాజయ్యను, స్వామి గణీప్ప కణజేను క్రూరంగా హత్య చేశారు. మరో ఇంట్లో మగవాళ్లను బయటకు లాగి నరకటం ప్రారంభించగా తన తమ్ముడ్ని చంపవద్దని గర్భవతి అయిన అతని అక్క అడ్డురాగా ఆమెను తన్నారు. ఆ దెబ్బకు ఆమె ప్రసవించి చనిపోయింది. పుట్టినవాడు బాబు పేరుతో పెరిగి పెద్దవాడయ్యాడు. ఆ రోజు కనపడిన ప్రతీ స్త్రీని మానభంగం చేశారు. ఆ ఒక్కరోజు చనిపోయిన వారిలో కొందరి పేర్లు అనిరుద్దప్ప, శివన్న మైత్రి, మారుతి అప్పకొనే, దూలప్ప కణజే, రామారావు వంకే, గుర్రప్ప కణజే, గంగప్ప కణజే, భీమన్న రాజోలే, శరణప్ప కణకటీ, చిన్నప్పం దార్దర్, గుర్రప్ప బరాధర్, కాళప్ప మదుకంటి, విరూపాక్షప్ప, మఠపతి బసవప్ప వంకే. ఇంతటి కష్టకాలంలోను గ్రామంలో సుమారు 500 మందిని దాచి ప్రాణదానం చేసిన వ్యక్తి హలంబరే నాగన్న.

గోర్టాలో హత్యాకాండను తప్పించుకొని దాదాపు ఐదు వందలమంది పిల్లలు, పెద్దలు మహాదేవప్ప దుమనే ఇంట్లో తలదాచుకున్నారు. దుమనే ఇల్లు ఓ చిన్నకోటలో రెండంతస్తుల మేడ. రాతి కట్టడం, చుట్టూగోడ. రెండవ అంతస్తుపై ముగ్గురు వ్యక్తులు తుపాకులతో పహరా ఉండి వారిని కాపాడారు.



కాశింశెట్టి సత్యనారాయణ
విశ్రాంత ఆచార్యుడు

దుమనే ఇంట్లో చాలా ఆయుధాలు ఉన్నాయని దాడి చేయటం సాధ్యం కాదని రజాకార్లు ఎదురుగా ఉన్న ఇంటి నుండే కాల్పులు జరిపారు. ఆ కారణంగా మారుతీ అప్పకొనే, చిన్నప్ప బరాదర్ మేడపైనే ప్రాణాలు వదిలారు. మహాదేవప్ప ఇంటిపై నుండి కాల్పులు సాగించిన వ్యక్తులలో ముఖ్యమైనవారు హలంబరే నాగన్న. అతని దగ్గర 12 బోర్ తుపాకీ, మిగతా ముగ్గురి దగ్గర మూడు తుపాకులున్నాయి. వాటితో దాదాపు 15 మంది రజాకార్లను హత మార్చారు. శివరాముడు భుజంలో నుండి గుండు దూసుకుపోయింది, హలంబరే నాగన్నతో బాటు, కాశప్ప బాల్కె, సిద్దరామప్ప వటవే దినమంతా అలసిపోయి కూడా రజాకార్లను తిప్పికొడుతూనే ఉన్నారు. నాగన్న వీరోచిత పోరువల్ల ఐదు వందల ప్రాణాలు దక్కాయి. చీకటి పడగానే రజాకార్లు వెళ్లిపోయారు. ఆ చీకటిని ఆసరా చేసుకుని ఐదు వందల మంది గోర్టాను వదిలి సురక్షిత ప్రాంతాలకు చేరుకున్నారు. దుమనే ఇల్లు ఖాళీ అయ్యింది. మరుసటి రోజు రజాకార్లు తిరిగి గోర్టాపై దాడిచేశారు. గ్రామం స్మశానంలా మారిపోయింది. శవాలపై రాబందులు, కాకులు ఎగురుతూ కన్పించాయి. రజాకార్లు దుమనే ఇల్లును సాంతం దోపిడి చేసి నేలంతా తవ్వేశారు. కారణం, పాతిపెట్టిన బంగారం దొరుకుతుందేమోనని ఆశ. ఏమీ దొరకలేదు. చివరకు నిప్పు పెట్టారు. జానాపూర్‌నుండి త్రివర్ణ పతాకం పట్టుకొని కొందరు యువకులు సహాయార్థం వచ్చారు. ఇక్కడ పరిస్థితిని చూసి వారు వెనుదిరిగారు. వారిలో మాదప్ప, కుంటప్ప, రామిశెట్టి, అలదప్ప లను రజాకార్లు వెంటబడి కాల్చి చంపారు.

ఈ హత్యాకాండల తరువాత గోర్టా గ్రామాన్ని రజాకార్లు కొన్ని నెలలు లూటీ చేశారు. అక్కడ దొరికిన ఏ వస్తువును వదల్లేదు. ధాన్యం, రేకులు, రూపాయలు, వెండి, బంగారం, తలుపులు, కిటికీలు, బట్టలు, పశువులు.. ఏది దొరికితే అది దోపిడీ చేశారు. భూములను, ఇళ్లను రజాకార్లు పంచుకున్నారు. ఇంత జరిగినా నిజాం తనకు తెలియనట్టే నటించాడు. అందుకే కృష్ణమాచారి అంటారు, 'విషము గుప్పించినాడు నొప్పించినాడు, మా నిజాం రాజు జన్మజన్మల బూజు" అని. తరువాత వినోబా భావే ప్రత్యేకంగా వెళ్లి నిర్వాసితులైన గ్రామస్థులకు ఆ గ్రామాన్ని అప్పగించారు. బూడిదపాలైన గోర్టా గ్రామం స్వాతంత్ర్యానంతరం కూడా గాయాలను మాన్చుకోలేక పోయింది. ఈ విధంగా నైజాం పాలనలో ఎన్నో జలియన్‌వాలా బాగ్ సంఘటనలు జరిగాయి.

**"కొంగు లాగిన వ్రేళ్ళు కొలిమిలో పెట్టాలె / కన్ను గీటిన కళ్ళ కారాలు చల్లాలె/ తన్నిన కాళ్లను 'దాకలి'గా వాడాలె / కందకంద కోసి కాకులకు వెయ్యల/కాలంబు రాగానే కాటేసి తీరాలె" -కాళోజీ**

నేటి యువతరం స్వర్గధామంగా భావించే దేశం, తన శాస్త్ర, సాంకేతిక, ఆర్థిక బలంతో ప్రపంచాన్ని శాసించేందుకు ప్రయత్నిస్తూ వస్తున్న దేశం. హక్కుల పేరుతోనూ, ప్రజాస్వామిక సిద్ధాంతాల పేరుతోనూ తన పైత్యాన్ని ప్రపంచంపై రుద్దుతూ తను చెప్పిందే వేదమన్నట్టుగా వ్యవహరిస్తున్న దేశం... తన ఆర్థిక బలంతో భారత్ సహా పలు దేశాల మేధావులను ఆకర్షించగలిగిన దేశమైన అమెరికా, ఇప్పుడు ఆర్థిక పతనం దిశగా పయనిస్తున్నదా? యుఎస్ఎస్ఆర్ పతనానంతరం తన అంగబలం, అర్థబలంతో ఏకధృవ ప్రపంచానికి పునాదులు వేసుకున్న అమెరికా పెత్తనానికి కాలం చెల్లుతోందా? పలువురు ఆర్థికవేత్తలు విశ్లేషణల ప్రకారం అమెరికా ఇప్పుడు తనను తాను ఆర్థికంగా సంస్కరించు కోవలసిన అవసరం ఏర్పడింది. ముఖ్యంగా, జియో ఎకనమిస్టు డా॥ అంకిత్ షా ప్రకారం, గాలిలోనుంచి డాలర్లను సృష్టించి తన పౌరులకు ఎటువంటి సమస్య తెలియని జీవన విధానాన్ని ఇచ్చిన అమెరికా మారకం విలువ కుప్ప కూలిపోతున్నది. ఇప్పటివరకూ, ప్రపంచ దేశాలన్నీ కూడా డాలరును రిజర్వు కరెన్సీగా అంగీకరించేందుకు, పెట్టుబడి పెట్టేందుకు ముందుకు రావడానికి కారణం తిరిగి అమెరికా చౌకగా డాలర్లను ముద్రించి అయినా దానిని తమకు చెల్లించగలదనే విశ్వాసమే తప్ప దాని ఆర్థిక వ్యవస్థ పునాదులు బలంగా ఉం డటంవల్ల కాదని డా॥ షా చెప్తున్నారు.

# జారుడు బల్ల

రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో ఆయుధాలను, యుద్ధ సామాగ్రిని ఇతర దేశాలకు అమ్మినందుకు బదులుగా పౌండ్లను కాక బంగారాన్ని భౌతిక రూపంలో అమెరికా సేకరించింది. దీనితో, అమెరికా బంగారం నిల్వలు అత్యధికంగా పెరిగి పోయి, డాలరు బలమైన కరెన్సీగా మారింది. అప్పటి వరకూ ఎవరి వద్ద ఎక్కువ బంగారు నిల్వలు ఉన్నాయో, ఆ కరెన్సీకి విలువ ఉండేది. తన సామ్రాజ్యవాదంతో ప్రపంచాన్ని దోచుకున్న బ్రిటన్ వద్ద నాటి వరకూ బంగారు నిల్వలు అధికంగా ఉండడం, ప్రపంచవ్యాప్తంగా వలస కాలనీలు ఉండ డంతో పౌండుకు అంతర్జాతీయంగా ఆమోదయోగ్యత ఉండేది. రెండవ ప్రపంచ యుద్ధానంతరం జరిగిన బ్రెట్టన్ వుడ్ ఒప్పందం ఫలితంగా ఏర్పడి, డాలరును రిజర్వ్ కరెన్సీగా ఆమోదించిన ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంకు, డబ్ల్యుటిఒ, గ్యాట్ వంటి ఆర్థిక సంస్థలన్నీ కూడా ఏకధృవ డాలరును ప్రోత్సహించే అంతర్జాతీయ వాణిజ్య సంస్థలని డా॥ షా అంటారు.

రెండవ ప్రపంచ యుద్ధానంతరం బంగారం నిల్వల బలంతో ముందుకు వచ్చిన అమెరికన్ డాలరు, గుట్టుచప్పుడు కాకుండా 1971 నుంచి బంగారంతో లంకెను తెంచేసి ఫియాట్ డాలరుకు శ్రీకారం చుట్టింది. అంటే, బంగారం, వెండి వంటి ఏ విలువైన లోహం కానీ ఇతర ఆస్తుల మద్దతు కానీ లేకుండానే డాలరును ముద్రించేసి అది చట్టబద్ధమైనదని ప్రకటించేసుకుంది. దీనితో, ఎక్కువ ఖర్చు లేకుండా, ఎటువంటి బాదరాబందీ లేకుండా చౌకగా డాలర్లను ముద్రించుకునే అవకాశం అమెరికాకు లభించింది. ఇక్కడి నుంచి డాలరు హవాకు తిరుగులేకుండా పోయింది.

**తొలి డీడాలరీకరణ ప్రయత్నాలు...**

ప్రపంచం అమెరికా ఎత్తుగడను గమనించలేదు అనలేం. ఎందుకంటే, ఇరాక్‌లో సద్దాం హుస్సేను, లిబ్యాలో గద్దాఫీ వంటివారు వ్యక్తిగతంగా డాలరు ఉచ్చులో నుంచి బయిటపడేందుకు తమ దేశీయ మారకంతో వ్యాపార లావాదేవీలను చేసేందుకు ప్రయత్నించి, తిరిగి అమెరికా కుట్రకు బలైపోయారు. వారిరువురి అనంతరం, గంభీరంగా ఈ ప్రయత్నం చేసింది ఐరోపా దేశాలు మాత్రమే. వారంతా కలిసి, తమ వ్యాపార లావాదేవీల కోసం డాలరు స్థానంలో 'యూరో' కరెన్సీని సృష్టించుకుని, కొంతకాలం పాటు డాలరుకు తీవ్ర స్థాయిలోనే పోటీ ఇచ్చాయి. అయితే, ఈ యూరోను బంగారంతో ముడిపెట్టకుండా డాలరులాగానే ఫియాట్ కరెన్సీగా తీసుకురావడంతో అది అమెరికా ఎత్తులకు దెబ్బతిన్నది. ప్రపంచంపై పెత్తనానికి అలవాటు పడిన అమెరికా, తెలివిగా నాటోలో సభ్యత్వం కలిగిన ఐరోపా దేశాలన్నింటినీ యుగస్లోవియాతో చిచ్చులోకి దించి, యూరో విలువను తగ్గించగలిగింది. అలాగే, చైనాను డబ్ల్యుటిఒ పరిధిలోకి తీసుకువచ్చి, ఐరోపా దేశాలకు పోటీగా భారీ ఉత్పత్తిదారుగా అమెరికా తయారు చేసింది.

నిరంతరం డాలర్లను ముద్రించగలిగిన సామర్థ్యం కారణంగానే, మేధోసంపత్తి కలిగిన వారికి భారీగా జీతాలు ముట్టచెప్పి ఆవిష్కరణలను, వ్యవస్థాపతను ప్రోత్సహిస్తూ, వాటికి పుట్టిల్లుగా మారింది. తన రిజర్వు కరెన్సీ హోదాను నిలుపుకునే క్రమంలో అమెరికా తన దేశ పౌరుల కుటుంబ వ్యవస్థలో కూడా చిచ్చు పెట్టిందన్నది డా॥ షా భావన. అమెరికాలో కుటుంబ వ్యవస్థ పునాదులు బలంగా ఉన్నంత కాలం అమెరికా డాలరు రిజర్వు కరెన్సీ హోదాపై ప్రపంచ దేశాలకు విశ్వాసం ఉండేదని, ఈ ఫియాట్ డాలర్ అమెరికా పౌరులను కుటుంబ బాధ్యతల నుంచి తప్పించిందని ఆయన అంటారు. తన పౌరుల జీవితాలను సౌకర్యవంతం చేస్తున్నామనే భావనతో ఆహార స్టాంపుల నుంచి ఆదాయ భద్రత వరకు, సామాజిక లబ్ధులు వంటి ఉచితాలను అందిస్తూ పౌరులను వారి కుటుంబాలనుంచి అమెరికా ప్రభుత్వం దూరం చేసిందన్నది ఆయన ఆరోపణ. ముఖ్యంగా, భారతీయ నాగరికతా విలువలకు భిన్నమైన ఒకటే జన్మ అన్న మతపరమైన భావన కారణంగా, జన్మెత్తింది అనుభవించడానికే అన్న రీతిలో వారి జీవితాలు సాగేలా తోడ్పడింది. డాలరు రిజర్వు కరెన్సీ హోదా కారణంగానే అమెరికా సమాజంలో కుటుంబ పతనం, నాగరికతా విలువలు విచ్ఛిన్నమై పోవడం, ఎక్కువమంది అమెరికన్లు ప్రాథమిక, మాధ్యమిక విద్యను దాటక పోవడం, ఆదుకునేందుకు ప్రభుత్వం ఎప్పుడూ సన్నద్ధంగా ఉండడంతో డబ్బు విలువ తెలియకపోవడం, పొదుపు

డి.అరుణ




# ఎక్కిన డాలర్

చేయకపోవడం, చిన్న వయసులో పిల్లలను కుటుంబం నుంచి దూరంగా పంపడం, విడాకుల సమస్య, అప్పులపై ఆధారపడి అంటే, క్రెడిట్‌కార్డులు, బ్యాంకులోన్లపై ఆధారపడి జీవించడానికి ప్రజలు అలవాటుపడ్డారు. కేవలం కుటుంబ వ్యవస్థనే కాకుండా, వ్యవసాయం, ఉత్పాదక రంగం, చిన్న వ్యాపారాలను తదితరాలన్నింటినీ ఈ రిజర్వు కరెన్సీ హోదా కోసం అమెరికా తన దేశంలో నులిమి వేసిందని, అందుకే అమెరికన్ పౌరులు వాడే ప్రతి వస్తువూ వేరే దేశం నుంచి దిగుమతి చేసుకున్నదే తప్ప, స్వంతంగా తయారు చేసుకున్నవి కావని డాక్టర్ షా అంటారు. ఇప్పటివరకూ వస్తువులను దిగుమతి చేసుకొని,అత్యంత చౌకగా ప్రజలకు అందించిన అమెరికా భవిష్యత్తులో ఆసియా దేశాలు తయారు చేసుకునే వస్తువులను కొనుగోలు చేసే స్థాయిలో కూడా ఉండదని డాక్టర్ షా భవిష్యవాణి.

ప్రస్తుతం అమెరికా రిజర్వు కరెన్సీ అంతా ఐటి రంగంలో కేంద్రీకృతమై ఉందని, డాలరు విలువ దిగజారుతున్న నేపథ్యంలో ఆ బుడగ ఎప్పుడైనా పగిలిపోయే అవకాశముందని డాక్టర్ షా విశ్లేషణ. తొలి డీడాలరీకరణ ప్రక్రియలో భాగంగా ఐరోపా దేశాలు యూరోను తీసుకువచ్చినప్పుడు, డాట్‌కాం బుడగ అలాగే పేలి పోయి, 2002నాటికి ఐటి రంగం విలువ పడిపోయింది. ఇప్పుడు కూడా సేవా రంగంలో ఉన్న ఐటి సంస్థలకు ముప్పు తప్పదని, ప్రస్తుతం పెద్ద పెద్ద ఐటి కంపెనీలన్నీ కూడా ఉద్యోగులను తొలగించి, సంస్థలను కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నాయని ఆయన అంటారు. నిన్న మొన్నటి వరకూ ట్విట్టర్, ఫేస్‌బుక్, యూట్యూబ్ తదితర సంస్థల్లో భారీ జీతాలతో ఉద్యోగాలు చేస్తూ, జల్సా జీవనశైలిని సాగించిన యువతకు ఉద్యోగాలు కోల్పోవడం, లేక జీతాలు భారీగా తగ్గడంతో ఆకాశంలో విహరిస్తూ ఒక్కసారి భూమి మీద పడ్డట్టు అయింది.

కోవిడ్ మహమ్మారి రాక ప్రపంచంలోని పరిణామాలను అనూహ్యంగా మార్చివేసింది. ఉత్పత్తి మూతపడడం, ఆర్థిక వ్యవస్థలు కుదేలుకావడం, వైద్య, ఆరోగ్య రంగాల అసలు రంగు బయిటపడడం, అభివృద్ధి చెందిన దేశాల స్వార్థ ప్రయోజనాలు ఎలా ఉంటాయో, ఎంతటి విషాదాన్ని అయినా వ్యాపార మయం చేసేందుకు ఎలా ప్రయత్నిస్తాయో ప్రపంచం చూసింది. తమ వాక్సీన్లను కొనుగోలు చేయాలన్న నిబంధనల కారణంగా, అభివృద్ధి చెందుతున్న, పేద దేశాలు సాయం కోసం భారత్ వైపు చూసిన వైనం, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని వాక్సిన్ దౌత్యం మనందరికీ గుర్తున్న విషయమే. ఈ క్రమంలోనే ప్రపంచ దేశాలు ఎదుగుతున్న భారత్‌ను, దాని శక్తి సామర్థ్యాలను గుర్తించాయన్నది నిర్వివాదాంశం. సౌదీ అరేబియా నుంచి ఆఫ్రికా దేశాల వరకూ ప్రతి దేశమూ కూడా నేడు భారత్ వైపు మొగ్గు చూపడం మనం చూస్తున్నాం.

ప్రపంచంలోనే ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ హోదాను భారతదేశం సాధించడమే కాదు ఈ క్రమంలో బ్రిటన్‌ను వెనక్కి నెట్టివేసిన విషయం తెలిసిందే. అతి కొద్ది సంవత్సరాలలో అతిపెద్ద మూడవ ఆర్థిక వ్యవస్థగా రూపొందేందుకు దూసుకు వెడుతున్న భారత్‌తో వ్యాపార ఒప్పందాలు చేసుకునేందుకు అమెరికా సహా ప్రపంచదేశాలన్నీ మక్కువ చూపుతున్నాయి. ఈ నేపథ్యంలోనే బ్రిక్స్ దేశాలు (బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, దక్షిణ ఆఫ్రికా) అన్నీ కూడా యూరో తరహాలో ఒక సామాన్య కరెన్సీని తయారు చేసే ప్రయత్నంలో ఉన్నాయి. అందువల్లనే, బంగారం సహా అమూల్య మైన లోహాలన్నింటికీ విలువ పెరిగిపోవడం, పలు దేశాలలో వాటి గనులు ఉన్నాయని వెలుగులోకి రావడం



జరుగుతున్నది. వీటి లంకెతో బ్రిక్స్ కరెన్సీ వస్తే డాలరు విలువ మరింత పతనం కాక తప్పదు. తన ప్రవేశంతో, డాలరు రిజర్వు కరెన్సీ హోదాలో 20శాతాన్ని యూరో లాక్కుంది. ఇక బ్రిక్స్ కరెన్సీ వస్తే డాలర్ పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకోవచ్చు. పైగా బ్రిక్స్ కరెన్సీ ప్రజాస్వామికంగా ఉంటుందని, దేశాలు దానిలోకి స్వేచ్ఛగా ప్రవేశించవచ్చు, నిష్క్రమించవచ్చని విశ్లేషకులు చెప్తున్నారు. ఒకవేళ ఈ ప్రయోగం విఫలమైనప్పటికీ, ఈ దేశాలు తమ లావాదేవీలకు మారకంగా తిరిగి డాలర్‌ను వాడేందుకు సిద్ధంగా ఉండవని, ద్వైపాక్షిక, బహుళ పాక్షిక ఒప్పందాల ద్వారా తమ దేశీయ కరెన్సీలతో వ్యాపార లావాదేవీలను నిర్వహించుకుంటాయని వారి చెప్తున్నారు.

డాక్టర్ అంకిత్ షా విశ్లేషణ ప్రకారం, ఉక్రెయిన్ యుద్ధం డీ డాలరీకరణ ఘర్షణ. ఐరోపా దేశాల ఆయుధాలను, ఆర్థిక వ్యవస్థలను బలహీనం చేయడం ద్వారా తన కరెన్సీకి కొంత విలువ నిలుపుకోవాలని అమెరికా ప్రయత్నిస్తున్నది. ఈ పరిణామాలన్నింటి కారణంగా, 2025-26 నుంచి అమెరికాలో వేతనాల స్థాయిలో 60శాతం, సామాజిక లబ్ధిలలో 35శాతం, 45 శాతం ఉత్పత్తుల ధరల పెరుగుదల, 25శాతం రక్షణ రంగంలో కోతలు ఉంటాయని ఆయన అంచనా. ఈ దెబ్బతో అమెరికా సామాజిక విలువలలో కూడా మార్పు రాక



తప్పదని, ఫియట్ డాలర్ కారణంగా వ్యక్తులలో పెరిగిన వ్యక్తివాదం, అహం కారం వంటివన్నీ తగ్గి, కుటుంబవిలువలను స్వీకరించే పరిస్థితి వస్తుందని ఆయన అంటున్నారు. మంచి చదువు, కుటుంబం, పొదుపు చేసే అలవాటు ఉన్నవారికే బ్యాంకు రుణాలు ఇచ్చే పరిస్థితులు రావడంతో పిల్లలు, పెద్దల ప్రస్తుత సామాజిక విలువల్లో మార్పు వచ్చే అవకాశముందని, అందుకు భారతీయ నాగరికతా విలువలే మార్గదర్శకం అవుతాయని షా అంటున్నారు.

ప్రస్తుతం, సౌదీ అరేబియా సహా అరబ్బు దేశాలన్నీ ఫియాట్ డాలరు మోజులో తాము చేసిన తప్పిదాలను గుర్తిస్తున్నాయి. ఈ డాలర్ల మోజులో తాము 50శాతం ముడి ఇంధనాన్ని ఎలా వృధా చేశామో, పెట్రో డాలరును సజీవంగా ఉంచేందుకు అర్థం లేని తీవ్రవాదానికి మద్దతునిచ్చి, అనవసరమైన ఘర్షణలలో ఎలా పాల్గొ న్నాయో గుర్తించాయి. అందుకే, ప్రస్తుతం ఆ దేశాలు తీవ్రవాదం, మతపరమైన అంశాలకు బదులుగా సామాజిక, ఆర్థిక అభివృద్ధి గురించి మాట్లాడుతున్నాయి. ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నాయి. డాలర్ పతనంతోనే, తీవ్రవాద నిర్మూలన, నిస్సైనికీకరణ, మతమార్పిడులకు బ్రేకు, అంతిమంగా కమ్యూనిజాన్ని తిరస్కరిం చే పరిస్థితులు వస్తాయనే డాక్టర్ షా విశ్లేషణ వాస్తవమయ్యే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ప్రపంచం భారతీయ నాగరికతా విలువల దిశగా ప్రయాణించేందుకు మార్గం సుగమం అయ్యే సూచనలు సుస్పష్టంగా కనిపిస్తున్నాయి. ★

## ఉమ్మడి పౌరస్మృతి



భారత్ పేరు చెప్పగానే భిన్నత్వంలో ఏకత్వం అన్న భావన వస్తుంది. కానీ ఇక్కడి పౌరులందరికీ ఒకే చట్టం వర్తించదన్న కఠోర వాస్తవం ఆ మహోన్నత భావనను వెక్కిరిస్తున్నట్టే ఉంటుంది. అయినా ఈ వాస్తవాన్ని అంగీకరించడానికి భారతదేశం దాదాపు ఏడున్నర దశాబ్దాలుగా నీళ్లు నములుతూనే ఉంది. పౌరులందరికీ ఒకే చట్టం...అంటే ఉమ్మడి పౌరస్మృతి అనివార్యమని డాక్టర్ అంబేడ్కర్ నాయకత్వంలో రూపొందిన రాజ్యాంగం ప్రస్తావిస్తోంది. ఉమ్మడి పౌరస్మృతి అవసరాన్ని భారత అత్యున్నత న్యాయస్థానం దాదాపు మూడున్నర దశాబ్దాలుగా కేంద్ర ప్రభుత్వాలకు గుర్తు చేస్తూనే ఉంది. కానీ మైనారిటీలకు అంగీకారయోగ్యం కాని ఉమ్మడి పౌరస్మృతిని తీసుకురావడం సామరస్యాన్ని భగ్నం చేసే చర్యగా చాలా ప్రభుత్వాలు పరిగణించడమే పెద్ద వైచిత్రి. అందుకు కారణం- మైనారిటీలు అంటే ముస్లింలు (ఇతర మైనారిటీ వర్గాలు ఉన్నా వారిని అలా పిలవడానికి చాలామంది ఉదారవాదులకి, కాంగ్రెస్‌కి, మేధావులకు నోరు రాదు) షరియాను వదులుకోలేరన్న వాదన. అది వారికి పరమ పవిత్రమన్న అభిప్రాయం. దానిని మార్చడం అంటే ముస్లిం మనోభావాలను గాయపరచడమే నన్న భ్రాంతి. కానీ షరియా భారతదేశ ముస్లింలు మాత్రమే కాదు...ముస్లింలు అధికంగా ఉన్న కొన్ని దేశాలు, ముస్లింలే ఎక్కువగా ఉన్నా ప్రజాస్వామ్యాన్ని ఎంచుకున్న దేశాలు, ముస్లింలు మెజారిటీగానే ఉన్నా సెక్యులరి జాన్ని పాటిస్తున్న దేశాలు కూడా అనుసరిస్తున్న మాట నిజం. కానీ ఆ దేశాలు షరియాను తాకరాని, మార్చకూడని దైవదత్త నియమావళిగా భావిస్తున్నాయా? ముమ్మాటికీ లేదు.

మన దేశంలో ఉన్న ముస్లిం పర్సనల్ లా లేదా షరియా 1937 నాటిది మాత్రమే. దీనిని ఖురాన్ అంత పవిత్రంగా చూడాలని, మార్చాలని చూడడం మనోభావాలను గాయపరచడమేనని వాదించడమంటే దబాయించడం తప్ప మరొకటి కాదు. భారత్‌లో అయినా క్రిమినల్ కోడ్ అందరికీ సమానమే. ఇక్కడ మత, కుల, ప్రాంత, వర్గ ప్రసక్తి లేదు. భారత్ సహా ముస్లిం దేశాలకు కూడా షరియాను యథాతథంగా అమలు చేయడం సవాలుగానే మారింది. షరియాకూ, ఆధునిక న్యాయవ్యవస్థకూ నడుమ

పొంతన సాధ్యం కావడం లేదు. కాదు కూడా. మారుతున్న కాలాన్ని బట్టి పదునెక్కుతున్న మానవ హక్కుల భావనకు ముస్లిం పర్సనల్ లాకు అసలే సయోధ్య కుదరడం లేదు. షరియాకు సున్నా (మహమ్మద్ ప్రవక్త ప్రవచనాలు, ఆచరణ), ఫిక్ (ముస్లిం పండితుల అవగాహన మేరకు షరియా మీద వెలువడిన భాష్యం) మూలం. అందుకే షరియాను మార్చే ప్రయత్నాన్ని మనోభావాలకు ముడిపెట్టారు. దైవదత్తమన్న హోదా ఇచ్చారు. అయితే ఇది వాస్తవం కాదని కొన్ని ముస్లిం దేశాల ద్వారా అర్థమవుతుంది. షరియా అంటే దైవదత్తం కాదు, విశ్వవ్యాప్తం కానేకాదు. భౌగోళిక, సామాజిక పరిస్థితులను బట్టి దానిలో మార్పులు చేసుకున్నారు.

చాలా ముస్లిం దేశాలలో ఫిక్ ఆధారంగా షరియా నిర్మాణమైంది. అందుకే వాటి పరిధి, అమలు విస్తృతంగా ఉన్నాయి. సౌదీ అరేబియా, ఇరాన్ చట్టానికి మూలం షరియా అనే అంటున్నాయి. ఈజిప్ట్, పాకిస్తాన్ వంటి దేశాలు పౌర చట్టాలతో పాటు షరియాను ఉపయోగించు కుంటున్నాయి. అంతో ఇంతో ప్రజాస్వామ్యం ఆశిస్తున్నారు.

ఇప్పుడు ముస్లిం ఛాందసవాదానికి ఆలవాలంగా చెప్పుకునే పాకిస్తాన్‌లోను ముస్లిం కుటుంబ చట్టంలో (1961) పలు సంస్కరణలు తీసుకువచ్చింది. ఇలాంటి సంస్కరణల ధోరణి పొరుగునే ఉన్న పాకిస్తాన్‌లో కనుపడుతున్నా మన ఉదారవాదులు గమనించకుండా దివ్యాంధుల వలె ప్రవరిస్తున్నారు. దీని ప్రకారం ఒక పురుషుడు మరొక వివాహం చేసుకోవాలంటే, అతడితో కాపురం చేస్తున్న మహిళ నుంచి లిఖిత పూర్వక అనుమతి తీసుకోవాలి. విడాకుల వివాదాలు తేల్చడానికీ, కుటుంబపరమైన సమస్యలు పరిష్కరించడానికీ ఫ్యామిలీ కోర్టులు ఏర్పాటు చేశారు. దేశ పురోగతి మందగమనంలో ఉన్నా, ఛాందసవాదులూ ఇతరుల మధ్య అధిపత్య పోరాటం కొనసాగుతూనే ఉన్నా ఈ సంస్కరణల ప్రక్రియకు మాత్రం ఎవరూ గండి కొట్టే ప్రయత్నం చేయడం లేదు. కానీ మత సూత్రాల ప్రాతిపదికగా కొన్ని మత పార్టీలు మాత్రం ఇవి సరికాదని కోర్టుల మీద ఒత్తిడి తెస్తున్నాయి.

విడాకుల విషయంలో ఈజిప్ట్ ఇంకాస్త పెద్ద



వివాహాలకు కూడా చోటు లేదు. అక్కడ చాలా సంస్కరణలకు విశేషమైన ఆదరణ లభించింది. చట్టానికి షరియా మాత్రమే పునాది కావాలని అక్కడ కొందరు వాదించే వారు ఉన్నా ట్యునీసియా తన సంస్కరణల పథం నుంచి తప్పుకోలేదు.

అసలు షరియా అనేది స్థిర చట్టం కాదు. ముస్లింల ఉమ్మడి స్మృతి కూడా కాదు. ఇందుకు చాలా ఉదాహరణలు కనిపిస్తాయి. ముస్లింలు

# షరియా శిలాశాసనం కాదు

కనిపించే తుర్కియే, ట్యునీసియా దేశాలు సెక్యులర్ న్యాయ వ్యవస్థకు షరియాను కొంతమేరకు జోడించుకున్నాయి.

ఇటీవలి కాలంలో చాలా ముస్లిం దేశాలు తమ కుటుంబ చట్టాలలో సంస్కరణలు తెచ్చాయి. అవన్నీ స్త్రీల హక్కులకు సంబంధించి ఎదురవుతున్న సమస్యలను, బాల్యవివాహాలు, బహు భార్యాత్వం, విడాకులు, ఆస్తి వారసత్వ హక్కు వంటి అంశాలలో తలెత్తుతున్న వివాదాలను పరిష్కరించుకునే క్రమంలో చేసిన సంస్కరణలు కావడం గమనించదగినది. ఆ దేశాలలో కూడా షరియా ప్రాధాన్యం తగ్గించే, ఇస్లాం సూత్రాలకు విరుద్ధమైన ఇలాంటి సంస్కరణలను ఆమోదించడం సాధ్యం కాదని ఛాందసవాదులు బెదిరింపులకు దిగినా, ఆ ప్రక్రియను మాత్రం పాలకులు నిలిపివేయడం లేదు. వివాహం విషయంలో స్త్రీకి మరిన్ని హక్కులు కల్పించడం, అలాగే విడాకులు, ఆస్తి, దత్తత వీటన్నిటి కంటె గృహహింస నుంచి రక్షణకు కుటుంబ చట్టాలలో సంస్కరణలు తేవడానికే అక్కడ మొగ్గు కనిపిస్తున్నది. అంటే స్త్రీపురుష సమానత్వం, సామాజిక న్యాయాలకు షరియా భరోసాగా ఉండాలని వారు

అడుగే వేసింది. 2000 సంవత్సరంలో అక్కడ ఇస్లామిక్ చట్టాన్ని సవరించారు. దాని ప్రకారం మహిళ ఏకపక్షంగా విడాకులకు(ఖులా) నిర్ణయం తీసుకోవచ్చు. అలాగే తన ఆర్థికపరమైన హక్కులకు రక్షణ ఉంటుంది. కనీస వివాహ అర్హత వయసు స్త్రీపురుషులిద్దరికీ కూడా 18 ఏళ్లకు పెంచారు. పిల్లలకు 15 ఏళ్లు వచ్చే వరకు పిల్లలను తల్లులు తమ దగ్గర ఉంచుకునే హక్కును కూడా కల్పించారు. ఇక్కడ కూడా పురుషుల హక్కులను పణంగా పెట్టి స్త్రీలకు హక్కులు కల్పించడం సరికాదని ఛాందసవర్గాలు విమర్శించాయి.

ట్యునీసియా ముస్లింలు అధికంగా ఉన్న దేశమే అయినా, ఇక్కడ సెక్యులరిజాన్ని అనుసరిస్తారు. ఈ దేశం 1956 నాటి పర్సనల్ కోడ్ బహు భార్యాత్వాన్ని రద్దు చేసింది. భార్య లేదా భర్త ఎవరైనా కోర్టు ద్వారా విడాకులు పొందే అవకాశం ఏర్పరిచింది. ఈ సంస్కరణ స్త్రీలకు వారసత్వ హక్కును, పురుషులతో సమాన హోదాను కల్పించింది. ఇప్పటికీ కొన్ని ఆఫ్రికా ముస్లిం దేశాలలో ఉన్న బాలికల మర్మాంగ భాగాలను తొలగించే (మతం పేరుతో) ఆచారం ట్యునీసియాలో నిషిద్ధం. అలాగే బాల్య

తమ దేశాలలో చట్టాలను నిరంతరం మెరుగు పరుచుకుంటున్నారు. ఆధునికతకు తగ్గట్టు మలుచుకుంటున్నారు. ఇందుకు చారిత్రక, రాజకీయ, సామాజిక, మతపరమైన పరిస్థితులే దోహదం చేశాయి. షరియాను బట్టి ఆధునిక చట్టాలను రూపు దిద్దుకోవచ్చు కాని, అందులో ప్రయోజనం ఉండాలన్న ఒక వాదన అక్కడ బలపడింది.

ఈ వాస్తవిక అంశాలను భారతీయ ముస్లింలు కూడా పరిగణనలోనికి తీసుకోవాలి. ముస్లిం దేశాలు తెచ్చుకుంటున్న సంస్కరణలు వాస్తవిక దృష్టితో పరిశీలించడం అత్యంత ప్రధానం. బీజేపీ ఏం చేసినా వ్యతిరేకించాలన్న మూఢత్వం, హిందూత్వం ముద్ర వేయడం భారతీయ ముస్లింలకు మేలు చేయదు. పైగా ముస్లిం మహిళలకు కీడు చేస్తుంది. దేశంలో ముస్లిం పర్సనల్‌లాను సంస్కరించాలన్న ఆశయం వందేళ్ల నాటిది. ఇప్పటికైనా ఆ సంస్కరణలను తేవాలని, రావాలని ఉద్యమిస్తున్న ముస్లిం సత్యశోధక్ మండల్, భారతీయ మహిళా ఆందోళన్ వంటి సంస్థల ఆశయానికి మద్దతు ఇవ్వడం అవసరం.

– జాగృతి డెస్క్



# స్త్రీలకు సమాన హక్కే

ఉమ్మడి పౌరస్మృతి ఆలోచన వాయిదా పడడానికీ, అందరికీ మానసిక సంసిద్ధత సమకూరిన తరువాతనే దానిని తెచ్చే ఆలోచన చేయడం మంచిది అన్నది ఒక దశలో రాజ్యాంగ పరిషత్‌కు వచ్చిన యోచన. ఆనాటి పరిస్థితులను బట్టి అది అనివార్యమేననిపిస్తుంది. భారత్–పాక్ విభజన ప్రపంచ చరిత్రలోనే అత్యంత హింసాత్మక, విషాద ఘట్టం. 1946 నుంచి ముస్లిం లీగ్ చేసిన హత్యాకాండ, ఇచ్చిన బెదిరింపులు అలాంటి అభిప్రాయానికి రావడానికి దోహదం చేశాయి. ఉమ్మడి పౌరస్మృతి ఆలోచనను వాయిదా వేసుకోక తప్పని పరిస్థితిని కల్పించాయి. అప్పటికే ముస్లిం లీగ్ నాయకుడు మహమ్మద్ అలీ జిన్నా చేసిన ప్రకటన ఉంది. 'హిందువుల కాంగ్రెస్ ప్రభుత్వం' ముస్లింలను ఇక్కడ ఇస్లాం సూత్రాలకు అనుగుణంగా బతకనివ్వదు. భారతదేశంలో మతం ఆధారంగా వివక్ష తప్పదు. అలాంటి పరిస్థితులలో ఉమ్మడి పౌరస్మృతిని ఆదేశిక సూత్రాలలో చేర్చడమే మంచిది. ఎందుకంటే భవిష్యత్తులో అయినా అలాంటి చట్టాన్ని రూపొందించి అమలు చేయడానికి ఒక ఆశ అంటూ ఉంటుంది' అన్నారు.

అయినా వివిధ సందర్భాలలో ఉమ్మడి పౌరస్మృతి అవసరం దేశ ప్రజల అనుభవానికి వస్తూనే ఉంది. రాజకీయ చర్చలు, చట్టసభలలో వాగ్యుద్ధాల స్థాయి నుంచి ఎన్నికల హామీ వరకు అది ప్రయాణించింది. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత నవంబర్ 23,1948న తొలిసారి ఉమ్మడి పౌరస్మృతి రూప కల్పన ఆలోచన తెరమీదకు వచ్చింది. రాజ్యాంగ పరిషత్‌లో ఈ ప్రస్తావన తెచ్చినవారు కాంగ్రెస్ సభ్యుడే. ఆయన పేరు మీను మసానీ. బొంబాయి నుంచి రాజ్యాంగ పరిషత్‌కు ఎన్నికైన మసానీ చర్చకు తెచ్చిన ఈ అంశం ఒక కుదుపు కుదిపింది. ఆఖరికి ఆర్టికల్ 35లో పొందుపరిచారు.

రాజ్యాంగ పరిషత్‌లో మహిళా సభ్యుల నుంచి ఉమ్మడి పౌరస్మృతికి బలమైన మద్దతు లభించింది. హన్సా మెహతా సహా 15 మంది దీనిని సమర్థించారు. ప్రాథమిక హక్కుల విభాగానికి చెందిన హన్సా మహిళలతో ఉమ్మడి పౌరస్మృతి కోసం అందరినీ ఒక జట్టుగా కూర్చారు కూడా. ఆ క్రమంలోనే రాజకుమారి అమృత్ కౌర్, డాక్టర్


## ఎవరేమన్నారు!



పర్సనల్ లాలు తెచ్చి పెట్టే వివక్షను నిర్మూలించడానికి, స్త్రీపురుష సమానత్వాన్ని సాధించడానికి యూసీసీ కావాలి సమగ్ర పౌర చట్టాన్ని ఆయన కోరారు. దాని ప్రకారం అందరికి సమాన హక్కులు, వివాహం, విడాకులు, వారసత్వ హక్కుల విషయంలో మహిళలకు హక్కులు దక్కుతాయి.

**– డాక్టర్ బీఆర్ అంబేద్కర్**
**(రాజ్యాంగ ముసాయిదా సంఘ అధ్యక్షులు)**

---



స్త్రీపురుషుల మధ్య సమన్యాయానికీ, సమాన హక్కులకీ యూసీసీ ఉపకరిస్తుంది. యూసీసీ అమలులో కొన్ని సవాళ్లు ఉన్నా న్యాయ విధానాన్ని ఆధునికం చేయవలసిన ఆవశ్యకత దృష్ట్యా యూసీసీని తీసుకువచ్చేందుకు పాటుపడాలి.

**– డా. రాజేంద్రప్రసాద్**
**(రాజ్యాంగ పరిషత్ అధ్యక్షులు)**

---



మతం ఆధారంగా ఉండే పర్సనల్ లాల స్థానంలో సంఘ సంస్కరణ కోసం, ఆధునీకరణ కోసం యూసీసీ అవసరం. సెక్యులరిజానికి, వ్యక్తిగత హక్కుల రక్షణకు అది ఉపకరిస్తుంది. సమైక్యంగా సాగదలిచిన పురోగమన జాతికి అది అవసరం.

**– జవాహర్‌లాల్ నెహ్రూ (ప్రథమ ప్రధాని)**

---



వర్గాలు, మతాల ఆధారంగా ఉండే పర్సనల్ లాల తెచ్చే విభజనను నివారించి, జాతీయ సమగ్రతకు దోహదం చేస్తుంది. మతం, సామాజిక నేపథ్యాలతో పనిలేకుండా పౌరలందరికీ వర్తించే ఒక చట్టం ఉండాలి.

**– సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్**
**(డిప్యూటీ ప్రధాని, కేంద్ర హోం మంత్రి)**

---



మహిళకు న్యాయం జరగడానికీ, దేశ పౌరులందరికీ ఒకే చట్టం కోసం యూసీసీ అవసరమే. ఒక సమగ్ర పౌర స్మృతి వల్ల స్త్రీపురుష సమానత్వం, సామాజిక న్యాయం సాధించవచ్చు.

**– అల్లాడి కృష్ణస్వామయ్యర్**
**(రాజ్యాంగ పరిషత్ సభ్యులు, అడ్వకేట్)**




# ధ్యేయం

అంబేద్కర్, మీనూ మసానీ, కేఎం మున్షీ, అల్లాడి కృష్ణస్వామి అయ్యర్ ఉమ్మడి పౌరస్మృతి కోసం గట్టిగా వాదించారు. మొత్తం కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి పౌరస్మృతికి మద్దతు పలికింది. అందులో ప్రథమ ప్రధాని జవాహర్‌లాల్ నెహ్రూ కూడా ఉన్నారు. ఉమ్మడి పౌరస్మృతిలో భారతదేశం సంతరించుకునే అంశాలుగా వీరు చెప్పినవి– స్త్రీ పురుష సమానత్వం, జాతీయ సమైక్యత, సమగ్రత, సెక్యులరిజం, వ్యక్తిగత హక్కుల రక్షణ, న్యాయవ్యవస్థ ఆధునీకరణ, భిన్న భిన్న ఆచారాల సమన్వయం. ఇవాళ వాళ్ల వారసులుగా చెప్పుకుంటున్న కాంగ్రెస్ పార్టీ అదే ఉమ్మడి స్మృతిని తిక్క వాదనలతో, విధ్వంసక ధోరణితో వ్యతిరేకిస్తున్నది.

మద్రాస్ నుంచి రాజ్యాంగ పరిషత్‌కు వచ్చిన మహమ్మద్ ఇస్మాయిల్ రాజ్యాంగ పరిషత్‌లోనే ఉమ్మడి పౌరస్మృతిని వ్యతిరేకించినవారిలో మొదటివారు. నజీరుద్దీన్ అహ్మద్, మెహబూబ్ అలీ బేగ్, బి పోకార్ సాహెబ్, అహమ్మద్ ఇబ్రహీం హస్రత్ మోహానీ ఆయన వెనుక నిలిచారు. ఈ వ్యతిరేకతను వ్యక్తం చేయడానికి వారు ఎన్నుకున్న నినాదం– ఇంక్విలాబ్ జిందాబాద్. చిత్రం కదా! ఇంక్విలాబ్ జిందాబాద్ అనేది భగత్‌సింగ్ నినాదం. అర్థం– విప్లవం వర్ధిల్లాలి. వీళ్ల వ్యతిరేక వాదనలోని అంశాలు– తమ మత, సాంస్కృతిక అస్తిత్వాన్ని కాపాడుకోవడం, ఉమ్మడి పౌరస్మృతి వస్తే ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లుతుందని చెప్పడం, భిన్నత్వాన్ని సంక్లిష్టం చేసే ప్రమాదం, సాంఘిక అశాంతికి అవకాశం; భిన్నత్వం, బహుళత్వాల రక్షణ.



**భి**న్న భిన్న సంస్కృతులు, జీవన విధానం ఉన్న దేశంలో యూసీసీ వంటి చట్టం అమలు గురించి ఆలోచించవలసి ఉంటుంది. యూసీసీ సామాజిక న్యాయాన్ని సమర్థించేదిగా ఉండాలి. మరింత సామరస్యం కలిగిన సమాజ స్థాపన కోసం వివక్షను నిర్మూలించేదిగా ఉండాలి.

**– టీటీ కృష్ణమాచారి**
**(రాజ్యాంగ పరిషత్ సభ్యులు)**

---



**వి**వక్షను రూపుమాపి, మహిళలకు కూడా సమాన హక్కులు వర్తింప చేయడానికి యూసీసీ అత్యవసరం. యూసీసీని రాజ్యాంగం సమర్థిస్తున్నది. ఇది సామాజికాభివృద్ధికి దోహదం చేస్తుంది.

**– హన్సా మెహతా (సామాజిక కార్యకర్త, రాజ్యాంగ పరిషత్ సభ్యురాలు)**

---



**ప్ర**తి పౌరుడికీ మతాచారాలతో ఉండే పర్సనల్ లాను అమలు చేయడం సరికాదు. దేశ పౌరులందరికీ ఉమ్మడి చట్టం తీసుకురావడం ప్రభుత్వాల కర్తవ్యం. దీనిని గుర్తించాలి.

**– రాజ్‌కుమారి అమృత్‌కౌర్**
**(రాజ్యాంగ పరిషత్ సభ్యురాలు)**



**మ**తాల వారీ విభజనను నివారించడానికి యూసీసీ కావాలి. క్రోడీకరించిన న్యాయ సూత్రాలతో ఇది సాధ్యం. పౌరులందరికి సమాన హక్కులు ఇచ్చి, జాతీయ సమగ్రతను కాపాడుతుంది.

**– హెచ్‌వి కామత్**
**(రాజ్యాంగ పరిషత్ సభ్యులు)**

---

**మ**తం ఆధారంగా ఉండే చట్టాలను పక్కన పెట్టి ఆధునిక, ప్రయోజనకరమైన న్యాయ వ్యవస్థను స్థాపించుకోవాలి. మహిళల హక్కుల రక్షణ అవసరాన్ని గుర్తించాలి. యూసీసీ ద్వారా సామాజికమైన పురోగతి సాధ్యమవుతుంది.



**– కేఎం మున్షి**
**(రాజ్యాంగ పరిషత్ సభ్యులు)**

---

**యూ**సీసీ అమలులో ఎదురయ్యే సవాళ్లను దృష్టిలో ఉంచుకోవాలి. వాటిని వాస్తవికంగా చూడాలి. సంస్కరణలను దశలవారీగా ప్రవేశపెట్టాలి. పర్సనల్ లాలకు ఉన్న సున్నితత్వం దృష్ట్యా యూసీసీ తేవడంలో సంప్రదింపులకు ప్రాధాన్యం ఇవ్వాలి.




**– ఆచార్య జేబీ కృపలానీ (కాంగ్రెస్ నేత, రాజ్యాంగ పరిషత్ సభ్యుడు)**



# యూసీసీ: కేంద్ర

చట్టాల అమలులో వివక్ష రాజ్యాంగం దేశ పౌరులకు కల్పించిన ప్రాథమిక హక్కులకు విఘాతం కాకూడదు. చట్టాల అమలులో పౌరులందరికి సమానత్వం ఉండాలని రాజ్యాంగం చెబుతున్నది. మన రాజ్యాంగాన్ని రాసే సమయంలో అన్ని ప్రకరణలను, ముఖ్యంగా ప్రాథమిక హక్కులను పొందుపరచే అంశంలో రాజ్యాంగ పరిషత్ లోతుగా అధ్యయనం చేసి పార్లమెంటుకు పంపింది. అక్కడ చర్చ అనంతరం ఆమోదించిన అంశాలే నేడు మన రాజ్యాంగంలో ప్రకరణలుగా ఉన్నాయి. వాటి ఆధారంగా అన్ని వ్యవస్థలు నడుస్తున్నాయి. కాలమాన పరిస్థితుల దృష్ట్యా యుసీసీ (ఉమ్మడి పౌరస్మృతి) వంటి అంశాలను అనుకూలతలను బట్టి భవిష్యత్తులో అమలు చేసే విధంగా

ఉమ్మడి పౌరస్మృతి (యూసీసీ)కి కొంతవరకు దేశ విభజన నేపథ్యం కూడా ఉంది. పాకిస్తాన్ ఏర్పడినప్పటికీ ఇష్టమున్న మైనార్టీలు భారత పౌరులుగా కొనసాగవచ్చనీ, విభజిత పాక్ ప్రాంతంలో ఉన్న హిందువులు, బౌద్ధులు, సిక్కులు, క్రైస్తవులు కావాలనుకుంటే అక్కడి పౌరులుగా కొనసాగ వచ్చని నిర్ణయం తీసుకున్నారు. తరువాత భారతదేశంలో నివసిస్తున్న మైనార్టీలకు రాజ్యాంగం ద్వారా రిజర్వేషన్ వంటి ప్రత్యేక హక్కులు కావాలని పార్లమెంట్‌లో ఆ వర్గనాయకులు కోరారు. ఈ అంశం మీద రాజ్యాంగ నిర్మాత డా.అంబేడ్కర్ పార్లమెంట్‌లో మాట్లాడుతూ, ప్రత్యేక దేశం ఇచ్చిన తరువాత వారికి మత ప్రాతిపదికన ప్రత్యేక హక్కులకు అవకాశం లేదని చెప్పారు. మరోవంక సమానత్వ స్ఫూర్తితో పౌరులందరికి కుల, మత, జాతి, వర్ణ, లింగ వివక్ష లేకుండా రాజ్యాంగం ద్వారా ప్రాథమిక హక్కులు ఇచ్చారు. అవి, సమానత్వపు హక్కు (ఆర్టికల్ 14 నుండి 18 వరకు), వాక్ స్వాతంత్ర్యం, దేశంలో నివసించే హక్కు, ఆర్థిక స్వేచ్ఛ తదితర హక్కులు (ఆర్టికల్ 19 నుండి 22 వరకు), బలవంతపు దోపిడీ నివారించే హక్కు (ఆర్టికల్ 23 నుండి 24 వరకు), మత స్వేచ్ఛ (ఆర్టికల్ 25 నుండి 28 వరకు), సాంస్కృతిక, విద్య హక్కు (ఆర్టికల్ 29 నుండి 30 వరకు), రాజ్యాంగ పరిహారపు హక్కు (ఆర్టికల్ 32 నుండి 35 వరకు).



లంకా దినకర్
B.com.,F.CA.

ఇప్పుడు మళ్లీ చర్చకు వచ్చిన యూసీసీ వెనుక స్ఫూర్తి – ఒకే దేశం–అందరికి సమాన చట్టం. అందరికి చట్టాలు సమానంగా అమలు చేయాలన్న భావన నిజమైన సెక్యులర్ భావన. ముఖ్యంగా ఒక వర్గం మహిళల ప్రాథమిక హక్కులు హరించే విధంగా పర్సనల్ లా రూపంలో ఉన్న ప్రత్యేక చట్టాలు అమలైతే అది ఏ విధమైన సెక్యులరిజం? దానికి మద్దతు ఇచ్చేవారు సెక్యులరిస్టులు ఎలా అవుతారు? తప్పు చేసిన వారికి లేదా బాధితులకు అవకాశాలను బట్టి పబ్లిక్ లాను వినియోగించుకుంటూ, వారికి వ్యక్తిగత లబ్ధి కోసం మాత్రం పర్సనల్ లా అంటే కొంతమంది జీవితాలు దారుణ వివక్షకు గురి అవుతాయి. ఇది వాస్తవంగా కనిపిస్తున్నదే అయినా, ఉమ్మడి పౌరస్మృతి చర్చకు వచ్చినప్పుడు ఉదార వాదం, సెక్యులరిజం అంటూ మాట్లాడేవారందరు మౌనం దాల్చడం బుజ్జగింపు రాజకీయాల కోసమే.

దీనికి మధ్యప్రదేశ్, ఇండోర్‌కు చెందిన షాబానో బేగం కేసు పెద్ద ఉదాహరణ. సుప్రీంకోర్టు తీర్పుని కేవలం ఓటు బ్యాంకు రాజకీయం కోసం రాజీవ్ గాంధీ నేతృత్వంలోని నాటి కేంద్ర ప్రభుత్వం ఆర్డినెన్సు ద్వారా నీరు గార్చింది. భారత సమాజం తల దించుకునే విధంగా వ్యవహరించి షాబానో వంటి పేద మహిళల ప్రాథమిక హక్కులు కాలరాచింది. 62 ఏళ్ల షాబానో విడాకుల అనంతరం సెక్షన్ 125 సిఆర్‌పిసి క్రింద చట్ట ప్రకారం నెలవారీ నిర్వహణ ఖర్చులను తన భర్త నుండి పొందే అవకాశం అత్యున్నత న్యాయస్థానం ఇచ్చినప్పటికీ కోల్పోయింది. సుప్రీం కోర్ట్ తీర్పును తొక్కిపెడుతూ నాటి కేంద్రం తెచ్చిన చట్టం మైనార్టీ మహిళలకు శరాఘాత మయింది. పర్సనల్ లా మాటున ఇటువంటి అసమానతలు ఉన్నందున రాజ్యాంగ రచన సమయంలో డాక్టర్ అంబేడ్కర్ యూనిఫామ్ సివిల్ కోడ్ కోసం ఆర్టికల్ 44 ని పొందుపరిచారు. భవిష్యత్తులో ప్రభుత్వాలు తగిన సమయంలో చట్టం చేయాలని నిర్దేశించారు. ఆయన దృష్టిలోని వాస్తవికతకు ఇది అద్దం పడుతున్నది. రాజకీయ అవసరాల కోసం నిత్యం డాక్టర్ అంబేడ్కర్ పేరును నిత్యం ఉచ్చరించేవారు యూనిఫామ్ సివిల్ కోడ్ విషయంలో ఆయన ఇచ్చిన స్ఫూర్తిని ఎందుకు గౌరవించరు?

యూసీసీ స్ఫూర్తి ఎంతటిదో గోవా అనుభవాలు కూడా చెబుతున్నాయి. గోవాలో చిరకాలంగా పోర్చుగీస్ వారి వల్ల యూనిఫామ్ సివిల్ కోడ్ అమలులో ఉంది. 2019 నాటి జోస్ పౌలో కౌటిం' కేసులో సుప్రీం కోర్టు గోవాలో ఏ ఇబ్బంది లేకుండా యూనిఫామ్ సివిల్ కోడ్ అమలు జరుగుతున్న సంగతిని గుర్తు చేసింది. ఇందిరాగాంధీ ప్రభుత్వం 1981లో గోవాలోనూ పర్సనల్ లా ను ప్రవేశపెట్టే యోచనతో ఒక కమిటీ ఏర్పాటు చేసినప్పుడు అక్కడి మైనార్టీ మహిళలు, యువకులు తామంతా యూనిఫామ్ సివిల్ కోడ్ క్రిందనే జీవిస్తామని చెప్పడంతో ఆ ప్రయత్నం విరమించారు. అయితే, గోవా యూసీసీ వల్ల అక్రమ సంబంధంతో విడాకుల విషయంలో మహిళలకు అన్యాయం జరుగుతున్నది. కాబట్టి ఆ లోపాన్ని కూడా కొత్త యూసీసీ ద్వారా నివృత్తి చేసే అవకాశం ఉంది.

ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అన్ని వర్గాల కోసం, వారు శాంతి సామరస్యాలతో కలిసి జీవించడానికి, సమానత్వం కోసం సంస్కరణలను తీసుకువచ్చింది. నేడు ఉమ్మడి పౌరస్మృతి తేవడం ద్వారా దేశ మహిళలందరి హక్కుల పరిరక్షణకు ప్రయత్నం చేస్తున్నది. గతంలో ట్రిపుల్ తలాక్ నిషేధ చట్టాన్ని రూపొందించి నప్పుడు మైనార్టీల ఆచార వ్యవహారాలలో ప్రభుత్వ జోక్యం అంటూ కొందరు రెచ్చగొట్టారు. కేంద్ర ప్రభుత్వ మంచి ఉద్దేశాలను వ్యతిరేకించారు. కశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని ఇస్తున్న ఆర్టికల్ 370, ఆర్టికల్ 35ఎ రద్దు చేసినప్పుడు కొన్ని రాజకీయ ప్రేరేపిత వర్గాలు

# ప్రభుత్వ బాధ్యత

ఆదేశికసూత్రాలలో చేర్చారు. అంటే దీర్ఘకాలం వాటిని ఆదేశికసూత్రాలకు పరిమితం చేయమని కాదు. ఇందుకు సంబంధించిన చట్టాలను భవిష్యత్తులో చేయవలసిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. మెజారిటీ సభ్యుల అనుకూల ఓటింగ్‌తో రాజ్యాంగ పరిషత్ ముసాయిదా కమిటీ చైర్మన్ డా. బీఆర్ అంబేడ్కర్ ఆధ్వర్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. మత ఆధారిత పర్సనల్ లాలో అవసరమైన మార్పులు చేర్పుల ద్వారా వ్యక్తుల ప్రాథమిక హక్కుల రక్షణకు ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలన్నది ఆ నిర్ణయం ఉద్దేశం.



వ్యతిరేకించాయి. కానీ నేడు కశ్మీరీలు ఆర్థిక స్వావలంబనతో శాంతియుతంగా జీవిస్తున్నారు. సీఏఏ చట్టం విషయంలోను ఇదే విష ప్రచారం జరిగింది. దీని ద్వారా దేశంలో మైనార్టీల పౌరసత్వం రద్దు చేస్తారని చెప్పి కొంతమందిని ఉసిగొల్పారు. ఈ చట్టం ద్వారా దేశంలో ఎవరైనా పౌరసత్వం పోగొట్టుకున్నారా అంటే ఇప్పుడు సమాధానం లేదు.

యూసీసీ దేశంలో నివసించే వారందరికీ చట్టాలు సమానంగా వర్తించేలా చేస్తుంది. దీనికి వ్యతిరేకంగా కొందరిని రెచ్చగొట్టే ప్రయత్నం చేయడమంటే దేశంలో సమానత్వాన్ని శాశ్వతంగా సమాధి చేయడమే.

ట్రిపుల్ తలాక్, ఆర్టికల్ 370 రద్దు, సీఏఏ అనంతరం ఒక వర్గం హక్కులు హరించివేస్తారంటూ ప్రచారం చేసిన వారు కొన్ని ప్రశ్నలకు సమాధానం చెప్పాలి. గరీబ్ కల్యాణ్ యోజన, జాతీయ ఆహార భద్రత చట్టం పరిధిలో 80 కోట్ల మంది లబ్ధిదారు లలో అన్ని వర్గాలు ఉన్నాయా, లేదా? పీఎంఏవై గృహాల 1.20 కోట్ల లబ్ధిదారులలో అన్ని వర్గాలు ఉన్నాయా, లేదా? అయుష్మాన్ భారత్ క్రింద 10.70 కోట్ల కుటుంబాలకు సంబంధించిన 50 కోట్ల లబ్ధిదారుల కోసం ఇప్పటి వరకు ఖర్చు పెట్టిన రూ. 50,000 కోట్లు అన్ని వర్గాలకు అందాయా? లేదా? 45.70 కోట్ల జనధన్ ఖాతాల ద్వార గత 9 సంవత్సరాలలో లబ్ధిదారులకు జరిగిన రూ.30 లక్షల కోట్ల నగదు బదిలీలో అన్ని వర్గాలు ఉన్నాయా? లేదా? రైతులకు ప్రతి సంవత్సరం పెట్టుబడి సహాయం కోసం ఇచ్చే రూ. 6000లో అన్ని వర్గాలు ఉన్నాయా? లేదా? కేంద్ర ప్రభుత్వం ఉచితంగా అందించిన 220 కోట్ల డోసుల కరోనా వ్యాక్సినేషన్‌ను అన్ని వర్గాలు అందుకున్నాయా? లేదా? భారతదేశంలో అర్హులైన అందరికి సమాన హక్కుగా ప్రభుత్వ పథకాలు అందుతున్నా ఒక వర్గాన్ని ఓట్ల కోసం రెచ్చగొట్టడం ఇంకా ఎంతకాలం? ★



## స్మార్ట్ ఇండియా నిర్మాణానికి

# 'స్మార్ట్ సిటీ మిషన్'

కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నగరాలు అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నాయనే చెప్పాలి. ఈ-గవర్నెన్స్, స్మార్ట్ సిటీ మిషన్, సమీకృత కమాండ్ అండ్ కంట్రోల్ కేంద్రం, సీసీటీవీ నెట్‌వర్క్ ద్వారా పట్టణ పాలనను మెరుగుపరచడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం 2015 జూన్ 25న స్మార్ట్ సిటీ మిషన్‌ను ప్రతిష్ఠాత్మంగా ప్రారంభించింది. ఈ మిషన్ కింద స్మార్ట్ ఇన్ఫ్రాస్ట్రక్చర్‌లోనూ, జీవన నాణ్యతా మెరుగుదలలోనూ ఏడేళ్లలో దేశం చెప్పుకోదగ్గ ప్రగతిని సాధించింది.

మధ్యప్రదేశ్‌లో కొవిడ్ 19 కేసు మొట్టమొదటగా నమోదైన నగరం జబల్పూర్. ముందెన్నడూ తెలియని కొత్త అంటువ్యాధితో వ్యవహరించటానికి కొన్ని యాజమాన్య పద్ధతులు అవసరం. ఒక స్మార్ట్ కంట్రోల్ రూమ్, అదే విధంగా సమీకృత కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ అవసరమైంది. స్మార్ట్ సిటీ మిషన్ తొలిదశలో భాగంగా జబల్పూర్‌కు అవి అందాయి. కరోనా వైరస్ మీద యుద్ధంలో అవి ఎంతగానో ఉపయోగపడ్డాయి. ఆ విధంగా జబల్పూర్ అధికార యంత్రాంగం తొలిదశలోనే కరోనా వైరస్‌ను పసిగట్టి, కొంతమేర కట్టడి చేయగలిగింది. ఇక స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్ వారణాసి ముఖచిత్రాన్నే మార్చేసిందని చెప్పాలి. సమీకృత కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా నగరమంతటా వీడియో వ్యవస్థను ఏర్పాటు చేయటంతో ప్రజాభద్రత, సమర్థవంతంగా హింసను అణచివేయటం సాధ్యమయ్యాయి. నేరాలు, ప్రమాదాలు, ట్రాఫిక్ రద్దీ, కాలుష్యం కూడా గణనీయంగా తగ్గాయి. 2017-18లో స్మార్ట్ సిటీ మిషన్‌లో చేర్చిన ఈ నగరంలో ఆధునిక సౌకర్యాలు సైతం ఏర్పడ్డాయి. దీంతో నగరానికి పర్యాటకుల తాకిడి కూడా పెరిగింది. ఈ రెండు ఉహరణలు మాత్రమే. స్మార్ట్ సిటీ మిషన్‌లో భాగంగా దేశవ్యాప్తంగా అనేక నగరాలు ప్రగతి పథంలో దూసుకుపోతున్నాయి. ఇటీవల వెలువడిన ప్రపంచ సురక్షిత నగరాల జాబితాలో స్మార్ట్ సిటీ మిషన్‌కి ఎంపిక చేసిన నగరాలే అత్యత్తుమ ర్యాంకులను పొందాయి. ★

"ఆకాశంబున నుండి
శంభుని శిరం బందుండి శీతాద్రి
సుశ్లోకం బైన హిమాద్రి నుండి
భూలోకంబునందుండి"

పవిత్రమైన గంగానదీమ తల్లిని చూచిన గంగాధర్‌కు ఉద్వేగం ఉప్పొంగి ఎంతో ఆనందం కలిగింది. సాక్షాత్తు పరమశివుని జటాజూటంలో నుండి మనల్ని పునీతులను చేయడానికి అవతరించిన భాగీరథికి సాష్టాంగ నమస్కారం చేసాడు. 'మీ కార్యక్రమాలు నేను చేయిస్తాను' సాబ్ అనే ఒక సన్నని గొంతు విని అటు చూసాడు. చక్కగా పంచె కట్టు విభూది రేఖలతో మెడలో రుద్రాక్షలతో 'బాలశివుని'లా కన్పించాడు ఒక బాలుడు. పట్టుమని పదేళ్లయిన లేని ఆ పసివాడిని ఆప్యాయంగా చూస్తూ 'ఏమేం చేయిస్తావు' అని అడిగాడు.

ఆ బాలుడు "ఇలా అడుగుతున్నందుకు మన్నించండి సాబ్, మీకు తండ్రిగారు ఉన్నారా" అని అడిగాడు. "లేరు" తల్లిదండ్రులకు, పితృదేవతలకు పితృకార్యం చేయిద్దామనే వచ్చాను అని గంగాధర్ చెప్పాడు.

"అయితే ముందు సంకల్పయుతంగా స్నానం చేయిస్తాను. ప్రాయశ్చిత్త మంత్రాలు చెప్తాను. మీచేత శాస్త్రీయుతంగా శ్రార్ధకర్మ చేయిస్తాను. మీకు తోచినది ఇవ్వండి" అని వినయంగా చెప్పాడు ఆశ్చర్యంగా చూసాడు గంగాధర్ ఆ బాలుని వంక. అతనిలో మంచి కళ కనిపించింది తను స్పందించే లోపే "ఏయ్ 'విస్సు' ఎందుకొచ్చావ్ యిక్కడికి నీవేం శాస్త్రాలు చదివావని!! ఇవన్నీ చేయించకూడదని తెలియదా" అని కర్కశంగా ఒక పురోహితుడు ఆ బాలుణ్ణి కసురుకొన్నాడు.


గంగాధర్ ఆ బాలునివైపు చూస్తున్నాడు. అతనికి కన్నీళ్లు వచ్చాయి. కండువాతో తుడుచుకొంటూ వెక్కుతూ "మన్నించండి సాబ్...మా నాన్నగారు పోయి మూడునెలలైంది. నేను, అమ్మ, చిన్న చెల్లెలు మాత్రమే ఉన్నాము. అమ్మ వంటలు చేసి మమ్మల్ని పోషిస్తోంది. ప్రస్తుతం మా అమ్మకు పని కూడా ఎక్కువగా దొరకటం లేదు ఏదో చేసి మా కడుపులు నింపుతోంది కాని తను".... దుఃఖంతో వాక్యం పూర్తి చేయలేకపోయాడు. అతను కాస్త తమాయించుకొని" "అమ్మ భోజనం చేసి 3 రోజులు అయింది సాబ్..ఈ రోజు ఎలాగైనా డబ్బు సంపాదిద్దామని వచ్చాను.... మన్నించండి" వెళ్లిపోబోయాడా బాలుడు.

"గంగాధర్‌కు గుండె పిండేసినట్లయింది" అన్నపూర్ణాదేవి వెలసిన ఈ పుణ్యక్షేత్రంలో ఒక ఇల్లాలికి అన్నం కూడా దొరకడం లేదా!

'ఏమిటమ్మా నీ లీలలు. ఏమిటమ్మా నీ మాయ' అని తన మనస్సులో మధనపడుతూ నాయనా 'విస్సూ' ఒక్క నిమిషం' అని బాలుడిని దగ్గరగా తీసుకొని 1000/– రూపాయుల తీసి యిచ్చాడు గంగాధర్. "ఇంటికి కావలసిన సరుకులు కొనుక్కుని వెళ్లు" అని చెప్పాడు. విస్సు అతనిని విదిలించుకొని దూరం జరిగాడు. దెబ్బ తిన్నట్లు గంగాధర్ కేసి చూసాడు. "నేను బిచ్చగాడిని కాదు సాబ్, ఆ విశ్వేశ్వరుడే నాకేదో దారి చూపుతాడు" అని వెళ్లిపోవడం ప్రారంభించాడు.

గంగాధర్‌కు ఆశ్చర్యం కలిగింది. ఏం చేయాలో పాలుపోలేదు. తన కళ్లముందో ఒక శ్రోత్రియ కుటుంబం ఆకలితో అలమటిస్తుంటే అది తెలిసి కూడా ఏమీ చేయకుండా ఉండడం మహాపాపం అనిపించింది.

చిన్నప్పటి నుండీ కూడా సనాతన ధర్మం బోధించిన ఆశయాలను నిక్కచ్చిగా అమలుచేస్తున్న వైదిక బ్రాహ్మణ కుటుంబం గంగాధర్‌ది. తండ్రిగారు పౌరోహిత్యం చేస్తూ పవిత్రంగా జీవిస్తున్నారు. తమ గ్రామంలోని తన బంధువులందరూ యిలాగే జీవిస్తున్నారు.




# సహనావతు

పురిఘళ్ల శ్రీనివాసరావు రాజేశ్వరి

ఉన్నదాంట్లోనే దాన ధర్మాలు చేస్తూ తృప్తిగా ప్రశాంతంగా జీవిస్తున్నారు. అతిథి అభ్యాగతులు లేకుండా తమ కుటుంబం భోజనం చేసిన రోజులు చాలా తక్కువ. తనను మాత్రం గంగాధర్ తల్లిగారు పట్టుపట్టి ఇంగ్లీష్ చదువులు చదివించారు. తను కూడా బాగా చదువుకొని పెద్ద ఉద్యోగం చేస్తున్నాడు. "నాయనా గంగాధర్! ఎక్కడ ఉన్నా ఎంత సంపాదించినా మానవత్వపు విలువలను, మన ధర్మం మనకు చెప్పిన సూక్తులను మర్చిపోవద్దు. ధర్మం తప్పకుండా రెండు చేతులతో బాగా సంపాదించు పది చేతులతో దాన ధర్మాలు చేయి. పంచయజ్ఞాలను అమలుచేయి. దాచుకున్నవాడు దోచుకున్నవాడితో సమానం అని ఎప్పుడు మర్చిపోవద్దు. మన వెంట వచ్చేవి మనం చేసిన పుణ్యకార్యాల ఫలితం మాత్రమే' అనే తన తండ్రిగారి సలహాను మర్చిపోకుండా ప్రశాంతంగా జీవిస్తున్నాడు. తన భార్య కూడా పూర్తిగా తనకు సహకరిస్తోంది. అటువంటి తను తన కళ్ల ముందే యిబ్బందిలో ఉన్న మంచి కుటుంబాన్ని ఎలా ఉపేక్షించగలడు. మరేం చేయాలి విస్సు కనుమరుగవుతుంటే ఒక ఉపాయం తట్టింది. గట్టిగా విస్సుని పిలిచాడు గంగాధర్ అయిష్టంగానే వచ్చాడు.

విస్సు నాకో సహాయం చేయగలవా అని నెమ్మదిగా అడిగాడు గంగాధర్. నేనేం చేయగలను అన్నట్లు ఆశ్చర్యంగా చూసాడు విస్సు. అతని చూపులకు సమాధానంగా 'నేను సంప్రదాయ బ్రాహ్మణ కుటుంబంలో పుట్టాను. ఈ రోజు పితృకార్యం చేసాను కనుక బయట ఎక్కడా భోజనం చేయలేదు. ఎక్కడ చేయాలో తెలియడం లేదు. మీ అమ్మగారితో చెప్పి నాకు భోజనం తయారు చేయిస్తే పవిత్రంగా, శుచిగా మీ ఇంట్లో భోజనం చేస్తాను. మీకు కుదురుతుందా! ఇబ్బంది ఏమి లేదు కదా!' అని అడిగాడు.



విస్సుకు ఆనందం కలిగింది. అమ్మ ఈవ్వాళ భోజనం చేసే అవకాశం ఆ విశ్వేశ్వరుడు కలగచేస్తున్నందుకు ఎంతో ఉత్సాహం కలిగింది. మనస్సులోనే స్వామికి కృతజ్ఞతలు చెప్పి "తప్పకుండా సాబ్..ఇప్పుడే వెళ్లి అమ్మకు చెప్పి వస్తాను. మిమ్మల్ని మా ఇంటికి తీసుకొని వెడతాను" అని నాలుగు అడుగులు వేసి మళ్లీ నీరసంగా వెనక్కి వచ్చాడు. "మన్నించండి సాబ్ ఇంట్లో సరుకులు ఏమీ లేవు అమ్మ ఎలా వంట చేస్తుంది" అన్నాడు. వెంటనే గంగాధర్ అదేం సమస్య కాదు. నేను మా డ్రైవర్‌కు చెప్తాను. అతనిని నీవు తీసుకొని వెళ్లు. అతను సరుకులన్నీ కొనిస్తాడు అన్నాడు. గంగాధర్ డ్రైవర్‌ని పిలిచి కాస్త ఎక్కువగానే అన్ని వస్తువులు కొనివ్వమని చెప్పాడు.

'నువ్వు సరుకులన్నీ ఇంట్లో పెట్టించి మనందరికీ వంట చేయమని అమ్మకు చెప్పి తిరిగి వచ్చేసేయ్ నాకు ఊరుకొత్త. ఏమి దేవాలయాలు చూడాలో నీవే తీసుకొని వెళ్లాలి' అన్నాడు గంగాధర్. మహా ఉత్సాహంగా అలాగే అంటూ వెళ్లిపోయాడు విస్సు.

స్నానాదికాలు పూర్తిచేసి పితృకార్యం ముగించి, చేయించిన వారిని సంతృప్తి పరిచాడు గంగాధర్. ఈలోగా విస్సు వచ్చాడు. ముందుగా "కాలభైరవ స్వామి దర్శనం చేయించాడు. తర్వాత విశ్వేశ్వర స్వామి, గణపతి, విశాలాక్షి శక్తిపీఠం, అన్నపూర్ణాదేవి దర్శనాలు చేయించాడు. ప్రతిచోట పూజా సామాగ్రి కొనడంతో సహా తనే చూసుకొన్నాడు. దేవాలయాల గురించి కాశీ విశిష్టత గూర్చి వివరంగా చెప్పాడు. గంగాధర్‌కు ఎంతో ఆనందాశ్చర్యాలు కలిగాయి.

అప్పటికి మధ్యాహ్నం 2 గంటలు అయింది. ఇద్దరూ ఇంటికి బయలుదేరారు. కారులో వెళ్లే అవకాశం లేదు. అన్నీ ఇరుకుగా ఉన్న సందులు, చిన్న చిన్న ఇళ్లు, జనం... అన్నీ దాటుకుంటు నెమ్మదిగా నడిచాడు గంగాధర్. విస్సును అనుసరిస్తూ, చూస్తుంటే ఎక్కువగా పూజారులు, పురోహితుల ఇళ్ల లాగానే ఉన్నాయి. పేదరికం స్పష్టంగా కనిపిస్తుంటే గంగాధర్‌కు బాధ, భయం కలిగాయి. మన సనాతన ధర్మానికి మూల స్తంభమైన బ్రాహ్మణీకం, పౌరోహిత్యం యింత పేదగా ఉంటే ఎంత కాలం ఇది నిలుస్తుంది? ఇప్పటికే పూజలు, వ్రతాలు 'సీడీ'ల సహాయంతో ఇంటివద్దనే చేసుకొంటున్నారు. ఈ వృత్తిలో వున్న యువకులను వివాహం చేసుకుందుకు అమ్మాయిలు ఇష్టపడడం లేదు. ఈ పరిస్థితులలో తనలాంటివారు ఇంగ్లీష్ చదువులు చదివి ఉద్యోగాలు చేసుకొంటున్నారు. కాలక్రమేణ ఈ వ్యవస్థ అంతరించిపోతుంది. 'స్వామీ నీవే ఈ ధర్మాన్ని, సంప్రదాయాలను, ప్రాచీన పవిత్ర వ్యవస్థలను కాపాడాలి' అని మనస్సులోనే ప్రార్థించాడు.

విస్సు వాళ్ల ఇల్లు ఇల్లు చిన్నది. ఒక్క గది. చిన్న వంట గది ఉన్నాయి. అంతే. వెనకాల స్నానాలు గది ఉంది. బయట అన్ని ఇళ్ల ముందు అరుగులు ఉన్నాయి. కాసేపు ఆ అరుగు మీదే కూర్చున్నాడు. విస్సు గంగాధర్‌కు కాళ్లు

కడుగుకుందుకు నీళ్లు ఇచ్చాడు. తుడుచుకొందుకు తుండుగుడ్డ కూడా ఇచ్చాడు. మర్యాదగా లోపల పీటవేసి కూర్చోపెట్టి విస్తరి వేసి పదార్థాలు వడ్డించాడు. విస్సువాళ్ళ అమ్మ లోపల నుండి వండిన పదార్థాలు విస్సుకు అందించారు. మౌనంగా భోజనం చేసాడు గంగాధర్. తృప్తిగా లేచి, విస్సుని, అమ్మగారిని భోజనం చేయమని చెప్పి బయట అరుగుమీద కూర్చున్నాడు. అందరి భోజనాలు అయ్యాక విస్సు గంగాధర్‌తో 'మీ దయవలన మేము ఈవేళ తృప్తిగా భోజనం చేసాము. సరుకులు మీరే యిచ్చినందుకు వేరే డబ్బు ఏమీ వద్దని చెప్పమంది అమ్మ. మీరు పంపిన సరుకులతో చాలా మిగిలిపోయాయి. వాటిని మీకే ఇచ్చేయమంది అమ్మ"

ఆశ్చర్యపోయాడు గంగాధర్. రేపటి భోజనానికి లేకపోయినా ఆమె అలా చేయడం నిజాయతీకి, ఆత్మాభిమానానికి పరాకాష్ట అని అనుకొన్నాడు. లోపలికి చూస్తూ 'బెహెన్ జీ' మీతో కొద్దిగా మాట్లాడాలి., ఇలా వస్తారా! అన్నాడు. లోపలే నిలబడి 'చెప్పండి' అంది.

మేము హైదరాబాదులో ఉంటాము. మాది పౌరోహిత్య కుటుంబమే. మా నాన్నగారు నాకు చిన్నప్పటి నుండి మన ధర్మం గురించి మనిషిగా నా కర్తవ్యం వివరంగా బోధించారు. నేను మంచి ఉద్యోగం చేస్తున్నాను. నా జీతంలో 25 శాతం అవసరమున్నవాళ్లకు ఇస్తూ నాన్నగారి సలహా పాటిస్తున్నాను. మీ కుటుంబంతో పరిచయం ఆ విశ్వేశ్వరుడే కల్పించాడు. విస్సును చూడడం, మీ ఇంటికి రావడం, మీ చేతి వంట తినడం ఇవన్నీ ఒదిగి ఉండేవి కావు. మీ ఆయనకు ప్రతిరూపాలైన మీ పిల్లల పట్ల మీకు ఎంతో బాధ్యత ఉంది. ఆ బాధ్యత మీరు సక్రమంగా

**నిజమే, తనకో అండ కావాలి. గత మూడు నెలల్లో తానెంత బాధపడిందో పిల్లలకు ఇంత తిండి పెట్టడానికి ఎంత ఇబ్బంది కలిగిందో మనసులో మెదిలింది. తన ఆత్మాభిమానం తన పిల్లలకు శాపం కాకూ డదు. డబ్బు సంపాదించాలనే తాపత్రయంతో విస్సు చదువు కూడా మానేసాడు. రోజూ ఉదయమే నది ఒడ్డుకు వెళ్లి ప్రయత్నిస్తూనే ఉన్నాడు. ఎన్నాళ్లిలా? ఆ పసివాడు తిప్పలు పడి అన్ని క్రియలు బాగా నేర్చుకోకపోతే ఎలా గడుస్తుంది జీవితం?**


నెరవేర్చాలంటే మీకోదారి ఆ విశ్వేశ్వరుడు చూపించాలి. ఆయన లీలల్లో భాగంగా నన్ను ఇక్కడకు పంపించాడు. మీ ఆత్మాభిమానం. మీ నిజాయతీ స్పష్టంగా కనిపిస్తూనే ఉన్నాయి. మీవంటివారికి అండగా ఉండగలిగితే నా జన్మధన్యమైనట్లే అని భావిస్తాను. ఈ ఉద్దేశం, ఈ ప్రేరణ ఆ విశ్వేశ్వరుడే కలిగించాడు. ఇలా నేను చేయగలిగితే మా నాన్నగారు పుణ్యలోకాలలో ఎంతో ఆనందిస్తారు. ఆయనకు ఆ ఆనందం కలిగించమని నేను మిమ్మల్ని ప్రార్థిస్తు న్నాను. మిమ్మల్నందరిని నేను హైదరాబాద్ తీసుకొని వెడతాను. మీకో అన్నయ్యను పంపించాడు ఆ స్వామి అని భావించండి. విస్సును చదివిద్దాం- అన్నీ నేను చూసుకుంటాను. దయచేసి నాకీ సత్కార్యం చేసే అదృష్టం కలగజేయండి' అంటుంటే కంఠం దుగ్ధమైంది గంగాధర్‌కు.

నెమ్మదిగా చెప్పింది ఆమె. ఏ జన్మలో మేము చేసుకొన్న పుణ్యమో ఇక్కడ జన్మించాం.ఆ గంగామాతను, విశ్వేశ్వర సాన్నిధ్యాన్ని మాకు ఇచ్చిన ఈ పవిత్రమైన స్థలాన్ని వదలి మేము ఎక్కడికి రాలేము. ఏమి అనుకోకండి. మీ దయకు నా వినయపూర్వక కృతజ్ఞతలు. విస్సు పౌరోహిత్యం నేర్చుకుంటుండగానే..' ఆమె దుఃఖంతో వాక్యం పూర్తి చేయలేకపోయింది. మెల్లగా తమాయించుకొని 'వాడు వేదాధ్యాయనం చేయాలి. అన్ని క్రియలు చేయించడం క్షుణ్ణంగా నేర్చుకోవాలి. తండ్రి వృత్తినే కొనసాగించాలి. స్వామి సన్నిధిని, గంగామాతను సేవిస్తూ ఇక్కడే ఉండాలి. అదే వాళ్ల నాన్నగారి కోరిక. దానిని అధిగమించే అధికారం నాకు లేదు. ఏమి అనుకోకండి, మీ మాటను కాదన్నందుకు. ఆ విశ్వేశ్వరుడినే నమ్ముకొన్న మాకే లోటు ఉండదు' అని నెమ్మదిగా స్పష్టంగా చెప్పింది.

ఇటువంటి సమాధానమే వస్తుందని ముందుగానే అనుకొన్నాడు, ఆశ్చర్యం కలగలేదు. పైగా ఆమె మాటలు ఆనందం కలిగించాయి. మంచి మాట చెప్పారు బెహన్‌జీ. మీ మాటలు మీ భక్తికి, మీ సంస్కారాన్ని సూచిస్తున్నాయి. తప్పకుండా అలాగే చేద్దాం. నేను నా మేనల్లుడు చి॥ విస్సు కోసం ప్రతి నెల కొంత డబ్బు పంపిస్తాను. మీరందరు ఏ లోటు లేకుండా జీవించాలి. పిల్లలను పైకి తీసుకొచ్చే పవిత్రమైన బాధ్యతను మీరు సంపూర్ణంగా నెరవేర్చాలి. దయచేసి మీ పిల్లల కోసమైన నా అభ్యర్థన అంగీకరించండి. నన్ను బాధపెట్టకండి' అని అన్నాడు గంగాధర్. ఆమె ఏమి మాట్లాడలేదు. మౌనంగా కళ్లు మూసుకొని ఆలోచించ సాగింది.

నిజమే, తనకో అండ కావాలి. గత మూడు నెలల్లో తానెంత బాధపడిందో పిల్లలకు ఇంత తిండి పెట్టడానికి ఎంత ఇబ్బంది కలిగిందో మనసులో మెదిలింది. తన ఆత్మాభిమానం తన పిల్లలకు శాపం కాకూడదు. డబ్బు సంపాదించాలనే తాపత్రయంతో విస్సు చదువు కూడా మానేసాడు. రోజూ ఉదయమే నది ఒడ్డుకు వెళ్లి ప్రయత్నిస్తూనే ఉన్నాడు. ఎన్నాళ్లిలా? ఆ పసివాడు తిప్పలు పడి అన్ని క్రియలు బాగా నేర్చుకోకపోతే ఎలా గడుస్తుంది జీవితం? అని విశ్వేశ్వరుని దీనంగా వేడుకుంది. తనకు కర్తవ్యం బోధించమని, నెమ్మదిగా లోపలి నుంచో గంగాధర్‌ను చూసింది. ఎంతో నిర్మలంగా పవిత్రంగా కనిపించాడు. ఆ స్వామి పంపిన దూత లాగానే అనిపించాడు. స్వామీ ఏమి నీ లీలలు అనుకొంది. గంగాధర్ ఉన్న గదిలోకి వచ్చి అతని పాదాలను కళ్లకు అద్దుకొని లోపలికి వెళ్లిపోయింది.

తన కాశీయాత్ర సంపూర్ణంగా ఫలించినందుకు తన తండ్రికి, విశ్వేశ్వరునికి కృతజ్ఞతలు అర్పిస్తూ విస్సు చేయి పట్టుకొని సంతృప్తిగా బయల్దేరాడు గంగాధర్. ★



**సునీల్ మనోహర్ గవాస్కర్.. ప్రపంచ క్రికెట్‌కు భారత్ అందించిన అపురూపమైన ఓపెనర్, అసాధారణ కామెంటేటర్. 74 సంవత్సరాల వయసులోనూ తన వాడివేడి వ్యాఖ్యానంతో తరతరాల క్రికెట్ అభిమానులను సమ్మోహన పరుస్తున్నారు...**



# నిత్యనూతన 'మనోహర' గవాస్కర్!

క్రికెట్ ఓ మహా ప్రవాహం. గత 14 దశాబ్దాలుగా వచ్చే ఆటగాళ్లు వస్తూపోతూ ఉంటే.. క్రికెట్ చరిత్ర ఉన్నంత కాలం గుర్తుండి పోయేవారు అతికొద్ది మంది మాత్రమే. అలాంటి వారిలో అగ్రభాగాన నిలిచే క్రికెట్ దిగ్గజమే సునీల్ మనోహర్ గవాస్కర్.

**క్రికెట్టే ఊపిరిగా ఐదున్నర దశాబ్దాలు..**

1971లో ముంబై స్కూల్ ఆఫ్ క్రికెట్ నుంచి అంతర్జాతీయ క్రికెట్లోకి అడుగుపెట్టిన సునీల్ మనోహర్ గవాస్కర్ కేవలం ఓపెనింగ్ స్థానం కోసమే పుట్టిన ఆటగాడు. సాంప్రదాయ టెస్టు క్రికెట్లో బ్యాటింగ్ ఆర్డర్‌కే వెన్నెముక లాంటి ఓపెనర్‌కు ఉండాల్సిన నేర్పు, ఓర్పు, ఎనలేని ఏకాగ్రత, చురుకైన కంటిచూపు, పాదరసంలా కదిలే ఫుట్ వర్క్, గ్రౌండ్ నలుమూలలకూ రకరకాల షాట్లు కొట్టగల నైపుణ్యం, వీటన్నిటినీ మించిన నిర్భయం, మొండితనానికి చిరునామా గవాస్కర్.

**భారత క్రికెట్ తొలి లిటిల్ మాస్టర్...**

భారత క్రికెట్ చరిత్రలో ఎందరు లిటిల్ మాస్టర్‌లు ఉన్నా.. తొలి లిటిల్ మాస్టర్ ఘనత సునీల్ గవాస్కర్‌కు మాత్రమే దక్కుతుంది. ఆయన బావ గుండప్ప విశ్వనాథ్‌కు సైతం లిటిల్ మాస్టర్‌గా పేరుంది. 1970 దశకంలో టెస్టు క్రికెట్లో భారత సూపర్ జోడీగా గవాస్కర్– విశ్వనాథ్ అభిమానులను ఉర్రూతలూగించారు. 1971లో భారతజట్టులో ఓపెనర్‌గా అడుగుపెట్టిన గవాస్కర్ ఆ తర్వాత 16 సంవత్సరాలపాటు ఓ వెలుగు వెలిగారు. అరివీర భయంకర ఫాస్ట్ బౌలర్లున్న ఆరోజుల్లో గవాస్కర్ హెల్మెట్ లేకుండానే ఆడుతూ టన్నుల కొద్దీ పరుగులు సాధించాడు. తన కెరియర్‌లో 125 టెస్టులు ఆడి 10వేల 122 పరుగులు సాధించారు. మొత్తం 34 శతకాలతో 51.12 సగటు నమోదు చేశారు. 108 వన్డేలలో 3 వేల 92 పరుగులు, 35.13 సగటు సైతం సాధించారు. కపిల్‌దేవ్ నాయకత్వంలో 1983లో భారత్ ప్రపంచకప్ సాధించినజట్టులో గవాస్కర్ ఓ కీలక ఆటగాడిగా ఉన్నారు. అత్యధికక్యాచ్‌లు అందుకొని భారత్ విజయంలో ప్రధాన పాత్ర వహించారు.

ఇంటర్ యూనివర్సిటీ క్రికెట్ టోర్నీ ద్వారా భారత సెలెక్టర్ల దృష్టిలో పడిన గవాస్కర్ 1971 కరీబియన్ టూర్‌కు ఎంపికైన తర్వాత నుంచి మరి వెను దిరిగి చూసింది లేదు. ఆ క్రమంలో పలు అసాధారణ ఘనతలు సాధించారు.

**10వేల పరుగుల తొలి క్రికెటర్ ...**

టెస్టు క్రికెట్ చరిత్రలో 10వేల పరుగులు సాధించిన తొలి బ్యాటర్ సునీల్ గవాస్కర్ మాత్రమే. 1987 మార్చి 7న అహ్మదాబాద్ వేదికగా పాకిస్థాన్‌తో జరిగిన టెస్టు ద్వారా 10వేల పరుగుల మైలురాయిని చేరుకోగలిగారు. భారత క్రికెట్ చరిత్రలోనే అత్యధిక పరుగులు సాధించిన బ్యాటర్ల వరుసలో సచిన్ టెండుల్కర్, రాహుల్ ద్రావిడ్‌ల తర్వాతి స్థానంలో గవాస్కర్ నిలిచారు. 1982 వరకూ సర్ డాన్ బ్రాడ్మన్ పేరుతో ఉన్న అత్యధిక టెస్టు శతకాల రికార్డును 1983లో గవాస్కర్ అధిగమిస్తే.. 2005లో గవాస్కర్ పేరుతో ఉన్న 34 శతకాల రికార్డును సచిన్ టెండుల్కర్ తెరమరుగు చేశాడు.

**అరంగేట్రం సిరీస్‌లోనే 774 పరుగుల రికార్డు...**

టెస్టు క్రికెట్ చరిత్రలోనే అరంగేట్రం సిరీస్‌లోనే 774 పరుగులు సాధించడం ద్వారా గవాస్కర్ ప్రపంచ రికార్డు నెలకొల్పాడు. కరీబియన్ ఫాస్ట్ , బౌన్సీ పిచ్ లపైన..అరివీరభయంకర వెస్టిండీస్ ఫాస్ట్ బౌలర్లను సునాయాసంగా ఎదుర్కొని గవాస్కర్ పరుగుల మోత మోగించాడు.

**ఓపెనర్‌గా వచ్చి నాటౌట్‌గా...**

ఓపెనర్‌గా బ్యాటింగ్‌కు దిగి తనజట్టు ఇన్నింగ్స్ ముగిసే వరకూ 107 పరుగుల నాటౌట్ స్కోరుతో నిలిచిన భారత క్రికెటర్ రికార్డు సైతం గవాస్కర్ పేరుతోనే ఉంది. 1987 సిరీస్‌లో భాగంగా ఫైసలాబాద్ వేదికగా పాకిస్థాన్‌తో జరిగిన టెస్టులో గవాస్కర్ ఈ ఫీట్‌ను నమోదు చేశాడు. గవాస్కర్ తర్వాత ఇదే ఘనత సాధించిన భారత దిగ్గజ బ్యాటర్లలో రాహుల్ ద్రావిడ్, వీరేంద్ర సెహ్వాగ్, చతేశ్వర్ పూజారా సైతం ఉన్నారు.

**అత్యధిక శతకాల రికార్డు..**

మైకేల్ హోల్డింగ్, జోయెల్ గార్నర్, కోలిన్ క్రాఫ్ట్, యాండీ రాబర్ట్స్, హోల్డర్, కీత్ బాయిస్, వెయిన్ డేనియల్ లాంటి పలువురు కరీబియన్ ఫాస్ట్ బౌలర్లతో కూడిన వెస్టిండీస్ ప్రత్యర్థిగా 27 టెస్టుల్లో 13 సెంచరీలు సాధించిన ఘనత కేవలం గవాస్కర్‌కు మాత్రమే సొంతం. ఒకే జట్టు ప్రత్యర్థిగా అత్యధిక శతకాలు సాధించిన ఇద్దరు దిగ్గజ బ్యాటర్లలో బ్రాడ్మన్ సరసన గవాస్కర్ నిలిచారు.

ఒకేటెస్టు రెండు ఇన్నింగ్స్‌లోనూ సెంచరీలను మూడుసార్లు సాధించిన భారత, ప్రపంచ మేటి ఓపెనర్ సునీల్ గవాస్కర్ మాత్రమే. అంతేకాదు.. టెస్టు క్రికెట్లో 100 క్యాచ్‌లు పట్టిన భారత తొలి క్రికెటర్‌గా సునీల్ గవాస్కర్ రికార్డుల్లో చేరారు.

**పురస్కారాలు...**

గవాస్కర్ ను గౌరవిస్తూ లిటిల్ మాస్టర్ పేరుతో ముంబై క్రికెట్ సంఘం.. వాంఖడే స్టేడియంలో ఓ ప్రత్యేక స్టాండ్ ను ఏర్పాటు చేసింది. ఇంగ్లీష్ కౌంటీ లీస్టర్ షైర్..తన క్రికెట్ మైదానానికి సునీల్ గవాస్కర్ క్రికెట్ గ్రౌండ్‌గా నామకరణం చేసింది. క్రికెట్ మక్కా లార్డ్స్ స్టేడియంలోని ఓ మార్గానికి సైతం గవాస్కర్ పేరు పెట్టి ఇంగ్లండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు గౌరవించింది. భారత ప్రభుత్వం పద్మశ్రీ, పద్మభూషణ్ పురస్కారాలతో సత్కరించింది. జనరంజకమైన ఆటతీరు, మనోరంజకమైన వ్యాఖ్యానంతో భారత క్రికెట్ కే గర్వకారణంగా నిలిచిన సునీల్ మనోహర్ గవాస్కర్‌కు హ్యాట్సాఫ్ చెప్పాల్సిందే మరి.! ★



క్రీడా కృష్ణ, 84668 64969
సీనియర్ జర్నలిస్ట్

# కేసీఆర్ ఇలాకాలోనే 'ఛత్రపతి' విగ్రహానికి అపచారం



**గజ్వేల్:** సాక్షాత్తు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాతినిథ్యం వహిస్తున్న గజ్వేల్‌లో హిందూ సామ్రాజ్యధినేత, ఛత్రపతి శివాజీ విగ్రహానికి అపచారం జరిగింది. జూలై 3న రాత్రి 7 గంటలకు గజ్వేల్‌లోని శివాజీ విగ్రహం వద్ద ఒక ముస్లిం యువకుడు మూత్రవిసర్జన చేశాడు. అక్కడే ఉన్న హిందూ సోదరులు అతన్ని ప్రశ్నించగా అతను అంతటితో ఆగలేదు, వారికి ఎదురు తిరిగి, ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడాడు. దీంతో శివాజీ విగ్రహ కమిటీవారు, ఇతర హిందువులు అక్కడికి చేరుకొని సదరు వ్యక్తిని పట్టుకొని మూత్రవిసర్జన చేసిన విగ్రహం ప్రదేశాన్ని అతనితోనే కడిగించి, పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు.



ఈ ఘటనపై హిందూసంఘాలు ఆందోళన వ్యక్తంచేశాయి. ఆ వ్యక్తిపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశాయి. అనంతరం పోలీస్ స్టేషన్ నుంచి శివాజీ విగ్రహం వరకు ర్యాలీగా వెళ్లి విగ్రహానికి కొందరు పాలాభిషేకం చేశారు. అయితే వీరు తిరిగివెళ్తున్న క్రమంలో కాశమోయిన సందీప్, మధు అనే ఇద్దరిపై ముస్లిం యువకులు కాపుకాసి మరీ దాడిచేశారు. మధు పోలీస్ స్టేషన్ వైపు పరుగెత్తగా, సందీప్ తలపై సీసాతో కొట్టి గాయపరిచారు. పోలీసులు అక్కడే ఉన్నా వారిని అడ్డుకోకపోవడం గమనార్హం. విషయం తెలిసి హిందూ సోదరులు అంబేద్కర్ చౌరస్తా వద్దకు భారీగా చేరుకున్నారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని అర్ధరాత్రి వరకు ధర్నా చేశారు. మరుసటి రోజు హిందూసంఘాల నేతలు పట్టణ బంద్‌కు పిలుపునిచ్చారు. పోలీసు అధికారులు సంఘటనా స్థలానికి చేరుకొని వారికి నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. పోలీస్ కమిషనర్ ఘటనా స్థలానికి వచ్చి, పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. దాడిలో గాయపడ్డ సందీప్‌ను ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. దాడి చేసిన వారిని 24 గంటల్లో పట్టుకుంటామని హామీ ఇచ్చారు. తర్వాత రోజు ముగ్గురు నిందితులను పట్టుకున్నట్లు తెలిపారు. అయితే ఆ మరుసటి రోజే వారిని విడుదల చేసి 11 మంది హిందువులను అరెస్ట్ చేయడం విచిత్రంగా ఉంది. పోలీసుల తీరుపై యావత్ హిందూ సమాజం మండిపడుతోంది. ★

## వార్తలు పంపేవారికి మనవి

**జాగృతిలో ప్రచురణ కొరకు వార్తలను పంపేవారు ఈ క్రింది సూచనలు గమనించగలరు**

★ వార్తను సంక్షిప్తంగా, అన్ని వివరాలతో, చక్కని తెలుగులో, వీలైతే డిటిపి చేసి పంపండి.

★ కార్యక్రమం గురించిన ఫోటో తప్పకుండా పంపాలి. వేదిక ఫోటోతో పాటు పాల్గొన్న ప్రజల ఫోటో కూడా పంపాలి.

★ కార్యక్రమం జరిగిన తేదీ ప్రదేశం పేరు, గ్రామం, మండలం, జిల్లా పేర్లను తప్పకుండా తెలపాలి.

★ వార్తను పంపినవారి పేరు, ఫోన్ నెంబరు తప్పక తెలియచేయాలి.

★ వార్తను **jagritiweekly@gmail.com** కు మాత్రమే పంపాలి.

**– సంపాదకుడు**

# సేవాభారతి ఆవాసాన్ని సందర్శించిన బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు




**కాకినాడ:** సేవాభారతి నిర్వహిస్తున్న నచికేత విద్యార్థుల ఉచిత ఆవాసాన్ని ప్రముఖ ప్రవచనకర్త బ్రహ్మశ్రీ డా॥ చాగంటి కోటేశ్వరరావు, తమ శిష్య బృందంతో కలిసి జూలై 5న సందర్శించారు. ఆవాసంలోని విద్యార్థులకు పళ్లు, వస్త్రాలు పంచారు.

ఈ సందర్భంగా చాగంటివారు విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. ఉపకారం గురించిన ఒక చక్కని కథను వారికి వివరించారు. 'రద్దీగా ఉన్న రహదారిని దాటలేక, ఇబ్బంది పడుతూ నిలుచున్న ఒక వృద్ధురాలిని యువకుడు జాగ్రత్తగా రోడ్డు దాటిస్తాడు. ఒకవేళ అక్కడ ఆ వృద్ధురాలు లేకపోతే అతనికి సహాయం చేసే అవకాశం దొరికేది కాదు కదా! రామకృష్ణ పరమహంసను 'ఉపకారం చేసేవాడు గొప్పవాడా? ఉపకారం పొందినవాడు గొప్పవాడా?' అని అడిగితే ఉపకారం పొందేవాడు దొరకబట్టే ఉపకారం చేసేవాడికి ఆ అవకాశం లభించింది. కనుక, ఉపకారం పొందిన వాడే గొప్పవాడు' అని చెప్పేవారని విద్యార్థులకు చాగంటివారు గుర్తుచేశారు. ఎవరికి, ఎప్పుడు ఏ సాయం కావాలన్నా స్వార్థం చూసుకోకుండా సహాయం చేయాలని విద్యార్థులకు ఆయన సూచించారు.

మన సంస్కృతీ సంప్రదాయాల గురించి కూడా చాగంటి వారు విద్యార్థులకు చక్కగా వివరించారు. 'ఏదైనా ఒక పని చేసేటప్పుడు ఎదుటి వ్యక్తి బలహీనత గురించి మాట్లాడకూడదు. వారికి ఏదైనా ఇచ్చేటప్పుడు వారిలో మాధవుడిని దర్శించి ఇవ్వడం మన సంస్కృతి. బహుశా ప్రపంచ దేశాలలో ఎక్కడా కనపడని ఒక వైరుధ్యం మన దేశంలో కనపడుతుంది. ఇచ్చేవారు పుచ్చుకునే వారి కాళ్లు కడిగి ఇవ్వాలనుకున్నది ఇవ్వడం ఈ దేశ సంస్కృతి. బలిచక్రవర్తి అయినా సరే మూడడుగుల నేల ఇవ్వాల్సి వచ్చినా కాళ్లు కడిగి మరీ ఇచ్చాడు. యావత్ ప్రపంచం ఈ దేశ సంస్కృతిని చూసి ఆశ్చర్య పోయింది. 'ఎదుటి వ్యక్తిలో నారాయణమూర్తిని చూసి ఇవ్వడమన్నది నా అదృష్టం తప్ప ఆయన లేనివాడు కాదు. ఆయన నన్ను భరించడానికి వచ్చినవాడు కనుక ప్రేమతో, గౌరవంతో ఇస్తాను' అనుకున్నాడు బలిచక్రవర్తి.' అని చెప్పారు.

సమాజసేవ గురించి వివరిస్తూ.. 'మిమ్మల్ని చదివించి సమాజం తన కర్తవ్యాన్ని తాను నిర్వర్తిస్తోంది. మీకు ఏదైనా చెయ్యడం సమాజ కర్తవ్యం. సనాతన ధర్మంలో, భారతీయ సంస్కృతిలో సమాజసేవ అనేది అంతర్భాగంగా ఉంది. మహారాజులు, చక్రవర్తులంతటి వాళ్లు కూడా సమాజసేవ చేయడానికి ఉత్సాహం చూపించేవారు. పిల్లలను ఉద్దేశించి నాలుగు మంచి మాటలు చెప్పండి అని నన్ను అడిగారు. నేను మీ అందరికీ చెప్పేది ఒక్కటే. కష్టేఫలి అన్నారు పెద్దలు. ఉదయమే నిద్ర లేవాలి, బాగా చదువుకోవాలి, బాగా ఆడుకోవాలి, ఆరోగ్యంగా ఉండాలి అని కోరుకోవాలి. అలా చెయ్యనివాడు వృద్ధిలోకి రాలేడు. రామకృష్ణ పరమహంస చెప్పిన కథ ఒకటి ఈ సందర్భంగా చెబుతాను... అది ఒక గ్రామం. అక్కడి రైతులకు చిన్న చిన్న పొలాలు ఉండేవి. అందరూ కలిసే వాటిని దున్ని, పంటలు వేశారు. పంట చేతికొచ్చి కోసే సమయం దగ్గర పడినప్పుడు ఆ పక్కనే ఉన్న ఏటికి వరదలు వచ్చి, నీరంతా పొలాలలోకి వచ్చేసింది. ఆ పొలాల్లోని నీటిని బయటికి పంపకపోతే పంట కుళ్లిపోతుంది. కాబట్టి రైతులందరూ నీటిని పల్లానికి పంపేందుకు పార, గునపాలు పట్టుకొని, గట్లు తవ్వి దారి చేస్తున్నారు.



మధ్యాహ్నం అయ్యేటప్పటికి బాగా అలసిపోయారు. మిగతా పనిని తర్వాత చేద్దాంఅనుకొని ఇళ్లకు వెళ్లి, భోజనంచేసి కాసేపు విశ్రాంతి తీసుకున్నారు. ఒక్క రైతు మాత్రం ఇంటికివెళ్లలేదు. సంవత్సరమంతా భోజనానికి గింజలు ఇచ్చే పొలాన్ని వదలిరానని చెప్పి, అక్కడే ఉండి నీటినంతటినీ పల్లానికి పోయేదాకా పనిచేసి, ఆ తరువాత ఇంటికి వెళ్లి, భోజనం చేసి పడుకున్నాడు. కొద్దిసేపటికి రైతులందరూ పొలానికివెళ్లి చూశారు.

ఆ ఒక్క రైతు పొలంతప్ప అందరి పొలాల్లో నీరు అలాగే ఉంది. అందుకనే రామకృష్ణ పరమహంస కష్టపడేగుణం ఎక్కడ ఉంటుందో అక్కడ భగవంతుడి అనుగ్రహంవచ్చి చేరుతుందని చెప్పేవారు. కాబట్టి ఎవరైతే ఎవరి మెప్పుకోసమో ఆలోచించకుండా, త్రికరణశుద్ధితో పని చేస్తారో వారి లక్ష్యం కొంత ఆలస్యమైనా కచ్చితంగా నెరవేరుతుంది' అని చెప్పారు. ★

# బాల జాగృతి

## తెలుసుకుందాం

# చంపకేశ్వర శివాలయం



ఒడిశా రాజధాని భువనేశ్వర్‌లోని ఓల్డ్ టౌన్ ప్రాంతంలో అంబికా సాహి సమీపంలో ఈ ఆలయం కొలువుదీరింది. స్థానికులు ఇక్కడి పవిత్ర శివలింగాన్ని పాతాళదూత అని నమ్ముతారు. దీనిని 13వ శతాబ్దంలో నిర్మించినట్లుగా తెలుస్తోంది. శివరాత్రి సందర్భంగా ఇక్కడ ప్రత్యేక ఉత్సవాలు నిర్వహిస్తారు. ఈ ఆలయానికి సమీపంలో విశ్వనాథుని గుడి కూడా ఉంది.

## కథ | కోతి ఎత్తుకు చిత్తయిన నక్క

ఒక అడవిలో ఒక కుందేలు, ఒక కోతి ఉండేవి. అవి ఎంతో కలిసిమెలిసి ఉండేవి.

చెట్టు మీద నివసించే కోతికి మిగతా జంతువులతో అంత ప్రాణహాని ఉండేది కాదు. కానీ పాపం చిన్న ప్రాణైన కుందేలు ఏ క్రూర జంతువు వచ్చి తన మీద పడుతుందో నన్న భయంతో రోజులు వెళ్లబుచ్చేది.

'నీ నివాసం వదిలి దూరంగా వెళ్లకు మిత్రమా. ఒక గుంటనక్క నీలాంటి చిన్న ప్రాణులను పట్టుకోవడానికి బుట్టతో తిరుగుతోందట' అని కుందేలును హెచ్చరించేది కోతి.

ఒకరోజు కుందేలు ఉన్న చోటుకు తలమీద బుట్ట పెట్టుకుని వచ్చింది నక్క. తన స్థావరానికి కొంచెం దూరంలో ఉన్న కుందేలు నక్కను చూసి భయంగా పారిపోబోయింది. కానీ నక్క ఒక్క ఉరుకు ఉరికి కుందేలును ఒడిసి పట్టుకుంది. 'ఈ రోజు నాకు తినడానికి ఆహారం దొరికింది' అని ఆనందంగా కుందేలును బుట్టలో వేసుకుని తీసుకువెళ్లసాగింది.

ఇదంతా చెట్టుపైనున్న కోతి చూసింది. 'ఎలాగైనా నా నేస్తాన్ని రక్షించాలి. అలాగే నక్కకు బుద్ధి చెప్పాలి' అనుకుని ఒక ఉపాయం ఆలోచించింది.

నక్క.. చెట్టు కిందకు రాగానే, కోతి ఆ



## పద్యము

తన కోపమె తన శత్రువు
తన శాంతమె తనకు రక్ష దయ చుట్టంబౌ
తన సంతోషమె స్వర్గము
తన దుఃఖమె నరకమండ్రు తథ్యము సుమతీ!

**భావం:** ఓ సుమతీ! ఎవరికైనా తన కోపమే తన శత్రువగును. తన శాంతమే తనకు రక్షగా నిలుచును. తను చూపెడి దయాగుణమే బంధువుల వలె సహకరించును. తాను సంతోషముగా ఉండగలిగినచో అది స్వర్గంతో సమానం. తాను దుఃఖమును చేతులారా తెచ్చుకొనినచో అదియే నరకమగుట తథ్యం అని భావం.

## సూక్తిరత్నం

స్త్రీ రత్నం దుష్కులాదపి

'విషాదప్యమృతం గ్రాహ్యం
అమేధ్యాదపి కాంచనం
అమిత్రాదపి సద్వృత్తం
స్త్రీ రత్నం దుష్కులాదపి'

**భావం:** విషంనుంచి అమృతం గ్రహించాలి (ఆయుర్వేద ఔషధ తయారీప్రక్రియ). మలంలో పడిన బంగారాన్ని తీసుకోవాలి. శత్రువైనా అతని వద్ద గల ఉత్తమ లక్షణాలను స్వీకరించాలి. మంచి కులం కాక పోయినా ఉత్తమ లక్షణాలు గల స్త్రీని గ్రహించాలి.

## జత పరచండి


ఇక్కడున్న పదాలకు పక్కనున్న పదాల్లో ఏవి సరిపోతాయో కనుక్కోండి.

| | |
|---|---|
| గగనం | ఆభరణాలు |
| చీకటి | నీరు |
| నగలు | వాయువు |
| గాలి | అంధకారం |
| జలం | ఆకాశం |

జవాబులు : గగనం–ఆకాశం, చీకటి–అంధకారం, నగలు–ఆభరణాలు, గాలి–వాయువు, జలం–నీరు.

## భారత స్వాతంత్ర్య సమరయోధులు

### నూకల రామచంద్రారెడ్డి



ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు. తెలంగాణ ఉద్యమ నాయకుడు. జనవరి 11, 1919న మహబూబాబాద్ జిల్లాలో జన్మించారు. నిజాంకు వ్యతిరేకంగా జరిగిన అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారు. 'వందేమాతరం' ఉద్యమంలో చురుగ్గా వ్యవహరించారు. వినోబాభావే భూదాన్ ఉద్యమంలోనూ పాల్గొన్నారు. రాజకీయాల్లోనూ రాణించారు. జూలై 27, 1974న తుదిశ్వాస విడిచారు.



బుట్టలోంచి ఎంతో చాకచక్యంగా కుందేలును పైకిలాగింది. నక్కకు బరువు విషయంలో ఏ తేడా తెలీకుండా కుందేలు స్థానంలో ఒక రాయిని ఉంచింది.

నక్క ఎంతో ఆనందంగా తన గుహకు చేరుకుంది. గుహ లోపల చీకటిగా ఉంది. ఎప్పుడెప్పుడు కుందేలును తిందామా అని ఆత్రుతతో ఉన్న నక్క.. బుట్టలో నుండి రాయిని తీసి పటుక్కున కొరికింది. దాంతో నక్క రెండు పళ్లు విరిగాయి.

కుందేలు రాయిగా ఎలా మారిపోయిందో ఎంత ఆలోచించినా నక్కకు అర్థం కాలేదు. అయితే ఆ దెబ్బకు నక్క ఇతర జంతువుల జోలికి వెళ్లడం మానేసింది. ముందరి పళ్లు విరగడంతో ఆ నక్క జంతువులను వేటాడటం మానేసి శాకాహారిగా మారిపోయింది. ★

## జనరల్ నాలెడ్జ్

1. భారతదేశంలోని ఏ రాష్ట్రం/యూటీని భూతల స్వర్గం అని పిలుస్తారు?
2. ప్రపంచంలో అతిపెద్ద ఆయుధ ఎగుమతిదారు దేశమేది?
3. మన జాతీయ జెండా రూపకర్త ఎవరు?

జవాబులు : 1. జమ్ముకాశ్మీర్; 2. అమెరికా; 3. పింగళి వెంకయ్య.

## మెదడుకు మేత

తనువంతా రంధ్రాలే
కానీ తీయగా
పాడుతాను.. నేనెవరిని?

జవాబు : వేణువు


## మంచిమాట

స్వేచ్ఛ విలువైనది.. దాన్ని మితంగా, లెక్కప్రకారం, అవసరమైనంత మేరకే వాడుకోవాలి!



# వారఫలాలు

17-23 జూలై 2023




సింహంభట్ల సుబ్బారావు

6300674054


**మేషం : అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం**

మీ ఊహలు, అంచనాలు నిజం చేసుకుంటారు. భవిష్యత్తు ప్రణాళికల రూపకల్పనలో నిమగ్న మవుతారు. ఆదాయమార్గాలు మరింత పెరుగుతాయి. ఆస్తుల వ్యవహారాలలో నెలకొన్న ఇబ్బందులు తొలగిపోయే సమయం. వ్యాపారులు భాగస్వాములను పెంచుకుంటారు. ఉద్యోగులకు విధి నిర్వహణ మరింత అనుకూ లి స్తుంది. వారం మధ్యలో ఖర్చులు అధికం. శ్రమాధిక్యం. మానసికంగా ఆందోళన. శివాష్టకం పఠించండి.

**వృషభం : కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1,2 పాదాలు**

త్రుటిలో కొన్ని సంఘటనల నుంచి బయటపడతారు. ముఖ్యమైన కార్యక్రమాలు నిదానంగా పూర్తి చేస్తారు. రాబడి కొంత పెరిగినా ఖర్చులు మీద పడవచ్చు. దూరపు బంధువులు మీపై ఉంచిన బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించేందుకు శ్రమిస్తారు. ఇతరుల విషయాలపై శ్రద్ధ చూపడం వల్ల కొన్ని ఇబ్బందులు ఎదురుకావచ్చు. వ్యవసాయదారుల ఆశలు కొన్ని ఫలించవు. ఉద్యోగలాభం. శ్రీరామ రక్షాస్తోత్రం పఠించండి.

**మిథునం : మృగశిర 3, 4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు**

అనుకున్న కార్యక్రమాలు కొంత నెమ్మదిగానే కొనసాగుతాయి. రాబడి విషయంలో లోటు లేకున్నా కొంతమేరకు కొత్తగా అప్పులు చేయాల్సి వస్తుంది. రియల్ఎస్టేట్ల వారు మరింత ఉత్సాహంగా కొనసాగుతారు. క్రీడాకారులు అనుకున్న విజయాల వైపు పయనిస్తారు. పారిశ్రామికవేత్తలు, వైద్యులు ఉత్సాహంగా గడుపుతారు. వారాంతంలో వృథా ఖర్చులు. మనశ్శాంతి లోపం. ఆకస్మిక ప్రయాణాలు. దత్తాత్రేయ స్తోత్రాలు పఠించండి.

**కర్కాటకం: పునర్వసు 4వ పాదం, పుష్యమి, ఆశ్లేష**

మీలో దాగిన నైపుణ్యత వెలుగులోకి వస్తుంది. అదనపు ఆదాయం సమకూరి అవసరాలు తీరతాయి. నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు. విద్యార్థులకు మరింత ప్రయోజనాలు చేకూరతాయి. వాహనాలు, భూములు కొనుగోలు యత్నాలు. శ్రమాధిక్యమైనా చేపట్టిన కార్యక్రమాలు పూర్తి చేస్తారు. వ్యాపారాలు గతం కంటే మెరుగ్గా ఉంటాయి. వారారంభంలో బంధువులతో కలహాలు. ప్రయాణాలలో ఆటంకాలు. శ్రీనృసింహస్తోత్రాలు పఠించండి.

**సింహం : మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం**

ముఖ్య కార్యక్రమాలు సమయానికి పూర్తి కావడానికి మరింత శ్రమించాలి. స్థిరాస్తి విషయంలో కొత్త అగ్రిమెంట్లు చేసుకుంటారు. విద్యార్థులకు మరింత అనుకూల ఫలితాలు రావచ్చు. వ్యాపారాలు మొదట్లో కొంత నిరాశపర్చినా క్రమేపీ అనుకూలిస్తాయి. వారాంతంలో శారీరకపరమైన రుగ్మతలు, దూరప్రయాణాలు, వ్యయప్రయాసలు ఉండవచ్చు. ఆంజనేయ దండకం పఠించండి.

**కన్య : ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1,2 పాదాలు**

ఇచ్చిన హామీలు నెరవేర్చుకునేందుకు తాపత్రయ పడతారు. ముఖ్యమైన కార్యక్రమాలలో అవాంతరాలు క్రమేపీ తొలగుతాయి. అనుకున్న రాబడి దక్కినా వృథా ఖర్చులు తప్పకపోవచ్చు. భూములు క్రయ విక్రయాలలో ఆశించిన లాభాలు దక్కుతాయి. రాజకీయవేత్తలు, కళాకారులు విశేష ఆదరణ పొందుతారు. వారాంతంలో కుటుంబంలో కలహాలు. బాధ్యతలు పెరుగుతాయి. సుబ్రహ్మణ్యాష్టకం పఠించండి.

**తుల : చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3 పాదాలు**

యత్నకార్యసిద్ధి. అనుకున్న రాబడి దక్కడంతో ఉత్సాహంగా గడుపుతారు. ఆస్తుల వ్యవహారాలలో అనుకూలత. విద్యార్థులకు ఫలితాలు ఊరట. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. వ్యాపారాలు కొత్త భాగస్వాములు, పెట్టుబడులతో కళకళలాడతాయి. రాజకీయవేత్తల యత్నాలు సఫలం. వారారంభంలో వైద్యసేవలు, దూర ప్రయాణాలు ఉండవచ్చు. విష్ణుసహస్రనామ పారాయణ చేయండి.

**వృశ్చికం : విశాఖ 4వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ**

నిదానమే ప్రధానం అన్న సూక్తిని అనుసరించడమే మీ విజయరహస్యం. చేపట్టిన కార్యక్రమాలు విజయవంతంగా సాగుతాయి. అనుకున్న రాబడి దక్కి ఉత్సాహంగా గడుపుతారు. నిరుద్యోగులకు అవకాశాలు దక్కవచ్చు. విద్యార్థుల అంచనాలు నిజం కాగలవు. వారారంభంలో శారీరక రుగ్మతలు. మనశ్శాంతి లోపం. ఒత్తిడులు. ధనవ్యయం. అన్నపూర్ణాష్టకం పఠించండి.

**ధనుస్సు : మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం**

ముఖ్య కార్యక్రమాలు సకాలంలోనే పూర్తి చేస్తారు. విద్యార్థులు విజయపరంపర కొనసాగిస్తారు. ఉద్యోగాన్వేషణలో విజయం సాధిస్తారు. రావలసిన బాకీలు వసూలై ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. పారిశ్రామికవేత్తలు, క్రీడాకారులకు ఊహించని విధంగా విదేశీయానం. వారం మధ్యలో వృథా ఖర్చులు. బంధువిరోధాలు. శ్రమాధిక్యం. నవగ్రహ స్తోత్రాలు పఠించండి.

**మకరం : ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు**

రావలసిన సొమ్ము అందుకుంటారు. క్రీడలు, వైజ్ఞానిక అంశాలపై ఆసక్తి చూపుతారు. ముఖ్యమైన కార్యక్రమాలు విజయవంతంగా పూర్తి చేస్తారు. స్థిరాస్తి విషయంలో అనుకూల పరి స్థితులు. వ్యాపారాలలో కొత్త భాగస్వాములు తోడవు తారు. రాజకీయవేత్తలు, కళాకారులకు ఆహ్వానాలు అందుతాయి. వారాంతంలో దుబారా ఖర్చులు. మానసిక అశాంతి. గణేశ్ స్తోత్రాలు పఠించండి.

**కుంభం : ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు**

మీరు తీసుకునే నిర్ణయాలు అందర్నీ మెప్పిస్తాయి. ఆదాయం ఆశించినంతగా సమకూరి అవసరాలు తీరతాయి. రుణదాతల ఒత్తిడులు తొలగుతాయి. కొత్త ఇంటి నిర్మాణయత్నాలు ముమ్మరం చేస్తారు. వ్యాపారాలు గతం కంటే ఆశాజనకంగా ఉంటాయి. రాజకీయవేత్తలు, వ్యవసాయదారులకు కొత్త ఆశలు. వారం ప్రారంభంలో అలసట, ప్రయాణాలలో మార్పులు. విష్ణుధ్యానం చేయండి.

**మీనం : పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి**

మీ శక్తిసామర్థ్యాలను చాటుకుంటారు. అప్రతిహతంగా విజయాలు సాధిస్తారు. మీపై బంధువులు మరింత ప్రేమానురాగాలు చూపుతారు. స్థిరాస్తి విషయంలో అగ్రిమెంట్లు చేసుకుంటారు. నిరుద్యోగులకు శుభవార్తలు. వ్యాపారాలు మరింత విస్తరిస్తారు. పారిశ్రామికవేత్తలు, వ్యవసాయదారులకు అన్ని విధాలా అనుకూల సమయం. వారారంభంలో ధననష్టం. శారీరక రుగ్మతలు, ఆకస్మిక ప్రయాణాలు. హయగ్రీవస్తోత్రాలు పఠించండి. ★

# పదరసం-424

### ఆధారాలు

**అడ్డం**

1. పన్నెండో తిథి (3)
3. పట్టాభి సీతారామయ్య ఇంటిపేరు (4)
6. రాశి కన్నా ఇది మిన్నట (2)
8. గిరి పుత్రిక తారుమారైంది (3)
11. తరాజు తడబడ్డాడు (3)
12. పద్నాలుగో నక్షత్రం (2)
13. కలహభోజనుడి వీణ పేరు (3)
14. ఆవు/గేదె ముర్రుపాలతో చేసే పదార్థం (2)
15. పక్షపాత వైఖరిని ఈ సారథ్యం అంటారట(2)
16. వాలమే...(2)
18. ఈమె రామయ్యకు ఎంగిలి పండ్లు ఇచ్చిందట (3)
19. ఇవి కోటలు దాటినా, చేతలు గుమ్మం దాటవట (3)
20. వ్యత్యాసం, తేడా(3)
22. బాగా పండడం (2)
24. ఇది వంగనిది మానై వంగుతుందా? (2)
27. ధర్మం, గోగణం (2)
28. యమధర్మరాజే (3)
29. సరిసమానం,తోటి (2)
30. నిరంతరం...(3)
31. దీనపై బ్రహ్మాస్త్రమా? (3)

నిలువు

1. వాయులీన విద్వాంసుడు వెంకటస్వామి నాయుడు ఇంటిపేరు (2)
2. శివుడిని తలుద్దాం (2)
3. కాళిదాసు ఈయన ఆస్థానకవి (4)
4. గరికలో చివరి అక్షరం లుప్తం (2)
5. ఒక లోహం..తామ్రం (2)
7. తెలుపు, వెన్నెల (2)
9. ఆమె మీది కోపం దుత్త మీదనా? (2)
10. రాయిగా మారిన రుషి పత్ని (3)
12. ఇదో రహస్యం, పుణ్యక్షేత్రం (4)
13. కుదుతూ ఇబ్బంది పెట్టేది, దోమ (3)
16. తోట సంరక్షకుడు (4)
17. ఎలుకల ఆవాసం (3)
18. నూరు....వంద (2)
20. కర్ణుడి రాజ్యం (2)
21. 'బారిష్టర్ పార్వతీశం'కర్త ఇంటిపేరు (4)
23. ఉంగరపు వేలు (4)
25. గగనసీమ (3)
26. అశని...కింది నుంచి (3)

**మా చిరునామా : పదరసం, జాగృతి వారపత్రిక, 3-4-228/4/1, కాచిగూడ, హైదరాబాద్-27**

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | | 2 | ✠ | ✠ | 3 | 4 | 5 | | ✠ |
| | ✠ | 6 | 7 | ✠ | 8 | | | ✠ | 9 |
| ✠ | 10 | ✠ | 11 | | | ✠ | ✠ | 12 | |
| 13 | | | ✠ | ✠ | 14 | | 16 ✠ | | ✠ |
| 15 | | ✠ | 16 | 17 | ✠ | ✠ | 18 | | |
| | ✠ | 19 | | | ✠ | 20 | | | ✠ |
| ✠ | 21 | ✠ | 22 | | ✠ | | ✠ | ✠ | 23 |
| 24 | | ✠ | | ✠ | 25 | ✠ | 26 | ✠ | |
| ✠ | 27 | | ✠ | ✠ | 28 | | | ✠ | |
| 29 | | ✠ | 30 | | | ✠ | 31 | | |

**పదరసం - 424**

పేరు : ..................................................................................

చిరునామా:..................................................................................

..................................................................................

పిన్‌కోడ్ : .................. మొబైల్ : .................................................

**సమాధానాలను** పైగడులలో పూరించి, కత్తిరించి కవర్‌పై పదరసం నెం. వేసి 2023 జూలై 31 లోగా జాగృతికి పంపండి. సరైన సమాధానాలు రాసిన వారిని విజేతలుగా ప్రకటిస్తాం. ఒకరిని లాటరీ ద్వారా ఎంపికచేసి నగదు బహుమతి అందచేస్తాం. తుది నిర్ణయం జాగృతి యాజమాన్యందే.

### పదరసం - 420 సమాధానాలు

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 భ | 2 ర | త | 3 ము | 4 ని | ✠ | 5 మే | వ | 6 క | ✠ |
| 7 మి | తి | ✠ | 8 సు | గ్రీ | ✠ | షం | ✠ | 9 స | వ |
| ఢి | ✠ | 10 స | వ | ✠ | 11 కు | ✠ | 12 నా | కం | ✠ |
| 13 పా | ను | గం | టి | ✠ | 14 వే | త్రా | లు | ✠ | 15 త్రా |
| టి | ✠ | న | ✠ | 16 పా | లు | ✠ | 17 క | రు | ణ |
| ✠ | 18 యా | గం | ✠ | 19 న | డు | మ | ✠ | ✠ | హి |
| ✠ | మి | ✠ | 20 కం | శా | ✠ | ✠ | 21 ము | 22 ది | త |
| 23 అ | ని | 24 లం | ✠ | 25 ల | 26 వ | ణం | ✠ | ద్ది | ✠ |
| ది | ✠ | 27 క | 28 వి | ✠ | కీ | ✠ | 29 బా | బా | యి |
| 30 తి | మ | ✠ | 31 రి | క్షు | లు | ✠ | 32 కా | టు | ✠ |

**విజేతలు:** ఎస్.లక్ష్మీదేవి, డా. అద్దంకి శ్రీనివాస్, పులికంటి రాజేశ్వరరావు, చుక్కల సత్యనారాయణమూర్తి, గుంటూరు సీతామహాలక్ష్మి, డా.ధన్వంతరి, వై.అపర్ణ, నాయని రాములు, జి.లక్ష్మీకాంతం, వారణాసి సరస్వతి, కొండుపర్తి, కాంతామణి, కాశీభట్ల సూర్యప్రభ, యం.ప్రభాకర్‌రావు, వై.శాంతిప్రభాకర్, కె.సుమలత, కె.సత్యనారాయణ, చింతపల్లి పార్వతి, టిఎస్ఆర్.ఆంజనేయులు, బి.ఇందు శేఖర్, కె.వి.ఎస్.ఎన్.గణేష్‌కుమార్, బి.రామచంద్రమూర్తి, కె.నర్సింగరావు, డా.అద్దంకి శ్రీనివాస్, వై.హనుమంత రావు,మేడవరపు మహాలక్ష్మి, బి.విజయలక్ష్మి, ప్రదీప్‌కుమార్,
**ఈ వారం విజేత : మత్స్యరాజు విజయలక్ష్మి, హైదరాబాద్**

# వినోదం ప్రధానంగా సామజవరగమన

**ఈ మధ్య కాలంలో కుటుంబ సమేతంగా చూడదగ్గ చిత్రాలు బాగా కరవైపోయాయి. దాంతో ఏ జానర్స్‌ను ఇష్టపడే ప్రేక్షకుడు ఆ తరహా ఆ సినిమాకు వెళ్లడం మొదలైంది. పండగ సీజన్‌లో సైతం ఫ్యామిలీ ఎంటర్ టైన్‌మెంట్ పేరుతో అవుట్ అండ్ అవుట్ మాస్ యాక్షన్ మూవీస్‌నే విడుదల చేస్తున్నారు. అలాంటి సమయంలో వచ్చిన సినిమా 'సామజవరగమన'. త్యాగరాయ కీర్తన ను పేరుగా పెట్టిన ఈ సినిమాలో శ్రీవిష్ణు హీరో కాగా ఇప్పటికే పలు తమిళ చిత్రాలలో నటించిన రెబా మోనిక ఈ సినిమాతో తెలుగు చిత్రసీమలోకి అడుగుపెట్టింది.**

కథగా చెప్పుకోవాలంటే చిన్నపాయింటే. అయితే దానిని తెరకెక్కించిన విధానం ఆసక్తికరంగా ఉంది. బాలు (శ్రీవిష్ణు) ఏషియన్ సినిమాస్ థియేటర్లలో టిక్కెట్ కౌంటర్‌లో పనిచేస్తుంటాడు. అతను డిగ్రీ చదివే సమయంలో ఓ అమ్మాయిని ప్రేమిస్తే… ఆమె కాస్తా రాఖీ కట్టేసి, అన్నయ్యా అని వరస కలిపేస్తుంది. దాంతో జీవితంలో ఎవరినీ ప్రేమించకూడదనే నిర్ణయం తీసుకుంటాడు. ఎవరైనా అతని వైపు ప్రేమగా చూసినా, ప్రేమిస్తున్నానని చెప్పినా వెంటనే ఇతనే వాళ్లకు రాఖీ కట్టేస్తాడు. అలాంటి బాలు జీవితంలోకి సరయు అనే అమ్మాయి ప్రవేశిస్తుంది. అంతేకాదు… వాళ్ల ఇంటిలోనే పెయింగ్ గెస్ట్ గానూ చేరుతుంది. ఇదిలాఉంటే బాలు కుటుంబంలో ఓ ప్రధాన సమస్య సాగుతూ ఉంటుంది. అతని తండ్రి డిగ్రీ పూర్తి చేస్తే కానీ వారసత్వంగా రావాల్సిన కోట్ల ఆస్తి రాదు. దాంతో బాలు తండ్రి దాదాపు రెండు దశాబ్దాలుగా డిగ్రీ పరీక్షలకు హాజరవుతూనే ఉంటాడు. తన జీవితంలోకి ప్రేమ పేరుతో ఎవరినీ ఆహ్వానించ కూడదని నిర్ణయించుకున్న బాలు… సరయు పరిచయంతో దానిని మార్చు కున్నాడా? బాలు తండ్రి డిగ్రీ గట్టెక్కి… కోట్ల ఆస్తిని అందు కున్నాడా? ఈ రెండు కాకుండా ఊహించని ఓ అవాంతరం సరయు ఫ్యామిలీ నుండి వచ్చినప్పుడు విధి దానిని ఎలా తప్పించింది? అనేదే ఈ సినిమా కథ.

సినిమా ప్రారంభం నుండి ముగింపు వరకూ పంచ్ డైలాగ్స్‌తో చకచకా సాగిపోయింది. హీరో హీరోయిన్ల మధ్య కోపతాపాలతో మొదలైన కథ… ఆ తర్వాత ప్రేమతో ముడిపెట్టడం బాగుంది. ఇక ద్వితీయార్థంలో ఫ్యామిలీ రిలేషన్స్ పరంగా ఏర్పడిన బంధాలతో కథ మరింత రక్తికట్టింది. చాలా సంక్లిష్ట మైన ఈ పాయింట్‌ను దర్శకుడు ఎలా ముగింపు పలుకుతాడా? అనే సందేహం థియేటర్‌లో కూర్చున్న ప్రతి ఒక్కరికీ కలుగుతుంది. దానిని అరటిపండు వలిచి పెట్టినట్టుగా సింపుల్‌గా దర్శకుడు పరిష్కరించారు. దాంతో కథ సుఖాంతమైపోయింది. ప్రేక్షకులు హాయిగా ఓ గాఢమైన నిట్టూర్పు విడుస్తారు.


ఇది చూడటానికి వినోదభరిత చిత్రంగా కనిపించినా… దర్శకుడు రామ్ అబ్బరాజు తండ్రీ కొడుకుల అనుబంధాన్ని చాలా చక్కగా చూపించాడు. కేవలం ఆస్తికోసం తండ్రిని పరీక్షలకు కూర్చోపెట్టడం లేదని, ప్రతిష్ఠ కోసం ప్రిపేర్ చేస్తున్నానని హీరో పాత్ర చేత చెప్పించడం బాగుంది. అలానే అన్న దమ్ములు, అక్కాచెల్లెళ్లలోనే కొందరు అతిగా ఆస్తి పాస్తులు సంపాదిస్తే… వాళ్ల వ్యవహార శైలిలో వచ్చే మార్పులు, కొత్త కొత్త ఆడంబరాలు ఎలా ఉంటాయో కొన్ని సన్నివేశాలలో బాగా చూపించారు. ఆ సన్ని వేశాల్లోనూ హీరో పాత్రను ఎలివేట్ చేసే ప్రయత్నం చేశారు. మంచి మనసుతో తన చేతుల్లో ఉన్న వాటినన్నింటినీ చేసుకుంటూ పోయిన హీరో, ఊహించని అవాంతరం ఎదురైనప్పుడు చేతులు ఎత్తేయడం కూడా బాగుంది. దానికి దర్శకుడు చూపించిన ముగింపు చక్కగా ఉంది.

ఈ మధ్య కాలంలో హీరో శ్రీవిష్ణుకు సరైన సక్సెస్ లేదు. ఆ లోటును 'సామజవరగమన' చిత్రం తీర్చింది. మధ్యతరగతి కుటుంబంలో బాధ్యతలు పంచుకునే పెద్దకొడుకుగా బాగానే చేశాడు. ఫ్రస్టేటెడ్ సన్‌గా మెప్పించాడు. అతనితో జోడీ కట్టిన రెబా సైతం చక్కని అభినయాన్ని కనబరిచింది. వీరిద్దరిపై చిత్రీకరించిన పాటలు కూడా గ్రాండ్‌గా ఉన్నాయి. రామ్ అబ్బరాజు గతంలో 'వివాహభోజనంబు' చిత్రం రూపొందించాడు. ఓటీటీలో విడుదలైన ఆ సినిమాకు మంచి ఆదరణే లభించింది. ఇప్పుడు ఈ సినిమా థియేటర్లలోనూ ప్రేక్షకుల మెప్పు పొందుతోంది. ఇతర ప్రధాన పాత్రలను నరేశ్, సుదర్శన్, శ్రీకాంత్ అయ్యంగార్, దేవిప్రసాద్, ప్రియ, గోపరాజు రమణ, రఘుబాబు, వెన్నెల కిశోర్ తదితరులు పోషించారు. రాజీవ్ కనకాల సైతం ప్రాధాన్యమున్న పాత్రనే చేశాడు. మ్యూజిక్ డైరెక్టర్ గోపీసుందర్ స్వరాలు గొప్పగా లేకపోయినా… పాటల చిత్రీకరణ బాగుంది. రాంరెడ్డి సినిమాటోగ్రఫీ చక్కగా ఉంది. ఈ సినిమాకు నందు రాసిన డైలాగ్స్ హైలైట్ అని చెప్పాలి. థియేటర్ లో ప్రేక్షకులు పడిపడి నవ్వుకునేలా వాటిని రాశాడు. ఆ టెంపో ఎక్కడా తగ్గకుండా దర్శకుడు సన్నివేశాలను తీసిన తీరు కూడా ప్రశంసనీయంగా ఉంది. నిర్మాతలు రాజేశ్ దండా దీన్ని ఎ.కె. ఎంటర్ టైన్ మెంట్స్‌కు చెందిన అనిల్ సుంకరతో కలిసి నిర్మించారు. మొత్తం మీద ఈ చిత్ర బృందానికి ఓ మంచి విజయం లభించిందనే చెప్పాలి. భారీ అంచనాలు పెట్టుకోకుండా సరదాగా ఈ సినిమాను చూడొచ్చు.


**వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్**




# జాతీయ భావాలను మేల్కొల్పే ఉత్తమ సాహిత్యం
# మీరు తప్పక చదివి, పదిమందిచే చదివించదగిన పుస్తకాలు





వెల : ₹.220/-





వెల : ₹.200/-




వెల : ₹.390/-





వెల : ₹.250/-





వెల : ₹.250/-





వెల : ₹.100/-




వెల : ₹.100/-





వెల : ₹.200/-





వెల : ₹.100/-





వెల : ₹.150/-





వెల : ₹.799/-





వెల : ₹.499/-




వెల :₹.495/-




వెల : ₹.799/-




వెల : ₹.549/-

**పై పుస్తకములకు మరియు క్రొత్త, పాత నవయుగ భారతి ప్రచురణలకై సంప్రదించండి**

ఫోన్ ద్వారా మీకు కావలసిన పుస్తకాలు తెలియజేయండి! రిజిష్టరు పోస్టులో అందుకోండి!!

సాహిత్య నికేతన్ : 3-4-852, కేశవనిలయం, బర్కత్‌పురా, హైదరాబాద్ -27.

040-27563236, 9290127329

సాహిత్య నికేతన్ : ఏలూరు రోడ్, గవర్నరు పేట, విజయవాడ - 2, దూరవాణి : 8333812687

From: JAGRITI Telugu Weekly
Jagriti Bhavan, H.No.3-4-228/4/1, Lingampally,
Kachiguda, Hyderabad-500027; email: jagritiweekly@gmail.com

Publishing on Every Thursday; Posting on Every Friday & Saturday
Postal Regn. No. HSE/1052/2021-2023; RNI Regd. No. 3270/57.
Volume : 75 Issue : 39

*With best compliments from:*

Estd : 1994-95

# G.PULLA REDDY COLLEGE OF PHARMACY

**Affiliated to Osmania University and Approved by PCI & AICTE**
**Accredited by NAAC, ISO 9001-2015 Certification**
**G.Pulla Reddy Educational Campus, Mehdipatnam, Hyderabad-500028**
**Phone : 040-23517222, +91 8297511177**
**Email: gprcphyd@gmail.com I website : gprcp.ac.in**

**EAMCET Code : GPRP**

**PGECET Code : GPRP1**



## COURSES OFFERED

**B.Pharm**

**M.Pharm**

1. M.Pharm (Pharma. Chemistry)
2. M.Pharm (Pharmaceutics)
3. M.Pharm (Pharmacology)
4. M.Pharm (Pharma. Analysis)
5. M.Pharm (Pharma. Regulatory Affairs)

**Pharm D**

Founder Chairman
**Late G. Pulla Reddy**

Chairman
**P.Subba Reddy**

Managing Trustee
**G.Raghava Reddy**